ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విజయవాడ
fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
23-6-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 142 పేజీలు: 12 వెల: 6.50


ఖమేనీ వారసులుగా ముగ్గురు మతపెద్దలు! 9లో
14 కోట్లు దాటిన బిజెపి సభ్యత్వాలు

# అమెరికా మెరుపు దాడితో ఇరాన్ ఉక్కిరి బిక్కిరి



- 3 కీలక అణుశుద్ధి స్థావరాలు ధ్వంసం
- నతాంజ్, ఫోర్డో స్థావరాలు భస్మీపటలం
- దూసుకొచ్చిన 125 అమెరికా యుద్ధవిమానాలు
- 14 బంకర్ బస్టర్ బాంబులతో దాడి
- రహస్య బంకర్‌లో దాగిన మతపెద్ద ఖమేనీ
- హర్ముజ్ జలసంధిని మూసివేసిన ఇరాన్
- అంతు చూస్తామని ట్రంప్ హెచ్చరిక
- అమెరికా దాడులను ఖండించిన చైనా
- యుఎన్‌కు ఫిర్యాదుచేసిన ఇరాక్





**వాషింగ్టన్,జూన్ 22:** పశ్చిమాసియా మొత్తం యుద్ధమోడుతోంది. మద్యప్రాచ్యంలోని ఉద్రిక్తతలు పశ్చిమాసియాలోని రెండుదేశాలమధ్య చావోరేవో అన్నట్లుగా మారిపోయాయి. ఇప్పటివరకూ అమెరికాకు వ్యతిరేకంగా నిలిచిన ఇరాన్ దేశం ఇపుడు ఏకాకిగా పోరాటంచేస్తోంది. అణు ఒప్పందంచేసుకోవాలని లేనిపక్షంలో అణు స్థావరాలన్నింటినీ ధ్వంసంచేస్తామన్న హెచ్చరికల నేపథ్యంలో గత పదిరోజులనుంచి ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులకు తోడు ఇపుడు అమెరికా చేసిన ఆకస్మిక మెరుపు దాడులు ఇరాన్‌లోని కీలక అణు >>2

## చమురు రవాణాకు కీలకం హర్ముజ్ జలసంధి

### మూసివేతకు ఇరాన్ పార్లమెంట్ ఓకే

**టెహ్రాన్,జూన్ 22:** పశ్చిమాసియా దేశం ఇరాన్‌పై అటు అమెరికా, ఇటు ఇజ్రాయెల్‌లు ఏకబిగిన దాడులుచేసి అణుస్థావరాలను ధ్వంసంచేస్తుండగా ఇరాన్‌కూడా తక్కువేమీ తినలేదు. దాడులకు ధీటుగా స్పందిస్తూనే ప్రపంచ చమురు జలరవాణాకు కీలకమైన హర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచదేశాల చమురు మార్కెట్‌కు జీవనాడిగా ఉన్న హర్ముజ్ జలసంధిని మూసివేసేందుకు ఇరాన్‌పార్లమెంటు ఆమోదం తెలిపింది. శతృవులపై ప్రతీకారం తీర్చుకోడంతోపాటు ప్రపంచ >>2

## ప్రజలను మరోసారి ఏకం చేసిన యోగా



### గిన్నిస్ రికార్డు సాధించిన ఎపి ప్రజలకు అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ


**విజయవాడ, జూన్22, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ వేదికగా జరిగిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. దీనిపై ప్రధానమంత్రి మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. యోగా ప్రజలను మరోసారి ఏకం చేసిందని ప్రధానిఅన్నారు. యోగాను తమ జీవితంలో భాగంచేసుకోవాలనే ఉద్యమాన్ని బలోపేతం చేసినందుకు ఎపి ప్రజలను ఆయన అభినందించారు. విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమం చాలా మందిని ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రేరేపిస్తుందని మోడీ పేర్కొన్నారు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ అని తెలిపారు.
అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ప్రపంచ గుర్తింపు తెచ్చినందుకు అభినందనలు తెలిపారు. గత పదేళ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపిందన్నారు. గ్రామగ్రామాల్లో యువకులు యోగాను అనుసరిస్తున్నారని చెప్పారు. యోగాకు హద్దులు లేవని, యోగాకు వయస్సుతో పనిలేదని మోదీ పేర్కొన్నారు. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుందని ప్రధాని మోడీ అన్నారు. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుందన్న ప్రధాని, యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుందని చెప్పారు. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుందని, ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి విశాఖపట్నం చిరునామా అని, చంద్రబాబు, పవన్ యోగాంధ్ర నిర్వహణకు చొరవ చూపారని కొనియాడారు. నారా లోకేశ్ కూడా యోగాంధ్ర కార్యక్రమం కోసం కృషి చేశారని అన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో లోకేశ్ పాత్ర కీలకమైందన్న మోడీ తన ట్వీట్‌లోను పేర్కొన్నారు. యోగా వల్ల శాంతి, స్థిరత్వం సాధించవచ్చని, అంతర్గత శాంతి ప్రపంచ విధానంకావాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి >>2

## 27న కృష్ణాబోర్డు సమావేశం

**విజయవాడ జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం ఈ నెల 27న ఏర్పాటు చేసింది. వర్చువల్‌గా జరిగే ఈ సమావేశానికి హాజరు కావాలంటూ తెలంగాణ, ఎపి రాష్ట్రాలకు బోర్డు సభ్యకార్యదర్శి డిఎం రాయిపురే సమాచారం అందించారు. రాష్ట్రాల నుంచి బోర్డులో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు రాష్ట్రాలు 25 శాతం ఇన్సెంటీవ్‌లు ఇవ్వడాన్ని కేంద్రం గతంలో నిలిపివేసింది. దీంతోపాటు అప్పటివరకు చెల్లించిన మొత్తాన్ని కూడా రికవరీకి ఆదేశించింది. దీనిపై ఉద్యోగులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో రికవరీ నిర్ణయాన్ని మాత్రం నిలువరిస్తూ తీర్పు ఇచ్చింది. అయితే ఈ నిర్ణయంపై చర్చించి బోర్డు ఆమోదం తెలియజేయాల్సి ఉన్నట్లు సమాచారం.

# యోగాతో మహాద్భుతం సాధించాం

- విశాఖలో జరిగిన 11వ యోగా దినోత్సవాన్ని ప్రపంచ రికార్డుగా గుర్తించిన గిన్నిస్ బుక్
- వేడుకలో 3 లక్షల మంది పైగా పాల్గొన్నారు..
- ప్రపంచ వ్యాప్తంగా 12 లక్షల చోట్ల యోగా ప్రదర్శనలు జరిగాయి: సిఎం చంద్రబాబు



**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో మహా అద్భుతాన్ని ఎపి ప్రజలందరి సమిష్టి కృషితో సాధించామని రాష్ట్ర ముఖ్యమంత్రి బాబునాయుడు అన్నారు. ఒక సంకల్పంతో. ప్రజలందరి మద్దతుతో విశాఖలో నిన్న నిర్వహించిన యోగా డేకు రెండు ప్రపంచ రికార్డులను లభించాయన్నారు.గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అధికారికంగా తన బ్లాగ్‌లోను,సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో 3 లక్షల 105 మంది పాల్గొని సరికొత్త రికార్డ్ సృష్టించారంటూ గిన్నీస్ వరల్డ్ రికార్డ్ ప్రశంసలు కురిపించింది. గిన్నీస్ వరల్డ్ రికార్డ్ పోస్ట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'ఎక్స్' వేదికగా ఆదివారం పోస్టు చేసారు.
గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లలో విశాఖ యోగాకు స్థానం దక్కడం ప్రతి ఒక్క ఆంధ్రుడికి గర్వకారణమని అన్నారు. మీరందరు చూపించిన అంకితభావం అందరిలో స్ఫూర్తిని నింపింది. ఒక మంచి పని కోసం అందరం కలిసి పనిచేస్తే ఇటువంటి ఫలితాలు సాధించవచ్చని నిరూపించాం.. అందరికీ అభినందనలు అంటూ సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో పేర్కొన్నారు.
సాగరతీరంలో యోగా చేయాలనుకున్న చోటుకు 3,03,654 మంది క్యూఆర్ కోడ్‌తో వచ్చారని వెల్లడించారు. యోగాతో ఉపయోగం ఉందని భావించడం వల్లే ప్రజల నుంచి ఇంత స్పందన లభించిందని అన్నారు. ఈ నెల21న ఒక్కరోజే ప్రపంచ వ్యాప్తంగా 12 లక్షల చోట్ల 10 కోట్ల మంది ప్రజలు యోగాలో భాగస్వాములయ్యారన్నారు. యోగా దినోత్సవ విజయవంతానికి మంత్రులు, అధికారులు బాగా పనిచేశారన్నారు. టెక్నాలజీని ఉపయోగించి కంట్రోల్ రూమ్‌ల ద్వారా నిత్యం పర్యవేక్షించారు.
22,122 మంది గిరిజన విద్యార్థులు 108 నిమిషాల పాటు సామూహిక సూర్య నమస్కారాలు చేసి రికార్డు సాధించారని, వారందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 26 థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలు చేపట్టామన్నారు. వంద పర్యాటక ప్రాంతాల్లో యోగా చేయాలని లక్ష్యం పెట్టుకుని 101 చోట్ల నిర్వహించామన్నారు. సూరత్‌లో 1.47 లక్షల మందితో యోగా చేసి గిన్నిస్ రికార్డ్ సాధిస్తే నేడు ఒకేవేదికపై మూడు లక్షల మంది పైచిలుకుతో యోగా చేసి రికార్డును తిరగరాశామన్నారు. రాష్ట్రంలో 2.17 కోట్ల మంది ప్రజలు యోగాడేలో పాల్గొన్నారన్నారు. యోగాను ప్రమోట్ చేసేందుకు ఐదు లక్షల చొప్పున టీ షర్టులు, మ్యాట్లు కేంద్రం పంపించిందన్నారు. యోగాను ప్రోత్సహించేలా కార్యాచరణ చేపడతామన్నారు. ఆర్గానిక్ ఆహారాన్ని అలవాటు చేసుకుంటే ప్రజలు ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. యోగాంధ్ర పిలుపుతో అర్ధ రాత్రి లేచి అన్ని వయసులవారు వచ్చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.
26 జిల్లాల్లో 26 థీమ్ థీమ్ బేస్డ్ యోగా >>2

## ట్రాన్స్ ఉమన్‌కూ పూర్తి హక్కులు - హైకోర్టు

**విజయవాడ జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** పురుషుడి నుంచి మహిళగా మారిన ఓ ట్రాన్స్ ఉమన్‌కు సంతానోత్పత్తి సామర్థ్యం లేకున్నా స్త్రీకి ఉండే అన్ని హక్కులుంటాయని అత్యున్నత న్యాయ స్థానం స్పష్టం చేసింది.ఆమెకు పిల్లలు పుట్టే అవకాశం లేదనే కారణంతో తనను మహిళగా పరిగణించడానికి వీల్లేదన్న వాదనను హైకోర్టు తిరస్కరించింది. ఇలాంటి వాదని తప్పని, చట్టపరంగా ఆమోదయోగ్యం కాదని తేల్చి చెప్పింది. ఎపి హైకోర్టు న్యాయవాదులు తెలిపిన సమాచారాన్నిఅనుసరించి ట్రాన్స్‌జెండర్స్ న్యాయ స్థానం పలు అంశాల్లో స్పష్టతను ఇచ్చింది. స్త్రీతత్వాన్ని సంతానోత్పత్తికి పరిమితం చేసే సంకుచిత భావన రాజ్యాంగ స్ఫూర్తిని తక్కువ చేసి చూడటమేనంది. లింగ బేధంతో సంబందం లేకుండా పౌరులకు హుందాతనంగా తగిన గుర్తింపుతో, సమానత్వంతో జీవించే హక్కును రాజ్యాంగం కల్పించిందని గుర్తుచేసింది. ట్రాన్స్ జెండర్లకు లింగ గుర్తింపును స్వయంగా నిర్ణయించుకునే హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని తెలిపింది. పిల్లల్ని కనే >>2

## సజ్జలపై క్రిమినల్ కేసు



**విజయవాడ, జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామ కృష్ణా రెడ్డిపై అమరా వతి మహిళలపై దూషణ అంశంలో క్రిమినల్ కేసు నమోదైంది. తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో రాజధాని దళిత జేఏసీ నేత కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసురిజిస్టర్ చేశారు. జర్నలిస్ట్ కృష్ణంరాజు రాజధాని మహిళలపై చేసిన అభ్యంతరకరమైన >>2



గిన్నిస్ బుక్ రికార్డు పత్రంతో నారా లోకేష్

## ప్రపంచ రికార్డులను బ్రేక్ చేసిన ఎపి

### ఇది ప్రజా సంఘటిత విజయం: గిన్నిస్ రికార్డుపై మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** యోగా డే సందర్భంగా ఎపికి గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు రావడంపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. ప్రపంచ రికార్డులను ఆంధ్రప్రదేశ్ బ్రేక్ చేసి సరికొత్త చరిత్ర సృష్టించిందని, బ్రాండ్ విశాఖ వేదికగా ఈఘనతను సాధించామని మంత్రి లోకేష్ అన్నారు. బ్రాండ్ విశాఖ వేదికగా ఈ సరికొత్త రికార్డు సాధించామని ఆయన దగ్గర నాలుగు లక్షల మంది ఒక క్రమ శిక్షణతో ఒక్కచోటనే యోగాడేలో పాల్గొన్నారన్నారు. గిరిజన >>2

## సుపరిపాలనలో తొలి అడుగు

### యేడాది పాలనపై నేడు కూటమి ప్రభుత్వ సమావేశం

**విజయవాడ, జూన్ 22,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి అధికారంలోకి వచ్చి యేడాది పూర్తయిన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట ప్రత్యేక సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది. సిఎం చంద్రబాబు అధ్యక్షతన సోమవారం సాయంత్రం 4 గంటలకు రాజధాని అమరావతిలో ఈ కార్యక్రమం జరగనుంది. వెలగపూడి సచివాలయం వెనుక >>2



'సుపరిపాలనలో తొలి అడుగు' యేడాది పాలనపై జరుగనున్న సమావేశ ప్రాంగణంలో ఆదివారం ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు

## గోదావరి వివాదాలపై కొత్త ట్రిబ్యునల్!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్22:** గోదావరి నదీ జలాల వివాదాలపై కేంద్ర ప్రభుత్వం కొత్త ట్రిబ్యునల్ వేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గోదావరి జలాల పరివాహక ప్రాంతాల పరిధిలోని రాష్ట్రాల మధ్య జలాల వినియోగ వివాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కొత్త ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందనే అంశంపై కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల కేంద్ర జలమంత్రిత్వ శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సంబంధిత అధికారు >>2

## సింగయ్యను ఢీకొన్నది జగన్ వాహనమే!

### ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చిన పోలీసులు



- విడియో ద్వారా వెలుగులోకి వచ్చిన కొత్త కోణం
- పోలీసుల అదుపులో కారు డ్రైవరు
- కేసులో ఎ-2గా జగన్

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ అధ్యక్షుడు జగన్ రెంటపాళ్ల పర్యటనలో గుంటూరులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సింగయ్య జగన్ వాహనం ఢీ కొట్టడం వల్లే చనిపోయినట్లు నల్లపాడు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఇప్పటివరకు సింగయ్యను జగన్ కాన్వాయ్‌తో పాటు ఉన్న వైఎస్సార్సీ నేత వాహనం ఢీ కొట్టినట్లు భావించి ఆ దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి తాజాగా వెలుగులోకి వచ్చిన ఓ వీడియో ద్వారా సింగయ్య మృతిలో కొత్తకోణం వెలుగులోకి వచ్చింది. వైఎస్ జగన్ ప్రయాణిస్తున్న వాహనం ఢీకొనడం వల్లనే సింగయ్య అనే వ్యక్తి మృతి చెందినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈనెల 18వ తేదీన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా పర్యటనకు వెళ్లినప్పుడు మార్గమధ్యలో గుంటూరు సమీపంలోని ఏటుకూరు వద్ద ప్రమాదం జరిగింది. ఇప్పటివరకు సింగయ్యను వైఎస్ జగన్ ర్యాలీలో పాల్గొన్న వేరే వాహనం ఢీకొందని పోలీసులు భావించి, ఆ దిశగా దర్యాప్తు చేశారు. అనూహ్యంగా బయటకొచ్చిన ఓ వీడియోలో ఆ రోజు ఏం జరిగిందో తెలిసింది.ఏటుకూరు వద్ద నేషనల్ హైవే నుంచి సర్వీసు రోడ్డులోకి మలుపు తిరిగే ప్రదేశంలో జగన్ వాహనం కింద సింగయ్య పడిపోయినట్టు కొందరు కార్యకర్తలు >>2

## 'కల్తీ నెయ్యి'లో బోలేబాబా డెయిరీ కీలకం

### మేనేజర్ చౌహాన్ కోసం సిట్ వేట

**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూప్రసాదం తయారీలో ప్రధానమైన నెయ్యి కల్తీచేసి టిటిడికి పంపారనే కేసులో క్లైమాక్స్‌లో ఉత్తరాఖండ్ బోలేబాబాడెయిరీ యాజమాన్యం కీలకమని సిబిఐ సిట్ అధికారులు నిర్ధారించారు. 2022లోనే నెయ్యిసరఫరా టెండర్లలో పాల్గొన్న ఈ డెయిరీని టిటిడి బ్లాక్‌లిస్ట్‌లో పెట్టింది. అయితే ఆ తరువాత మాల్‌గంగ డెయిరీని బోలేబాబా తెరపైకి తీసుకువచ్చిందని, ఈ డెయిరీకి కమీషన్లు ఇచ్చి సుగంధ ఆయిల్స్, పామోలిన్‌తోబాటు మరికొన్ని రసాయనాలు కలిపి తయారుచేసిన కల్తీనెయ్యిని పరోక్షంగా బోలేబాబా డెయిరీనే టిటిడికి పంపిందని సిట్ తేల్చేసింది. టిటిడి తిరుమల ఆలయంతోబాటు రాష్ట్రంలోని మరికొన్ని ఆలయాలకు ఇదే నెయ్యి సరఫరా చేసినట్లు కూడా సిట్ దర్యాప్తులో ఆధారాలు సేకరించింది. దీనివెనుక ఉన్న పెద్దల పాత్ర కంటే ఆ డెయిరీకి చెందిన మేనేజర్ చౌహాన్‌ను పట్టుకుంటే తప్ప మరింత పూర్తి సమాచారం వెలుగులోకి వస్తుందని సిట్ వెల్లడించింది. చౌహాన్‌ను అరెస్ట్ చేస్తే కల్తీనెయ్యివెనుక పెద్దలెవరనేది స్పష్టం కానుంది. ఇప్పటికే కల్తీనెయ్యి సరఫరా కేసులో సుదీర్ఘవిచారణ >>2

23-6pg2exHMNWJQE.qxd:23-6pg2exHMNWJQE.qxd 01/01/01 8:47 AM Page 1





ఆదివారం మదురైలో జరిగిన 'మురగ భక్తర్గళ్ మానాడు'లో స్వామీజీల ఆశీస్సులందుకొంటున్న డి.సిఎం పవన్



మురుగ భక్తర్గళ్ మానాడుకు విచ్చేసిన అశేష భక్తజనం

# సుపరిపాలనలో తొలి అడుగు

>> భాగంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశాన్ని నిర్వహించనున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి యేడాది పూర్తయిన జూన్ 12వ తేదీనే ఈ కార్యక్రమం నిర్వహించాలని భావించినా.. అహ్మదాబాద్ సమీపంలో జరిగిన ఘోర విమాన ప్రమాదం దృష్ట్యా వాయిదా వేశారు. రేపటి సమావేశంలో ఏడాదిలో చేపట్టిన పాలనా సంస్కరణలు, తీసుకొచ్చిన మార్పులు, అందించిన సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి చేసిన కృషిని సమీక్షించుకునేలా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. వచ్చే నాలుగేళ్లలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చటంతో పాటు అభివృద్ధి లక్ష్యాలను ఎలా సాధించాలన్న అంశంపై ప్రధానంగా దృష్టి పెట్టనున్నారు. అమరావతిలో జరిగే ఈ కార్యక్రమానికి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, హెచ్వోడీలు, సెక్రటరీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు హాజరు అవుతారు.

**స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల పైనా దృష్టి**

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుని రెండో ఏడాదిలోకి అడుగుపెట్టింది. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక, పాలనా విధ్వంసాలను సరిచేస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం దిశగా నడిపిస్తోంది. స్వల్పకాలిక అభివృద్ధి ఆశయాలతో పాటు వికసిత ఆంధ్రప్రదేశ్ సాధన కోసం స్వర్ణాంధ్ర 2047 విజన్ లాంటి దీర్ఘకాలిక ప్రణాళికల్ని కూడా కూటమి ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తోంది. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణం, రాష్ట్రానికి పరిశ్రమలుపెట్టుబడులను తీసుకురావటం, 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పన తదితర అంశాల్లో వేగంగా అడుగులు వేస్తోంది. యేడాదిలో చేసిన సుపరిపాలనను సమీక్షించుకునేందుకురాష్ట్ర భవిష్యత్ కోసం చేసిన ప్రణాళికల్ని వివరించేలా 'సుపరిపాలనలో తొలి అడుగు' అనే పేరిట ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించనుంది. ఇదే సమయంలో ఈ ఏడాది ఏం చెయ్యాలి...ఎలాంటి లక్ష్యం సాధించాలి అనే అంశాలను కూడా ఈ సమావేశంలో చర్చించనున్నారు. గత ఏడాది ప్రోగ్రెస్ రిపోర్ట్ వివరిస్తూ....ఈ ఏడాది చేపట్టే కార్యక్రమాలను ఈ సమావేశంలో చర్చించనున్నారు. 26 జిల్లాల నుంచి వచ్చే అధికారులతో సమావేశం ముగిసిన తరువాత..అందరితో కలిసి సిఎం, మంత్రులు అక్కడే డిన్నర్ చేయనున్నారు.

**కార్యక్రమం ఏర్పాట్లు పూర్తి**

ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. సమావేశంలో పాల్గొనే ప్రతినిధులు కూర్చునేందుకు ప్రధాన వేదికతో కూడిన రౌండ్ టేబుళ్లతో సభా ప్రాంగణం సిద్ధమైంది.దానిని ఆనుకుని సమావేశానికి వచ్చిన సియం, డిప్యూటీ సిఎం సహా ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు రాత్రి భోజనం చేసేందుకు మరో ప్రాంగణం ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఈకార్యక్రమంలో ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ వెంట గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జెసి భార్గవ్ తేజ్, రాష్ట్ర ప్రణాళికా శాఖ సంయుక్త కార్యదర్శి అనంత శంకర్, గుంటూరు ఆర్డిఓ శ్రీనివాస రావు,ప్రోటోకాల్ అదనపు డైరెక్టర్ మోహన్ రావు,సిఆర్డిఏ ఎస్ఇ ధనుంజయ్, గుంటూరు డిఎఫ్ఓ శ్రీనివాస రెడ్డి,ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఇరాన్ ఉక్కిరిబిక్కిరి

>> స్థావరాలను ధ్వంసంచేసాయనే చెప్పాలి. జరుగుతున్న పరిణామాలను ముందే పసిగట్టిన ఇరాన్ మతపెద్ద అయతొల్లా ఖమైనీ తన నివాసాన్ని మార్చివేసి రహస్యస్థావరంలోకి వెళ్లిపోయారు. ఖమైనీని అంతంచేస్తామని ప్రకటించిన ఇజ్రాయెల్ హెచ్చరికలను పరిగణలోనికి తీసుకున్న ఇరాన్ ప్రభుత్వం ఖమైనీని రహస్యస్థావరం అంటే బంకర్‌లోకి తరలించింది. ఎలక్ట్రానిక్‌పరికరాలు వేటినీ కూడా వాడకుండా కేవలం ఒకరిద్దరు నమ్మకస్తులతోనే సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. తనకంటూ ప్రాణహాని జరిగితే వారసులు ఉండాలన్న లక్ష్యంతోముగ్గురు సీనియర్ మతపెద్దలపేర్లను కూడా ఎంపికచేసారు. అలాగే వారసత్వ పాలనకు చెక్‌పెడుతూ వారిలో తన కుమారుడిపేరును చేర్చలేదు. ఇదిలా ఉంటే ఇరాన్‌లో ఉన్నకీలక అణుస్థావరాలన్నింటినీ ధ్వంసంచేసామని అమెరికా రక్షణరంగవ్యవస్థ పెంటగాన్‌ప్రకటించింది. ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్‌గా పేర్కొన్న పెంటగాన్ తమ ఆపరేషన్ తీవ్ర విఘాతం కలిగించిందని చెప్పింది. రక్షణమంత్రి పిట్ హెగ్‌సేత్ ఆపరేషన్‌వివరాలుప్రకటించారు. మొత్తం 14 బంకర్ బస్టర్ బాంబులు విడిచామని, అమెరికానుంచి బి2 బాంబర్లు పాల్గొన్నాయని, ఇరాన్‌ను దృష్టి మరల్చేందుకు కొన్ని తూర్పువైపు, మరికొన్ని పశ్చిమానికి ప్రయాణించాయి. 37 గంటలపాటు11వేల కిలోమీటర్లుప్రయాణించినతర్వాత ఇరాన్ గగనతలంలోకి ప్రవేశించి 30 వేల పౌండ్ల బరువున్న 14 బాంబులు విడిచామని ప్రకటించారు. నతాంజ్, ఇస్ఫహాన్ ఫోర్డో అణుస్థావరాలు పూర్తిగా ధ్వంసంచేసినట్లు ప్రకటించుకున్నారు. ఏడు బి2 బాంబర్లు సహా మొత్తం 125 యుద్ధవిమానాలు, ఇంధనవిమానాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు పీట్‌హెగ్‌సేత్ వెల్లడించారు. ఫోర్డో,నతాంజ్‌లపై సాయంత్రం 6.40 గంటలకు ఏడు గంటలకల్లా ఇరాన్ గగనతలంనుంచి బయటకు వచ్చేసామన్నారు. ఇరాన్‌కాలమానం ప్రకారం తెల్లవారుజామున 2.10 గంటలకు దాడులు జరిగినట్లు తెలిపారు. అమెరికాలోని మిస్సోరి స్థావరంనుంచి ఈ ఆపరేషన్ షురూచేసారు. మూడు స్థావరాలతోపాటు మరికొన్ని కీలక కూడళ్లపై తోమ్‌హాక్ క్షిపణులు ప్రయోగించారు. వాస్తవానికి రెండురోజుల ముందే అమెరికా బి2 బాంబర్లను పసిఫిక్ ద్వీపం గ్వామ్‌కు తరలించింది. ఈ బాంబర్లే ఫోర్డోవంటి లోతైన అణుస్థావరాలను ఛేదించాయి.

**హర్మూజ్ జలసంధి మూసివేత**

ప్రపంచ దేశాల చమురు ఎగుమతులకు కీలకంగా నిలిచిన హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్‌ప్రకటించడంతో ఇపుడు చమురు జలరవాణాకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతాయి. ఇరాన్‌నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ తుదినిర్ణయం ప్రకటించేందుకు నిర్ణయించింది. ఇప్పటికే పార్లమెంటు ఆమోదం తెలిపింది. ప్రపంచంలోని రోజువారి చమురు అవసరాల్లో 20శాతం ఈ జలసంధినుంచే వెళతాయి. ఒమన్‌లోని ముసాండం ద్వీపకల్పం, ఇరాన్‌మధ్య ఉన్న ఈ జలసంధిద్వారానే భారత్‌తోపాటు ఇతర దేశాలకు దిగుమతులు, అమెరికా ఇతర అగ్రదేశాల చమురు ఎగుమతులు వంటివిజరుగుతున్నాయి. అమెరికా దాడుల అనంతరం ఇరాన్ ఇక ఉపేక్షించేదిలేదంటూ చమురు రవాణాపైయుద్ధం ప్రకటించింది. హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. దీనితో ఒక్క భారత్‌కే కాకుండా ఈ జలసంధిద్వారా చమురు దిగుమతిచేసుకుంటునన ప్రపంచ దేశాలకు విఘాతం కలుగుతోంది. కరెన్సీ విలువలు పడిపోవడంతోపాటు ద్రవ్యోల్బణం పెరిగి చమురుధరలకు రెక్కలు వస్తాయి. ఐక్యరాజ్యసమితిలో శాశ్వత సభ్యత్వదేశంగా ఉన్న అమెరికా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందని, తమ గగనతలంలోకి అక్రమంగా ప్రవేశించి ఇరాన్‌పై దాడులుచేపట్టిందని ఇరాక్ ఐక్యరాజ్యసమితి సెక్రటరీజనరల్‌కు ఫిర్యాదులుచేసింది. ఇలాంటి నేరపూరిత దేశాలపట్ల ఇతర దేశాలు అప్రమత్తంగా ఉండాలని, ఈదాడులకు ప్రతీకార దాడులు తప్పకుండా ఉంటాయని, ఆగాయం అమెరికాకు జీవితాంతం గుర్తుండిపోతుందని ఇరాన్ విదేశాంగమంత్రి సయ్యద్ అబ్బాస్ ఆరోపించారు. ఆత్మరక్షణ హక్కును వినియోగించుకుంటూ ఇరాన్ తన సార్వభౌమత్వం, ప్రజల సంరక్షణకు అన్ని చర్యలుచేపడుతుందని అబ్బాస్‌వెల్లడించారు. అలాగేపశ్చిమాసియాలోని అమెరికన్లను అగ్రరాజ్యం స్థావరాలు లక్ష్యంగా దాడులుచేస్తామని వెల్లడించింది.

**ఖమెనీకి భద్రతపెంపు...**

ఇజ్రాయెల్, అమెరికా దేశాలనుంచి పొంచి ఉన్న ముప్పుకారణంగా ఇరాన్ అధినేత అయతొల్లా ఖమైనీ భద్రతను మరింతపెంచేసారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు సైతం గుర్తుపట్టని రహస్య స్థావరంలో ఖమైనీని ఉంచారు. ఖమెనీ భద్రత పరంగా ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని నిర్ణయించిన ఇరాన్ ఎలాంటిసిగ్నళ్లకు అవకాశం లేకుండా కమ్యూనికేషన్ వ్యవస్థలను ఈ బంకర్‌కు పూర్తిగా నిలిపివేసింది. కేవలం ముగ్గురు అత్యంత కీలకమైన ఉన్నతాధికారులు, ఖమైనీ సన్నిహితులు మాత్రమే ఖమెనీతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ కార్యాచరణలు అమలుచేస్తున్నారు. అలాగే ఈ రెండుదేశాలనుంచి తనకు ప్రాణహాని ఉన్నందున ఖమెనీ కూడా తన వారసులను ప్రకటించేసారు.తనకుమారుడు మొజ్తబా పేరును మాత్రం చేర్చలేదు. కేవలం అత్యంత సీనియర్ పెద్దలు అలీరెజా అరాఫీ, అలీ అస్గర్ హెజాజీ, హషీం హుస్సేని బుషారీల పేర్లను ఎంపికచేసి వీరిలో వరో ఒకరు సుప్రీం బాధ్యతలుచేపడతారన్న సంకేతాలు ఇచ్చారు.

**యూటర్న్ తీసుకుంటున్న మిత్రదేశాలు..!**

కాగా ఇరాన్‌పై జరుగుతున్న దాడులను ప్రతిఘటించి ఆదేశానికి వెన్నుదన్నుగా నిలిచే మిత్రులందరూ యూటర్న్ తీసుకుంటున్నారు. నిన్నమొన్నటివరకూ అమెరికా యుద్ధనౌకలను పేల్చివేస్తామని ప్రకటించిన యెమెన్‌లోని హౌతీ దళాలు ఇపుడు మౌనం వహించాయి. అలాగే గాజా పాలస్తీనా హమాస్, ఈజిప్టులోని హెజ్‌బొల్లాలనుంచి కూడా ఎలాంటి స్పష్టమైన ప్రకటనలు రాకపోవడంతో ఇపుడు అమెరికా, ఇజ్రాయెల్ దాడులను ప్రతిఘటించేందుకు ఇరాన్ ఏకాకిగా మారింది. అయినప్పటికీ ఇజ్రాయెల్‌లోని కీలక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించి ధ్వంసంచేసింది. మొత్తం 27కిపైగా క్షిపణులను ఇజ్రాయెల్‌లోని హైఫా, టెల్ అవీవ్‌నగరాలపై ప్రయోగించడంతో ఇజ్రాయెల్‌కూడా ఇపుడు భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టంచేసుకుంటున్నది.

# క్రిమినల్ కేసు

>> వ్యాఖ్యలకు రాజధాని మహిళలు నిరసన వ్యక్తం చేశారు. నిరసన వ్యక్తం చేసిన వారు సంకరజాతి వారని సజ్జల చేసిన వ్యాఖ్యలపై శిరీష ఫిర్యాదుచేశారు. ఈ వ్యవహారంలో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టుని సజ్జల రామకృష్ణారెడ్డి ఆశ్రయించారు. అయితే సజ్జలకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు వీలులేదని హైకోర్టులో శిరీష తరపున న్యాయవాది వీవీ లక్ష్మీనారాయణ ఇంప్లీడ్ పిటీ షన్ వేశారు. ఈ నేపథ్యంలో ఈ రోజు ఉదయం సజ్జలపై క్రిమి నల్ కేసు రిజిస్టర్ కావడంతో పోలీసులచర్యలపై సర్వత్రా ఉత్కంఠ ఏర్పడింది.

# బ్రేక్ చేసిన ఎపి

>> విద్యార్థులు విన్యాసాల్లో అద్భుతాలు చేసారన్నారు. ప్రపంచ రికార్డుల నమోదు గర్వకారణంగా ఉందన్నారు. ఈ విజయంలో భాగస్వాములైన తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలకు లోకేశ్ కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రభుత్వ అధికారులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా ధన్య వాదాలు తెలియజేశారు. ఇక యోగాను పాఠ్యాం శాల్లో తీసుకుని వస్తామన్నారు. విద్యార్థులకు యోగా తరగతులు నిర్వహిస్తామన్నారు.

# ఏకం చేసిన యోగా

>> అందరి క్షేమం కాంక్షిస్తుందన్న ప్రధాని, యోగాపై దేశంలోని అనేక వైద్యసంస్థలు పరిశోధన చేస్తున్నాయని తెలిపారు. యోగాను అనేక చికిత్సా విధానాల్లో భాగం చేస్తున్నాయని, గుండె, నరాల సమస్యలకు యోగా పరిష్కారంగా మారుతోందని చెప్పారు. మానసిక ఆరోగ్యానికి కూడా యోగా సహాయపడుతుందన్న ప్రధాని, అంతర్జాతీయ చికిత్సా కేంద్రంగా భారత్ మారుతోందన్నారు.

# హర్మూజ్ జలసంధి

>> దేశాల మద్దతు కూడగట్టేందుకే ఇరాన్ ఈనిర్ణయం తీసుకుంది. రోజువారి చమురు అవసరాల్లో 20శాతం ఈ జలసంధిద్వారానే రవాణా అవుతుంది. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం ఇరాన్‌మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇదే. దీనితో ఒకచోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లుమాత్రమే ఉంటుంది. ఈ మార్గంనుంచి నిత్యం రెండు కోట్ల బారెళ్ల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. సౌదీ, ఇరాన్, యుఎఇ, కువైట్, ఇరాక్‌లనుంచి ఎగుమతి అవుతుంది. హర్మూజ్ జలసంధి మూసివేత నిర్ణయం అంతర్జాతీయ వాణిజ్యంపై పడుతుంది. ముఖ్యంగా భారత్ చమురు అవసరాల్లో 90శాతం ముడిచమురు విదేశాలనుంచే దిగుమతిచేసుకుంటున్నది. ఈమొత్తంలో 40శాతం హర్మోజ్ ద్వారానే వస్తుంది. ప్రభుత్వం తన 74 రోజుల చమురునిల్వలను తగ్గించుకోవాల్సి వస్తోంది. ఇరాన్ నిర్ణయం ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువపైనా ప్రభావం పడుతుంది. ఇప్పటికే బ్యారెల్ ముడిచమురు 90 డాలర్లవద్ద ఉంది. సౌదీ అరేబియా, ఇరాక్, యుఎఇ దేశాల నుంచి అత్యధికమొత్తంలో భారత్‌ముడిచమురు దిగుమతిచేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ చమురునౌకలు ఒమన్ ఇరాన్ సముద్ర మార్గంలో ఉన్న హర్మూజ్ జలసంధిలోప్రయాణిస్తాయి. భారత్‌కు ముడిచమురు 15లక్షల బ్యారెళ్లు ఉంటుంది. ఈరవాణా ఆగితే రోజుకు 10 నుంచి 12కోట్లలీటర్ల పెట్రోలు ఉత్పత్తి నిలిచిపోతుంది. అలాగే ద్రవరూప గ్యాస్ రవాణాలోను 20శాతం ఈ జలసంధి మీదుగానే వెళతాయి. ఇపుడు అమెరికా, ఇజ్రాయెల్ బాంబుల దాడులవల్ల ఇరాన్ ఈ జలసంధిని మూసివేయడంతో ప్రపంచదేశాలపై చమురు డిమాండ్ మరింతపెరగడం ఆపై ధరలు కూడా చుక్కలనంటేపరిస్థితులు ఉన్నాయి.

# జగన్ వాహనమే!

>> గమనించి ఆపాలని డ్రైవర్‌కు కార్యకర్తలు సైగ చేసినట్టు ఆ వీడియోలో ఉంది. సీసీ కెమెరాలు, వీడియో ఫుటేజీలు, డ్రోన్ వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, వైఎస్ జగన్ ప్రయాణిస్తున్న వాహనం కింద సింగయ్య పడి ప్రాణాలు కోల్పోయినట్టు నిర్ధరించారు. ఘటన సమయంలో అక్కడున్నది ప్రత్తిపాడు మండలం చినకొండ్రుపాడుకు చెందిన వైఎస్సార్సీ కార్యకర్తలుగా గుర్తించి వారిని పిలిచి ఆ రోజు ఏం జరిగిందన్న విషయమై విచారించారు. చనిపోయింది సింగయ్యేనా అని వారిని అడిగి నిర్ధరించుకుని ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సింగయ్య మృతిచెందిన రోజు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ర్యాలీలో ఉన్న వాహనం ఢీకొందని చెప్పి దాని నంబరు సైతం ప్రస్తావించారు. అప్పటికి పూర్తిస్థాయిలో స్పష్టత లేకపోవడంతో ఎఫ్ఐఆర్‌లో మాత్రం గుర్తు తెలియని వాహనం ఢీకొందని పేర్కొంటూ కేసు నమోదుచేశారు.ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో జగన్ కారు డ్రైవర్‌ను నల్లపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి వివరాలు రాబడుతున్నారు.
ప్రమాదం జరిగిన సమయంలో వాహనం కింద వ్యక్తి పడినట్లు గుర్తించారా? ఆ సమాచారాన్ని వైఎస్ జగన్‌కు తెలియజేశారా? ఘటన జరిగిన వెంటనే వాహనం ఆపకుండా ఎందుకు వెళ్లిపోయారు? తదితర విషయాలపై జగన్ కారు డ్రైవర్ నుంచి సమాచారాన్ని పోలీసులు తెలుసుకుంటున్నారు. మరోవైపు జగన్ పర్యటనకు సంబంధించి వీడియోలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఆయన పర్యటనను ఎవరెవరు వీడియోలు తీశారనే దానిపై ఆరా తీస్తున్నారు. వారి నుంచి ఫుటేజీని సేకరిస్తున్నారు. తాజా సమాచారాన్ని అనుసరించి ఈ కేసులో ఎ1గా కారు డ్రైవర్ రమణారెడ్డిని, ఎ2గా వైఎస్ జగన్‌ను, ఎ3గా కారు యజమానిని చేర్చాలని పోలీసులు నిర్ణయించారు. యాక్సిడెంట్‌లో సింగయ్య చనిపోయిన రోజు ఐపిసిలోని 304ఏ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. కెమెరా విజువల్స్‌లో అది జగన్ ప్రయాణిస్తున్న కారు అని తేలడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు.ఈ నేపథ్యంలోనే ఎఫ్ఐఆర్‌లో అదనంగా 304 పార్ట్ 2 సెక్షన్ వర్తించే అవకాశం ఉంది. బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 105 కింద కేసు నమోదు చేసే అవకాశం కూడా ఉంది. ఎఫ్ఐఆర్‌లో సెక్షన్స్ మార్చి కోర్ట్ మెమో పంపాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే పోలీస్ ఉన్నతాధికారులు అందరూ భేటి అయ్యారు. ఈ సంఘటన జరిగిన సమయంలో ఉన్న వ్యక్తుల కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు. అప్పుడు బందోబస్తులో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందిని కూడా ఉన్నతాధికారులు పిలిపిస్తున్నారు.

# యోగాతో మహాద్భుతం సాధించాం

>> కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. 100 పర్యాటక ప్రదేశాల్లో అనుకుంటే 101 చోట్ల చేశారన్నారు. లక్షకు పైగా ప్రదేశాల్లో రెండున్నర కోట్ల మంది యోగా చేశారని తెలిపారు. విశాఖలో 10 ఏళ్ల క్రితం హుద్ హుద్ పరిణామాలను ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. నాడు దీపావళి టపాసులు కాల్చొద్దంటే మానేశారని, నేడు యోగాకు రమ్మంటే ఉత్సాహంగా తరలివచ్చారన్నారు. తన పిలుపుతో వృద్ధులు కూడా వచ్చి ఆసనాలు వేశారని సిఎం తెలిపారు. కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ సిఎం అభినందనలు తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా డే నిర్వహణపై ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. గేమ్ ఛేంజర్‌గా నిలిచిన ఈ వేడుకకు ఓ లాజికల్ ముగింపు ఇస్తామన్నారు. యోగా వల్ల కుటుంబానికి, రాష్ట్రానికి భారం కాదని గుర్తించాలని అన్నారు. ఇంకా పెద్ద ఎత్తున యోగాంధ్రను ప్రోత్సహిస్తామన్నారు. డిజిటల్ హెల్త్ కార్డులకు సంబంధించి బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి నూతన ఒరవడిలు సృష్టిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యాన్ని కాపాడుతూ వైద్య ఖర్చులు బాగా తగ్గేలా ఈ ప్రాజెక్టు రూపొందుతోందన్నారు. మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం పనితీరు వల్ల ప్రజా చైతన్యం పెరిగిందని ప్రధాని గుర్తించారన్నారు. వాస్తవాలు లేకుంటే ప్రధాని మాట్లాడరన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని ప్రశంసలకు కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశంలో 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, సంస్కరణలు రాకుండా ఉంటే కొత్త ఆలోచనలు వచ్చేవి కావని ముఖ్యమంత్రి అన్నారు. 1995లో సాంకేతిక విప్లవం వచ్చిందన్నారు. ఈ సాంకేతికతను అందిపుచ్చుకుని భారతీయులు ఎదిగారని అన్నారు. రాజకీయ నేతగా అప్పుడు, ఇప్పుడూ సాంకేతిక పరిజ్ఞాన్ని ప్రోత్సహిస్తున్నాను. టెక్నాలజీని అర్థం చేసుకోవడంలో ప్రధాని మోడీని మించినవారు లేరు. ఏఐ, క్వాంటమ్ వ్యాలీ అంటే చాలామందికి అర్థం కావడం లేదు. ప్రపంచ దేశాల్లో ఉన్న భారత సంతతి వారే తలసరి ఆదాయంలో ఆయా దేశాల వారికంటే ముందున్నారు. మంచి విజ్ఞానం, ఆలోచనలు ఉన్న అధికారులు సాంకేతికతను కూడా అందిపుచ్చుకుంటే మంచి ఫలితాలు సాధించొచ్చని ముఖ్యమంత్రి అన్నారు. ఆర్గానిక్ ఆహారాన్ని అలవాటు చేసుకుంటే ప్రజలు ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేదు అని ముఖ్యమంత్రి వివరించారు. 22,122 మంది 108 నిమిషాల పాటు సామూహికంగా సూర్య నమస్కారం చేసి గిన్నీస్ రికార్డు సాధించిన గిరిజన విద్యార్థులను మనస్ఫూర్తిగా అభినందిస్తు న్నానని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 26జిల్లాల్లో 26 థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలు చేపట్టాం. 100 పర్యాటక ప్రాంతాల్లో యోగా చేయాలనుకుంటే 101 చోట్ల నిర్వహించాం. సూరత్‌లో 1.47 లక్షల మందితో యోగా చేసి గిన్నీస్ రికార్డ్ సాధిస్తే...నేడు 3లక్షలమంది పైచిలుకుమందితో యోగాడే నిర్వహించాం. రాష్ట్రంలో 1.30 లక్షల ప్రాంతాల్లో యోగా సాధన చేశారు. మొత్తంగా 2.17 కోట్ల మంది పాల్గొన్నారు. 1.44 లక్షల మంది యోగా శిక్షకులు తయారయ్యారు. కేంద్రంకూడా ప్రమోట్‌చేసేందుకు 5లక్షల టీషర్టులు, మ్యాట్లు 5 లక్షలు రాష్ట్రానికిపంపించింది. మంచి కార్యక్రమాన్ని 30రోజుల పాటు పత్రికలు, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేసినందుకు మీడియా ప్రతినిధులను అభినందిస్తున్నాను. యోగాడే స్ఫూర్తిగా విశాఖపట్నం డిక్లరేషన్ తీసుకొస్తాం. యోగా ఒక గేమ్ ఛేంజర్ అవుతుంది. రాష్ట్ర బడ్జెట్ నుంచి ఈ ఏడాది ఆరోగ్య శాఖకు రూ.18 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రూ.5 వేలకోట్లకుపైగా ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య సేవకు ఖర్చుచేస్తున్నాం అని సిఎం అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 23-06-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
త్రయోదశి రా.10.10
కృత్తిక మ.3.16
వర్జ్యం తె.5.42-7.09
దు.మ.12.37-1.29, 2) మ.3.14-4.16
శుభసమయం : ఉ.5.30-6.00
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం** : సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. విలువైన వస్తు - ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**వృషభం** : ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యలు కొంతవరకు తీరుతాయి. పనులు పూర్తి.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కర్కాటకం** : ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. చర్చలలో పాల్గొంటారు.

**సింహం:** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఆనందం కలిగిస్తుంది. ధనలాభం.

**కన్య** : బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వస్తులాభం.

**తుల** : ఎంతటివారినైనా ఆకట్టుకొని ముందుకుసాగుతారు. విలువైన వస్త్రాభరణాలు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** పట్టుదలతో ముందుకు సాగుతారు. వృత్తి-వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** అందరిలోనూ గుర్తింపు రాగలదు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మకరం:** ఋణాలు తీరి ఊరటచెందుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**కుంభం:** కొత్త కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. విందు, వినోదాలు.

**మీనం** : సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ట్రాన్స్ ఉమన్‌కూ పూర్తి హక్కులు

>> సామర్థ్యం లేదన్న కారణంతో ట్రాన్స్‌ఉమన్ స్త్రీ హోదా నిరాకరించడం 498 (ఏ) కింద కేసు పెట్టే హక్కు లేదనడం ఆమె పట్ల వివక్ష చూపడేమనంది. 498(ఏ) కింద ట్రాన్స్‌ఉమన్‌కు ఆమె భర్త అత్తమామలు, బంధువులపై పోలీసులకు ఫిర్యాదు చేసే హక్కు ఉంటుందని పేర్కొంది. అయితే ప్రస్తుత కేసులో ట్రాన్స్‌ఉమన్‌ను ఆమె భర్త అత్తమామలు వేధించినట్లు కట్నం కోసం డిమాండ్ చేసినట్లు ఆధారాలు లేనందున ట్రాన్స్‌ఉమన్ ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన కేసులు కొట్టేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఇటీవల కీలక మార్పు ఇచ్చారు. ఒంగోలుకు చెందిన షబానా ట్రాన్స్‌ఉమన్ చెన్నైకి చెందిన విశ్వనాథన్ కృష్ణమూర్తి షబానా ప్రేమించుకున్నారు. హైదరాబాద్ ఆర్య సమాజ్‌లో 2019 జనవరి 21న వివాహం చేసుకున్నారు. అదే ఏడాది మార్చి 11 వరకు ఒంగోలులో నివాసం ఉన్నారు. ఆ తర్వాత కృష్ణమూర్తి చెన్నైలోని తల్లిదండ్రుల దగ్గరికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో షబానా చెన్నైలోని కృష్ణమూర్తి ఇంటికెళ్లి ఆరా తీశారు. అక్కడ భర్త అత్తమామలు తనను చంపేస్తామని బెదిరించారని ఒంగోలు మహిళ పోలీసుస్టేషన్లో షబానా ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేసి ఒంగోలు కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. తమపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ కృష్ణమూర్తి, అతని తల్లిదండ్రులు 2022 లో హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ల తరపు న్యాయవాది తాండవ యోగేష్ వాదనలు వినిపిస్తూ ట్రాన్స్‌జెండర్‌కు సంతానోత్పత్తి సామర్థ్యం ఉండదని, ట్రాన్స్‌ఉమన్‌ను మహిళగా పరిగణించడానికి వీల్లేదని, ఈ నేపథ్యంలో షబానాకు భర్త అత్తమామలపై 498(ఏ) కింద కేసు పెట్టే అర్హత లేదన్నారు. వేధింపులకు గురిచేశారనేందుకు ఆధారాలు కూడా లేదన్నారు. పోలీసుల తరపున ఏపీపీ ప్రియాంక లక్ష్మి వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి పుట్టుక సమయంలో ఉన్న లింగ నిర్ధారణే, ఆ వ్యక్తి లింగ గుర్తింపుగా ఉండాల్సిన అవసరం లేదన్నారు. ట్రాన్స్‌జెండర్ల హక్కులను రక్షించేందుకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను గుర్తుచేశారు. లింగ గుర్తింపు కోసం ట్రాన్స్‌జెండర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారని పుట్టినప్పుడు పేర్కొన్న లింగాన్నే తప్పనిసరిగా అనుసించాల్సిన అవసరం లేకుండా ఆదేశాలివ్వాలని కోరారన్నారు. సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించి రాజ్యాంగం కల్పించిన హక్కులు కేవలం పురుషులు, స్త్రీలకే పరిమితం కాదని, ట్రాన్స్‌జెండర్లకు వర్తిస్తాయని తెలిపిందన్నారు. ఈ తీర్పునకు అనుగుణంగా 2019లో ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ చట్టాన్ని తీసుకొచ్చారని గుర్తుచేశారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని వివాహం తర్వాత భిన్న లింగసంపర్క సంబంధం ఉన్న ట్రాన్స్‌ఉమన్/ట్రాన్స్‌జెండర్‌కు 498(ఏ) కింద కేసు పెట్టే హక్కు ఉంటుందని స్పష్టం చేశారు.

# గోదావరి వివాదాలపై కొత్త ట్రిబ్యునల్!

>> లతో చర్చించారు. మహారాష్ట్ర ,తెలంగాణ, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిస్సా రాష్ట్రాల్లో గోదావరి నది పరివాహక ప్రాంతం ఉంది. గోదావరి మిగులు, వరద జలాల ఆధారంగా కొత్త ప్రాజెక్ట్‌లకు సంబంధిత రాష్ట్రాలు ప్రణాళికలు వేసుకుంటున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల మధ్య జలాల వినియోగంపై వివాదాలు వస్తున్నాయి. తాజాగా గోదావరి మిగులు, వరద జలాల ఆధారంగా ఆంధ్రప్రదేశ్ పోలవరం, బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌లకు ప్రతిపాదనలు చేసింది. అయితే ఈ విషయంపై తెలంగాణ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. మరోవైపు గోదావరి మిగులు, వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్‌లకు చత్తీస్‌ఘడ్ శ్రీకారం చుట్టింది. రాష్ట్రాల మధ్య వివాదాలు, తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతుండటం, ఫిర్యాదులు కూడా పెద్ద ఎత్తున వస్తోండటంతో ఏం చేయాలనే దానిపై కేంద్రప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఏ రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా చూస్తామని కేంద్రప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ దిశలో గోదావరి నదీ జలాల ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందని కేంద్ర జల మంత్రిత్వ శాఖ భావిస్తోంది. గతంలో ఆయా రాష్ట్రాల మధ్య జలాల వివాదాన్ని పరిష్కరించి అవార్డ్ ఇచ్చిన బచావత్ నేతృత్వంలోనే గోదావరి నదీ జలాల వివాద ట్రిబ్యునల్ ఏర్పాటైంది. 1980లో అవార్డ్ ప్రకటించిన అనంతరం గోదావరి నదీ జలాల విదాద ట్రిబ్యునల్ మనుగడలో లేకుండా పోయింది.

# ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని మోడీ ఫోన్

**న్యూఢిల్లీ, జూన్ 22:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న దాడులతో పశ్చిమాసియాలో వాతావరణం వేడెక్కింది. టెహ్రాన్‌పై అమెరికా దాడులతో అది మరింత ముదిరింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు ఇరాన్ అణు స్థావరాలపై అమెరికా దాడులు నిర్వహించడంపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పందించారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో ఫోన్ కాల్ ద్వారా మాట్లాడారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిణామాలపై ప్రధాని మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శత్రుత్వాన్ని తగ్గించుకోవాలని పిలుపునిచ్చారు. దౌత్య మార్గంలో సమస్యను పరిష్కరించుకోవాలనిసూచించారు. కాగా.. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలో సహకారంపై రెండు వారాల్లో చర్చులు జరిపి ఒక నిర్ణయం తీసుకుంటానని చెప్పిన ట్రంప్.. టెహ్రాన్‌పై రెండు రోజుల్లో దాడులు నిర్వహించారు.

# బోలేబాబా డెయిరీ కీలకం

>> చేపట్టిన సిట్ అధికారులు పాత్రధారులెవరనేది దాదాపుగా తేల్చేసింది. వారందరినీ అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించింది. ఏఆర్ డైరీ ఎండి రాజశేఖరన్, రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒ అపూర్వ వినయ్‌కాంత్ చావ్డాలు కీలకంగా ఉన్నారు. కోల్‌కత్తాలో నూనెల పరిశ్రమ నడుపుకుంటున్న పారిశ్రామికవేత్త జ్యోతిష్యను సిట్ విచారణ చేసి కొన్ని ఆదారాలు సేకరించింది. టిటిడి మాజీ ఛైర్మన్ అప్పన్నను కూడా సిట్ బృందం అదుపులోకి తీసుకుని అవసరమైన సమాచారం మొత్తం సేకరించిన విషయం తెలుస్తోంది. తిరుపతి అలిపిరిలోని తాత్కాలిక సిట్ కార్యాలయం వేదికగా గత ఏమినిమది నెలల దర్యాప్తులో 15మంది వరకు ముఖ్యులైన మేనేజర్ల నుండి అధికారులు, ల్యాబ్ సిబ్బంది, ట్యాంకర్ల డ్రైవర్‌లు, అధికారులు, సిబ్బంది అయిన నిందితులను అరెస్టు చేసింది. ఈ నేపథ్యంలో బోలేబాబాడెయిరీ జిఎం హరివమోన్‌రాణా మాస్టర్‌మైండ్ ఉందని, అతను బయటకు వెళ్తే సాక్ష్యాధారాలు మాయం చేస్తాడని ,సాక్షులను ప్రభావితంచేసే అవకాశం ఉందనేది ఎపిపి వాదనలు వినిపించారు. దీంతో ఎసిబి కోర్టులో దాఖలుచేసిన బెయిల్ పిటిషన్‌ను న్యాయమూర్తి తిరస్కరించారు. కల్తీ నెయ్యిలో అంతా బోలేబాబా డెయిరీ లీలలేనని ఓనిర్ధారణకు వచ్చేసిన సిట్ బృందం పెద్దలెవరనేది తేల్చేపనిలో ఉన్నారు. 2024 జులైలో వెలుగుచూసిన తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా బాగోతంలో ఇప్పటికే సంచలన విషయాలు వెలుగుచూశాయి. దీనిపై తొలుత రాష్ట్రసిట్ ఏర్పాటైనా, కొందరు పెద్దలు రాద్ధాంతం చేసి కేసును ఆపేందుకు ప్రయత్నాలు సాగించారు. దీంతో ఏకంగా సుప్రీంకోర్టు సిబిఐ,రాష్ట్రపోలీసు ఉన్నతాధికారులతో ఒక సిట్‌ను గత ఏడాది నవంబర్‌లో ఏర్పాటుచేసింది. ఆ దర్యాప్తులోని సిబిఐ అధికారులు చేపట్టిన లోతైన సమగ్ర దర్యాప్తులో కల్తీనెయ్యి టిటిడికే పరిమితం కాలేదని, రాష్ట్రంలోని అన్ని ప్రధానమైన ఆలయాలు విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం, శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, ద్వారకా తిరుమల ఆలయాలకు ఇదే కల్తీనెయ్యి సరఫరా అయ్యిందనేది విస్మయానికి గురిచేసింది. ఈ కేసులో దర్యాప్తుచేపట్టిన సిబిఐ సిట్ అధికారులకు బోలేబాబాడెయిరీ లీలలు తెలిశాయి. కల్తీనెయ్యిని సరఫరాచేశారనేది అధికారులు నిర్ధారించేశారు. మరీ ఇప్పుడు బోలేబాబా డెయిరీ ఛౌహాన్ కోసం వేటాడుతున్నారు. ఆయన పట్టుబడితే మరిన్ని సాక్ష్యాధారాలు సిట్ చేతికి అందినట్లేనని, ఈ కల్తీ పాపంలో కీలక సూత్రధారుల పేర్లు వెలుగుచూసి కల్తీ కేసు క్లైమాక్స్‌కు చేరుకుంటున్నదనేది సమాచారం.

## తిరుమల సమాచారం



## తెలుగుప్రజలకు శ్రీవారి ఆశీస్సులుండాలి

**తిరుమల, జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల ప్రజలందరికీ శుభాలు కలగాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్‌తిలహరి, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి అభినాందకుమార్‌షావిలి, డిఆర్‌డిఒ ఛైర్మన్ డాక్టర్ సమీర్ వి.కామత్, తెలంగాణ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ దంపతులు ఆదివారం ఉదయం వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. దేవుడ్ని దర్శించుకుంటే అన్నీ శుభాలు కలుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. వీరికి టిటిడి ఆలయఅధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.





## వెంకన్న దర్శనానికి 24గంటలు

**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు ముగిసిన తరువాత విద్యాసంస్థలు తెరుచుకున్న పదిరోజులకు వారాంతం ,రెండు రోజులు సెలవులు రావడంతో తిరుమల జనసంద్రంగా మారింది. ఆదివారం ఉదయానికి వైకుంఠం 1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి ఏపిఎస్‌ఇ రాజశేఖర్ ఆలయంలో భక్తుల లైన్లు త్వరగా కదిలేలా చూస్తున్నారు. గత పదిరోజులుగా తిరుమల భక్తజనసంద్రంగానే కొనసాగు తోంది. ఆదివారం ఉదయానికి స్వామివారి సర్వదర్శనానికి 24గంటలు సమయం కేటాయించారు. ప్రత్యేక ప్రవేశ దర్శ



నాలుగుకిలోమీటర్ల శిలాతోరణం వరకు వెలుపల క్యూలైన్లు బారులుతీరాయి. వర్షీకాలం వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు భారీగా చేరుకోవడంతో తిరుమలలో రద్దీ విపరీతంగా ఉంది. టిటిడి అధికారులు కూడా జనాలకు తగ్గట్టు ఏర్పాట్లుచేసి వీలైనంత త్వరగా దర్శనం చేయించేందుకు చూస్తున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇ.ఒ. లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, విఎస్‌ఒ ఎన్టీఆర్‌రామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ నానికి ఆరేడుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 30వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, టీ,కాఫీ ,మజ్జిగ,పాలు పంపిణీ చేస్తున్నారు. వెలుపల క్యూలైన్లలోని భక్తులకోసం పారిశుధ్యసిబ్బంది 24గంటలూ మూడుషిఫ్టుల్లో సేవలందిస్తున్నారు.

## తిరుపతిలోని శివాలయంలో వడ్రంగి తేనెటీగ

### శేషాచలంలో 93 జీవాలున్నట్లు శాస్త్రవేత్తల పరిశోధన

### 94వదిగా వడ్రంగి తేనెటీగ



**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** జీవవైవిధ్యానికి నిలయంగా మారిన శేషాచలంఅడవుల్లో అరుదైన వడ్రంగి తేనెటీగ ప్రత్యక్షమైంది. ఈ తేనెటీగ ఆదివారం ఉదయం తిరుపతినగరం లోని మంచినీళ్ళగుంట సమీపంలో ఉన్న శివాలయంలో కనిపించింది. ఈ విషయాన్ని శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ పి. హరినాథ్ తెలిపారు. సహజంగా వడ్రంగి తేనెటీగ ఉత్తర అమెరికాలో సంచరించేది, తూర్పుకనుమల్లో ఉండని ఇప్పుడు తిరుపతి పరిసరాల్లో కనిపించిందని గతంలోనే రెండుసార్లు జులాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇంకా 93 రకాల జీవాలున్నాయని, తాజాగా కనుగొన్న వడ్రంగి తేనెటీగ 94వదని జీవశాస్త్ర నిపుణులు తెల్పారు. ఈ వడ్రంగి తేనెటీగ మగవ్యాలీ కార్పెంటర్ బీ ,ట్రాఫికల్ కార్పెంటర్ బీ జాతికి చెందిందని, చూడగానే ఆకట్టుకునే విధంగా కనిపిస్తుంది. ఆదివారం ఉదయం శివాలయంలో నేలపై మెల్లగా ప్రాకుతూ రావడం గమనించారు. ఈ తేనెటీగలు జీవనం చెక్కల్లో గూళ్ళు కట్టుకుంటాయని, ఇది సాధారణంగా చెక్కను కొరికి రంధ్రాలు చేస్తాయి. అయితే చెక్కను తినవని, ఆడవడ్రంగి తేనెటీగలు మాత్రమే కట్టుగలవన్నారు. ఒకే ద్వారం కలిగిన వృత్తాకర రంధ్రం చేస్తాయి. ఆ రంధ్రంలోపల సొరంగాలు గా విభజించుకుంటాయి. అయితే ఇవి తేనెను ఉత్పత్తిచేయవు. పువ్వులనుండి మకరంధం, పుప్పొడిని సేకరిస్తాయి. వాటి లార్వా కోసం అవి చెక్కబొరియల్లో నిల్వచేసిన బీబ్రెడ్‌ను మాత్రమే తింటాయి.

## కర్నూలు నుండి వచ్చిన చిరుత ఎస్వీజూలో మృతి



**తిరుపతి,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలు జిల్లా ఆదోని సమీపంలోని కొసిగి ప్రాంతంలో పట్టుబడిన చిరుతపులిని సంరక్షణకు తిరుపతి ఎస్వీజూకు తరలించగా, అది అనారోగ్యంతో ఆదివారం మృతి చెందినట్లు ఎస్వీ జూ అధికారులు తెలిపారు. ఈనెల 15వతేదీ సుమారు ఆరేడు సంవత్సరాల వయస్సుగల ఒక మగచిరుతపులిని అక్కడి అటవీశాఖ సిబ్బంది రక్షించి మరుసటి రోజు 16వతేదీ తిరుపతి ఎస్వీజూకు తరలించారు. ఇక్కడకు తీసుకువచ్చిన చిరుతపులిని జూలో తిరుపతి ఎస్వీవైద్యవిశ్వ విద్యాలయం మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ రాజేశ్ నేతృత్వంలోని ఆరోగ్యకమిటీ రేడియోగ్రఫీ, అల్ట్రాసోనోగ్రఫీ, శారీరక రసాయన పరీక్షలు నిర్వహించారు. తదనంతరం తగిన వైద్యం సూచించారు. ఆ రోజునుండి ఆ చిరుత ఆహారం తీసుకోకుండా కేవలం ద్రవపదార్థాలపై ఆధారపడింది. ఐదురోజులుపాటు దాన్ని ఆరోగ్యం సంరక్షించినా చివరకు శనివారంరాత్రి అదీ జూలో మరణించింది. ఆదివారం ఉదయం మగచిరుతకు ఎస్వీవైద్యకళాశాల పాథాలజీ విభాగం ప్రొఫెసర్ ఆధ్వర్యంలో శవపరీక్షలు చేశారు. చిరుతపులి వేటాడి సంహరించి తిన్న ఆహారం అన్నవాహికలో అడ్డుపడింది. దీనివల్ల ఇన్‌ఫెక్షన్ కారణంగామరణించిందని వైద్యులు నిర్థారించారు. ఎస్వీ జంతుప్రదర్శనశాలలోనే ఖననం చేశారు.

## కల్‌రోడ్‌పల్లి వద్ద కారు దగ్ధం: దంపతులు దుర్మరణం

### ఇద్దరు పిల్లలకు తీవ్రగాయాలు

**చంద్రగిరి, జూన్ 22 ప్రభాతవార్త:** కల్‌రోడ్ పల్లి వద్ద జాతీయ రహదారిపై కల్వర్టును ఢీకొట్టిన కారు మంటల్లో చిక్కుకుని దగ్ధమైన విచాకర దుర్ఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి. చిత్తూరు జిల్లా, గుడిపాల మండలం, కుప్పిగాని పల్లికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఎ.సిద్ధయ్య (43) తన పుట్టిన రోజును పురస్కరించుకుని భార్య జ్యోతి (38), తమ కుమార్తె గాయత్రి, కుమారుడు గిరితో కలసి తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణమయ్యారు. పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి కల్‌రోడ్ పల్లి పంచాయతీ, గెడ్డక్రింద పల్లి వద్ద కారు కల్వర్టును



వేగంగా ఢీ కొట్టుకుని పొగలు చిమ్మడంతో వాహనచోదకులు, దంపతులను, పిల్లలను కారు నుండి బయటకు దించారు. ఈ క్రమంలో కారులో మంటలు వ్యాపించడంతో కారు పూర్తిగా మంటల్లో చిక్కుకుని కాలిపోయింది. ప్రమాదానికి గురైన సిద్ధయ్య, జ్యోతి విలవిలలాడుతూ అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న ఎస్‌ఐ అనిత హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకున్నారు. తీవ్రగాయాలపాలైన గాయత్రి, గిరిని అంబులెన్స్ ద్వారా తిరుపతి రుయాకు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు.

## యోగాంధ్ర విజయవంతంపై మంత్రి దుర్గేష్ హర్షం

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ప్రజల సహకారంతో విజయవంతం కావడంపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. యోగాంధ్ర 2025 (యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్) పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మే 21 నుండి జూన్ 21 ప్రపంచ యోగ దినోత్సవం వరకు నెల రోజుల పాటు ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగా కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయన్నారు. భారీ ఎత్తున ప్రజల నుండి స్పందన రావడం, విశాఖలోని ఆర్ కే బీచ్ నుండి భోగాపురం వరకు దాదాపు 3 లక్షలకు పైగా ప్రజలు ఒకే వేదికపై యోగా అభ్యసనం చేయడం అసాధారణమైన విషయమన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమం గిన్నీస్ రికార్డు సాధించడం సంతోషంగా ఉందన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కలిగించే యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలన్నదే తన ఆకాంక్ష అని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. యోగా మన వారసత్వ సంపద అని గుర్తుచేశారు. ప్రపంచానికి మన దేశం అందించిన గొప్ప వరం యోగా అని కీర్తించారు. ప్రస్తుత జీవనశైలికి, సమస్యలకు యోగాచక్కని పరిష్కార మార్గమని సూచించారు. ఈ కార్యక్రమంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలు అంతర్జాతీయ వేదికపై మరోసారి ఇనుమడింప జేసిందన్నారు. ఇదొక చారిత్రాత్మక విజయంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్, సహచర మంత్రులు, అధికార యంత్రాంగం, ప్రజలతో కలిసి యోగా వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సింగయ్య మృతి దృశ్యాలు భయానకం: షర్మిల

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి వాహనం కింద పడి సింగయ్య నలిగిపోయిన దృశ్యాలు భయానకమని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. ఒళ్ళు గగుర్పొడిచేలా ఈ ఘటన ఉందన్నారు. ఆదివారం పీసీసీ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో ఈ ఘటనకు జగన్ బాధ్యత వహించాలన్నారు. కారు కింద ఒక వ్యక్తి పద్దారన్న సోయి లేకుండా కాన్వాయ్ కొనసాగడం ఏంటి ? 100 మందికి పర్మిషన్ ఇస్తే వేల మంది ముందు సైడ్ బోర్డు మీద నిలబడి జగన్ గారు చేతులూపడం ఏంటి? ప్రజల ప్రాణాలు తీసే హక్కు మీకు ఎవరిచ్చారు ? బెట్టింగ్ లో ఓడిపోయి సూసైడ్ చేసుకున్న వ్యక్తి విగ్రహ ఆవిష్కరణకు ఇద్దరిని బలి ఇస్తారా ? ఇదేం రాజకీయం ? ఇదెక్కడి రాక్షస ఆనందం ? మీ ఉనికి కోసం జనాలను టైర్ల కింద తొక్కుకుంటూ పోతారా? ప్రజల ప్రాణాల మీద శవ రాజకీయాలు చేస్తారా ? కార్ సైడ్ బోర్డ్ మీద నిలబడి ఒక నాయకుడిగా కాన్వాయ్ మూవ్ చేయించడం సబబేనా? ఇది పూర్తిగా జగన్ గారి బాధ్యత రాహిత్యాని అద్దం పడుతుంది. బలప్రదర్శన చేసి సింగయ్య మృతికి కారణమైన జగన్ 100 మందికి అనుమతి ఇచ్చి వేల మందితో



వచ్చినా దగ్గరుండి మరి చోద్యం చూసిన కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాలి. పర్మిషన్‌కి విరుద్ధంగా జన సమీకరణ జరుగుతుంటే పోలీసులు ఎలా సహకరించారు? ఎందుకు ప్రేక్షక పాత్ర వహించారు ? ఎం దుకు ఇంటలిజెన్స్ వ్యవస్థను నిద్రపుచ్చారు ? ప్రజా సమస్యలపై పోరాడితే ఆంక్షలన్నీ కాంగ్రెస్ పార్టీకేనా? కాంగ్రెస్ చేసే ఉద్యమాలకు, ధర్నాలకు హౌజ్ అరెస్ట్ లు చేస్తారు. దీక్షలను భగ్నం చేస్తారు. ర్యాలీలను తొక్కిపెట్టి మా గొంతు నొక్కుతారు. వైసీపీ చేసిన బలప్రదర్శనలకు, హత్యలకు జగన్ ఏం సమాధానం ఇస్తారు ? కూటమి ప్రభుత్వం ఏం సమాధానం చెప్తుంది ? ఏం చర్యలు తీసుకుంటున్నారు ? అంటూ ప్రశ్నించారు.,కార్ సైడ్ బోర్డ్ మీద నిలబడి ఒక నాయకుడిగా కాన్వాయ్ మూవ్ చేయించడం సబబేనా? అన్నారు. ఇది పూర్తిగా వైఎస్ జగన్ బాధ్యతరాహిత్యానికి అద్దం పడుతుందని పేర్కొన్నారు. బలప్రదర్శన చేసి సింగయ్య మృతికి కారణమైన జగన్‌తోపాటు వంద మందికి అనుమతి ఇచ్చి వేల మందితో వచ్చినా దగ్గరుండి మరి చోద్యం చూసిన కూటమి ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యత వహిం చాల్సి ఉందని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. పర్మిషన్‌కి విరుద్ధంగా జన సమీకరణ జరుగుతుంటే పోలీసులు ఎలా సహకరించారని సందేహం వ్యక్తం చేశారు. వారు ఎందుకు ప్రేక్షక పాత్ర వహించారని ప్రశ్నించారు. ఇంటెలిజెన్స్ వ్యవస్థను ఎందుకు నిద్రపుచ్చారన్నారు. ప్రజా సమస్యలపై పోరాడితే.. ఆంక్షలన్నీ కాంగ్రెస్ పార్టీకేనా? అంటూ ఆవేదన చెందారు. కాంగ్రెస్ పార్టీ చేసే ఉద్యమాలకు, ధర్నాలకు హౌస్ అరెస్ట్‌లు చేస్తారన్నారన్నారు. అలాగే తమ పార్టీ చేసే దీక్షలను భగ్నం చేస్తారని.. ఆ క్రమంలో ర్యాలీలను తొక్కిపెట్టి మా గొంతు నొక్కుతారని వైఎస్ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ చేసిన బలప్రదర్శనలకు, హత్యలకు వైఎస్ జగన్ ఏం సమాధానం ఇస్తారన్నారు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు తీవ్ర అవమానం

### కింద కూర్చుని విధులు నిర్వహిస్తున్న వైనం

**తిరుపతి విద్య, జూన్ 22 ప్రభాతవార్త:** తిరుపతి ఎస్వీ వెటర్నరీ వర్సిటీలోని డెయిరీ టెక్నాలజీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న రవివర్మ సెలవుపై వెళ్లి శనివారం విధులకు వచ్చారు. తన ఛాంబర్లోకి వెళ్లిచూడగా టేబుల్, కుర్చీలు తొలగించి ఉండటం చూసి ఒక్కసారిగా కంగుతిన్నారు. దీనిపై కళాశాల సిబ్బందితో ఆరా తీయగా ప్రిన్సిపాల్ తొలగించారని చెప్పారు. దీంతో నేలపై కూర్చుని తన విధులను నిర్వర్తించారు. కళాశాల విద్యా ర్థుల ముందు తనను అవమానించడంతో ఆయన మనస్తాపానికి గురై వీసీకి ఫిర్యాదు చేశారు.

**దళితుడనే కారణంతోనే నన్ను వేధిస్తున్నారు:** ఈ ఘటనపై బాధితుడు రవివర్మ మాట్లాడుతూ ఖఎస్వీ వెటర్నరీ వర్సిటీలో ఎస్సీ ఉద్యోగులపై ఓవర్గం అరాచకాలకు పాల్పడుతోంది అని, డెయిరీ కళాశాలలో ఎనిమిదేళ్లుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నాను అని, ఇక్కడ రాజకీయాలు, వర్గపోరు తారా స్థాయిలో రాజ్యమే ఏలుతున్నాయి. దళితులను అగ్రవర్ణ కులాల అధ్యాపకులు వేధించడం పరిపాటిగా మారింది. పలుమార్లు డెయిరీ కళాశాల ప్రిన్సి పాల్ నన్ను ఎన్నో సార్లు అవమానిస్తూ వచ్చినా భరించాను. దళితుడిననే కారణంతో మానసికంగా కూడా ఇబ్బందులకు గురిచేశారు. శనివారం అకారణంగా నాచాంబర్ లోకి వచ్చి టేబుల్,



కుర్చీలను తొలగించారు. కంప్యూటర్, ప్రింటర్, ఫైల్స్ ను చెల్లాచెదురుగా కింద పడేసి వెళ్లారు. ఈ ఘటనపై ప్రిన్సిపాల్ ను ప్రశ్నించగా పట్టించుకోకుండా సమాధానం దాటవేశారు. దీంతో వీసీ ని కలిసి ఫిర్యాదు చేశాను. వీసీ నా ఛాంబర్ లోకి వచ్చి పరిస్థితిని గమనించి ప్రిన్సిపాల్ ను వివరణ కోరేందుకు ఫోన్చేయగా ఆయన వీసీ కాల్కు సైతం సరైన సమాధానం ఇవ్వలేదుఖిఅని చెప్పారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం అని వీసి రమణ తెలిపారు. ఈ విషయం పైన పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాలు వామపక్ష పార్టీ నాయకులు.

## అనంతలో ఆర్డీటీకి అండగా క్రికెటర్ల భారీ ర్యాలీ

### కేంద్రం వెంటనే ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలని నేతల డిమాండ్

**అనంతపురం, జూన్ 22 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ఉమ్మడి అనంతపురం జిల్లా క్రికెటర్ల ఆధ్వర్యంలో గత 55 సంవత్సరాలుగా అనంతపురం జిల్లాలో విశిష్ట సేవలు అందించిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి)కీ మద్దతుగా ఆదివారం పెద్ద ఎత్తున భారీ ర్యాలీని నిర్వహించారు. జిల్లా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అనంతపురం జిల్లాలోని సీనియర్ క్రికెటర్లు ఆర్డిటి కోసం నగర వీధుల్లో కదం తొక్కారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి యువ క్రికెటర్లు అసోసియేషన్ సభ్యులు, మాజీ రంజీ క్రీడాకారులు, ప్రస్తుత రంజీ క్రీడాకారులు, మహిళా క్రికెటర్లు పెద్ద ఎత్తున పాల్గొని సేవ్ ఆర్డిటి అంటూ నినాదాలు చేస్తూ అనంతపురం నగరాన్ని హోరెత్తించారు. జిల్లా క్రికెటర్ల ర్యాలీ అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ దగ్గర ప్రారంభమై కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఉన్న విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద సభ అనంతరం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్డిటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆర్డిటికీ అన్ని విధాలుగా క్రికెటర్లందరు తోడుగా ఉంటామని వారి సేవలు జిల్లాలో కొనసాగాలని డిమాండ్ చేశారు . జిల్లా క్రికెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పగడాల మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో గత 50 సంవత్సరాలు పైగా ఆర్డిటి అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసిందని ఇప్పుడు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆర్డిటికీ అండగా ఉంటూ జిల్లాలో ఆర్డీటీ కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సభాధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ కేంద్రం వెంటనే ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలని ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీను విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాబోవు రోజుల్లో మరిన్ని ర్యాలీలు సీనియర్ క్రికెటర్లు నిర్వహిస్తారని ఆర్డిటి జిల్లాలో పని చేసేంతవరకు మా క్రికెటర్లు పోరాటం కొనసాగుతుందని జిల్లాలోని సీనియర్ క్రికెటర్లు అందరూ సహకరించాలనీ. ఆయన కోరారు. ఐపీఎల్ క్రీడాకారుడు విజయకుమార్ మాట్లాడుతూ ఆర్డిటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి భీమలింగారెడ్డి, నార్పల సత్యనారాయణ రెడ్డి, షాబుద్దీన్, ప్రసాద్ రెడ్డి, రంజి క్రికెటర్లు సురేష్ తదితరులు సభలో మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెటర్లు మాజీ సెక్రటరీ శ్రీనివాసులు, కమలాకర్ నాయుడు, సీతారామారావు రవీంద్రనాథ్ చంద్రమోహన్ రెడ్డి మాజీ రంజీ క్రికెటర్లు ఫయాజ్, షాషావలి, మురళి, సర్దార్, సాగర్, విజయ్ రాజు, దాదా కలందర్, సాదిక్ తదితర క్రికెటర్లు పాల్గొన్నారు.

## ఫలితాలు ఎందుకు విడుదల చేయలేదో చెప్పండి: హైకోర్టు

### నేడు కోర్టుకు హాజరు కావాలని ఏఎన్‌యు రిజిస్ట్రార్‌కు ఆదేశం

**విజయవాడ జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు అఫిలియేషన్ రుసుము, ఇతర ఫీజులను చెల్లించలేదన్న కారణంతో విద్యార్థుల పరీక్షల ఫలితాలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నిలుపుదల చేయడంపై హైకోర్టు విస్మయం వ్యక్తంచేసింది. సోమవారం విచారణకు హాజరుకావాలని ఏఎన్‌యూ రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. డిగ్రీ ఆరో సెమిస్టర్ ఫలితాలను ప్రకటించకపోవడాన్ని సవాలు చేస్తూ ప్రకాశం జిల్లా కార్తికేయ డిగ్రీ కళాశాల యాజమాన్యం, మరికొన్ని కళాశాలలు హైకోర్టును ఆశ్రయించాయి.

## మాజీ మంత్రి అంబటిపై పోలీసులు పలు కేసులు

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై పోలీసులు పలు కేసులు నమోదుచేశారు. ఆ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి రెంటపాళ్ల పర్యటనలో అంబటి నిషేధాజ్ఞలను ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈ కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు నల్లపాడు, పాత గుంటూరు పోలీసు స్టేషన్లలో ఆయనతోపాటు మరికొందరు వైకాంగ్రెస్‌పార్టీ నాయకులపై ఎఫ్‌ఐఆర్ నమోదైంది. సత్తెనపల్లి రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో అంబటిపై మరో కేసు నమోదైంది. జగన్ పర్యటనలో భాగంగా కొర్రపాడు వద్ద అంబటి, ఆయన సోదరుడు మురళితో కలిసి గందరగోళం సష్టించారని, అక్కడ ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించి, విధుల్లో ఉన్న పోలీసులతో వాగ్వాదానికి దిగారని, వారించేందుకు ప్రయత్నించిన పోలీసు సిబ్బందిని అంబటి నెట్టివేసినట్టు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దాడికి పాల్పడ్డారనే అభియోగాలపై భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ)లోని సెక్షన్లు 188 (ప్రభుత్వాధికారి జారీచేసిన ఉత్తర్వులను ఉల్లంఘించడం), 332 (ప్రభుత్వోద్యోగివిధులకు ఆటంకం కలిగించడం), 353 (ప్రభుత్వోద్యోగిపై దాడి లేదా నేరపూరిత బలప్రయోగం), 427 (ఆస్తి నష్టం కలిగించడం) కింద సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైల్వే గ్రూప్-డి పోస్టులకు 1.08కోట్ల దరఖాస్తులు

### ఖాళీల సంఖ్య కేవలం 32,438మాత్రమే

### ఒక్కో పోస్టుకు సగటున 772మంది అభ్యర్థుల పోటీ

### పదవ తరగతి అర్హత గల పోస్టులకు పోటీ పడుతున్న పిహెచ్‌డి స్కాలర్లు, యూపిఎస్‌సి ఆశావహులు సహా

**గుంతకల్లు రైల్వే, జూన్ 22,ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖలో లీస్ట్ కేటగిరీ అయిన లెవెల్-1 గ్రూప్-డి క్యాడర్‌లో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థుల సంఖ్యను బట్టి చూస్తే పోటీ తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. పదవ తరగతి, ఐటిఐ కనీస విద్యార్హతలు గల గ్రూప్-డి క్యాడర్ నియామకాలకు పిహెచ్‌డి స్కాలర్‌లు, యూపిఎస్‌సి పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న ఆశావాహులైన అభ్యర్థులు సైతం దరఖాస్తులు చేయడం విస్మయాన్ని గురి చేస్తోంది. దేశవ్యాప్తంగా రైల్వే జోన్‌లలో ట్రాక్ మెయింటైనర్(గ్యాంగ్ మెన్),ట్రాక్ మిషన్, ట్రాక్షన్,పిడబ్ల్యూఐ, బ్రిడ్జి,సిఅండ్‌డబ్ల్యూ తదితర విభాగాలలో (గ్రూపు-డి క్యాడర్‌లో) 32,438పోస్టులను భర్తీకై ఆర్‌ఆర్‌బిల ద్వారా గ్రూప్-డి నియామకాలను చేపట్టేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ ఈ ఏడాది జనవరి 22న సెంటలైజ్డ్ ఎంప్లాయిమెంట్ నోటిఫికేషన్ జారీ చేసింది. రైల్వేలో లెవెల్-1కేటగిరి గల ఈ పోస్టులకు కనీస విద్యార్హతగా పదవ తరగతి,ఐటిఐ లేదా ఎన్‌సివిటి జారీ చేసిన జాతీయ అప్రెంటీస్ సర్టిఫికేట్ గల అభ్యర్థులు మాత్రమే అర్హులని రైల్వే శాఖ తన నోటిఫికేషన్(పేరా నెంబర్ 6.0అన్నెగ్జర్-ఎ)లో క్లియర్‌గా పేర్కొంది. అలాగే 6.0(సి) పేరాలో డిప్లొమా,ఇంజనీరింగ్,ఎంబిఎ, ఎంసిఎ,లా వంటి ఉన్నత చదువులు చదువుకున్న విద్యావంతులు సైతం గ్రూప్-డి పోటీలకు భారీగా దరఖాస్తు చేసుకోవడంతో పోటీ తీవ్రంగా నెలకొంది. రైల్వేలో దేశవ్యాప్తంగా మొత్తం ఖాళీల సంఖ్య 32,438ఉండగా, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సంఖ్య మాత్రం 1,08,22,423మంది. ఒక్కో పోస్టుకు 772మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

## చంద్రబాబు అనుభవంతో గాడిలో ఆర్థికవ్యవస్థ: మంత్రి నారాయణ

**నెల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త-వైద్యం:**నెల్లూరు ములుముడి బస్టాండ్ సెంటర్‌లో రూ.15లక్షలతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్లకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శంకుస్థాపన చేశారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి మహిళలు పూల వర్షం, కురిపిస్తూ, బాణ సంచాలు మంగళవాయిద్యాలతో మంత్రికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. తమ ప్రాంతానికి వచ్చిన మంత్రికి మార్వాడి మహిళలు మంగళ హారతులు ఇచ్చారు. అభివృద్ధి ప్రదాతకు జేజే లంటూ నినాదాలు హోరెత్తించారు. అనంతరం వారందరితో కలిసి సీసీ రోడ్డుకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ రోడ్డు శంకుస్థాపనకు వచ్చిన తనకు ఇక్కడి వారి చూపిస్తున్న అభిమానం ఎన్నటికి మరువలేనన్నారు.

pnb Housing Finance Limited
Ghar Ki Baat

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001.
ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com
విజయవాడ బ్రాంచి : #39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయులు జ్యువెలర్స్ పైన, ఎం.జి. రోడ్, విజయవాడ-520010

తేదీనాటికి సవరించిన విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("PNBHFL" గా ఇటుపై రిఫర్ చేయబడును) డిమాండు నోటీసును జారీ చేయబడింది. ఇన్‌స్టాల్‌మెంట్లు/వడ్డీ తిరిగి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం మీ అకౌంట్ నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడిన కారణంగా, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహరుణగ్రహీతలు/హామీదారులందరికీ మా అధీకృత అధికారి ద్వారా సదరు డిమాండు నోటీసు జారీ చేయబడినది. ప్రిన్సిపల్, వడ్డీ వగైరాల యొక్క ఇన్‌స్టాల్‌మెంట్ల చెల్లింపులో మీ ద్వారా విషయాల్లో విఫలమైనారు. రావలసిన బకాయి మొత్తం దిగువ పేర్కొనబడినది. తదుపరి కారణాల వలన మేము భావించునది ఏమనగా, డిమాండు నోటీసు సర్వీసును అతిక్రమించినారు మరియు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద అవసరమైన విధంగా ఈ డిమాండు నోటీసు ప్రచురించబడినది. అప్ టు డేట్ వడ్డీ మరియు ఛార్జీలతోపాటు పైన తెలిపిన మొత్తం ఈ డిమాండు నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా PNBHFLకు చెల్లించవలెనని మీకు ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది, లేనిచో రుణగ్రహీతలు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనం చేసుకొనుటతోపాటు సెక్యూర్డ్ ఆస్తులు అన్నీ లేదా ఏదైనా ఒకటి లేదా అంతకు మించి దానిపై సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) యొక్క ఏర్పాట్లు అన్నీ లేదా ఏదైనా దాని క్రింద PNBHFL ద్వారా అవసరమైన చర్య తీసుకొనబడును. పబ్లిక్ లేదా ప్రైవేటు ట్రీటీ నుండి టెండర్లు, కొటేషన్లు కోరుట ద్వారా బహిరంగ వేలం ద్వారా సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే PNBHFL ద్వారా సంభవించు అన్ని ధరలు, ఛార్జీలు మరియు ఖర్చులతోపాటు రావలసిన మొత్తం బకాయి చెల్లింపు/టెండరు క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లను మీరు గమనించగలరు. పబ్లిక్ లేదా ప్రైవేటు ట్రీటీ నుండి టెండరు, కొటేషన్లను పిలుచుట ద్వారా బహిరంగ వేలం ద్వారా సెక్యూర్డ్ అసెట్ల అమ్మకం కొరకు నోటీసు ప్రచురణ తేదీలోగా PNBHFL ద్వారా సంభవించు ఖర్చులు మరియు ఛార్జీలు, ధరలతోపాటు రావలసిన మొత్తం బకాయిలను టెండరు చేయనిచో ఆటుపై సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి రాబట్టుటకు మీకు అవకాశం లేదు. పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులు ఏదైనా ఇతర విధంగా లేదా అమ్మకం, లీజు ద్వారా గానీ బదిలీ చేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద తదుపరి మీరు నిషేధించబడుదురు.

| రుణ అకౌంట్ నం. | రుణగ్రహీత & సహరుణగ్రహీతలు పేరు/చిరునామా | హామీదారు(లు) పేరు/ చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి(లు) | డిమాండు నోటీసు తేదీ | డిమాండు నోటీస్ తేదీ నాటికి బకాయి మొత్తం |
| --- | --- | --- | --- | --- | --- |
| HOU/VJWD/ 1219/760711 B.O.: విజయవాడ | శ్రీ రమణి శివాజీ S/o రమణి దుర్గారావు, ఇ.నం.24 143, ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన, ఇబ్రహీంపట్నం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521456. శ్రీమతి రమణి రత్నన కుమారి S/o రమణి శివాజీ, ఇ.నం.24 143, ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన, ఇబ్రహీంపట్నం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521456. M/s. R శివాజీ ఉడ్ వర్క్స్ రమణి శివాజీచే యాజమాన్య, ఇ.నం.24 143, ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన, ఇబ్రహీంపట్నం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521456. అందరు అందుబాటులో వద్ద: ఫ్లాట్ నం.FF4, నాల్గవ అంతస్తు, ఇ.నం.21-51, SNK టవర్స్, ఇబ్రహీంపట్నం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521456. | NA | కృష్ణా జిల్లా యొక్క ఇబ్రహీంపట్నం SRO పరిధిలో మరియు ఇబ్రహీంపట్నం మండలం, ఇబ్రహీంపట్నం గ్రామం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న ఇ.నం.21-51 దగ్గర, సర్వే నం.లు 91/2ఎలో అన్ని ఇతర కామన్ సౌకర్యాలు మరియు నీరు డ్రైనేజీ, మెట్లు, మోటార్ వగైరా వంటి అన్ని ఇతర జాయింట్ సౌకర్యాలతోసహా, 100 చ.అ. కార్ పార్కింగ్ ఏరియా, కామన్ ఏరియాతోసహా 1050.0 చ.అ" యొక్క ప్లింత్ ఏరియాతో నాల్గవ అంతస్తుపై ఫ్లాట్ నం.FF4, దేనిలో SNK టవర్స్ పేరిట నిర్మించబడిన అపార్ట్‌మెంట్స్ దానిలో 911.65 చ.గజాలు లేదా 762.257 చ.మీటర్లు యొక్క మొత్తం విస్తీర్ణంలో నిర్మింపబడిన 45.585 చ.గజాలు లేదా 38.110 చ.మీటర్లు యొక్క విస్తీర్ణం యొక్క అవిభాజ్యవాటా. సరిహద్దులచే ఈ విధంగా: "A" షెడ్యూల్ (మొత్తం భూమి సరిహద్దులు అంతా), తూర్పు: పంచాయతీ రోడ్, దక్షిణం: సింగులూరి అరుణాదేవి యొక్క ఆస్తి, పడమర: 40'-0" అడుగుల వెడల్పు రోడ్, LP నం.10/2011లో ఉత్తరం: బాబా ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, "B" షెడ్యూల్-(ఫ్లాట్ సరిహద్దులు) తూర్పు: కారిడార్, దక్షిణం: బహిరంగం, పడమర: బహిరంగం, ఉత్తరం: బహిరంగం. | 09-06-2025 | రూ. 36,06,884.53 (రూపాయలు ముప్పై-ఆరు లక్షల ఆరు వేల ఎనిమిది వందల ఎనభై నాలుగు మరియు యాభై మూడు పైసలు మాత్రమే) 09.06.2025 నాటికి |

ప్రదేశం : విజయవాడ, తేది: 23.06.2025

సం/- అధీకృత అధికారి, (M/s PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

మనిషి తన ధనాన్ని బుర్రగా మార్చుకుంటే దాన్నెవరూ తస్కరించలేరు. జ్ఞానంపై పెట్టిన పెట్టుబడి ఎల్లప్పుడూ మంచి వడ్డీనే ఇస్తుంది.

న-అరిస్టాటిల్

# మాటల్లోనే 'శాంతి'!

శ్వేత సౌధాధినేత ట్రంప్ ఉన్నట్టుండి ఇప్పుడికిప్పుడు నోబెల్ గ్రహీతనైపోవాలను కుంటున్నట్లుంది. ఒక పక్క ఇరాన్ అణ్వస్త్ర కేంద్రాలపై భీకర దాడులు ప్రారంభిస్తూనే శాంతి ప్రవచనాలు పలుకుతూ, శాంతిదూతగా అవార్డులు పొందాలనుకుంటున్నారు. ఒక పక్క అణ్వస్త్ర దాడికి మేం వ్యతిరేకమంటూనే ఇరాన్‌కు ఉన్న మూడే మూడు నంతాజ్, ఇస్ఫహన్, ఫోర్డో అణు కేంద్రాలపైకి అమెరికా దూకుడు ప్రారంభిం చింది. ఎదుటివారితో వైషమ్యాలు లేకుండా దౌత్యనీతితో పరిష్కరించుకొని శాంతి మంత్రం పఠించడం, శాంతి కోసం కృషి చేయడం శాంతికి మార్గ మని అనుకోవడం సహజం. కానీ ప్రత్యర్థి అణ్వస్త్ర కేంద్రాలను నాశనం చేయడం ద్వారా శాంతికి మార్గం ఏర్పడుతుందని నమ్మే 'శాంతిదూత'గా ట్రంప్ మిగిలి పోయారు. ఇలా 'శాంతికి కొత్త నిర్వచనం చెబుతున్నా రన్నమాటేగా! మూడో ప్రపంచ యుద్ధం అనే ప్రస్తావన లేకుండానే అగ్రదేశాలు తమకు నచ్చిన, తాము మెచ్చే దేశాలకు అండదండలుగా ఉంటూ, వారి ప్రత్యర్థులను హతం చేసే పనుల్లో చేయూత నందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సమయంలో మూడో ప్రపంచ యుద్ధం మూకుమ్మడిగా రానక్కర్లేదు. ఆదిలో కొన్ని సమూహాలు తలపడితే , వెను వెంటనే మిగిలిన దేశాలు వారి ఇచ్ఛ మేరకు వచ్చి కలుస్తాయి. ఇదోరకం యుద్ధ తంత్రం.కానీ అమెరికా ఏకపక్షంగా యుద్ధానికి ఉరకలు వేస్తుంది. ఇరాన్‌తో తన చమురు వాణిజ్య బంధాలను నిలబెట్టుకునే రీతిలో చైనా ఆయుధ సంపత్తిని సమకూరుస్తోంది. ప్రాంతీయ ఆధిపత్యాల కోసం ఈ యుద్ధం పర్యవసానం ఊహించడం కష్టమే మరి!. ఇరాన్ లొంగిరాకపోతే నేరుగా యుద్ధమే శరణ్యమని, ఖోమైనీ తల ఎగిరిపోతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిస్తే, అమెరికా జోక్యం చేసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఇరాన్ ప్రతి హెచ్చరికలు చేసుకుం టున్నాయి. తాను యుద్ధానికి తెగబడుతూనే శాంతి నెలకొల్పడం ఇరాన్ చేతిలోనే ఉందని ట్రంప్ ఒకటికి పదిసార్లు వేదికల మీద బహిరంగాంగానే ప్రకటించారు. తాజాగా అమెరికా మాత్రమే చేయగలదన్న సాహసాన్ని ట్రంప్ అమల్లోకి తెచ్చేసారు. బంకర్ బ్లస్టర్ బాంబులతో దాడి మొదలు పెట్టి ఇరాన్‌కు అణ్వాయుధ తయారీకి ఏమాత్రం అవకాశం లేకుండా దెబ్బతీసారు. ఇరాన్‌పై ఇలాంటి హింసాత్మక దాడిని ట్రంప్ చరిత్రాత్మకంగా ప్రకటించుకోవడం విశేషం. విభిన్నమైన పరిస్థితుల మధ్య ట్రంప్ ప్రపంచానికే పెద్దన్న పాత్ర వహించాల్సి ఉండగా, కేవలం ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహుకి మాత్రమే అగ్రజుని పాత్ర పోషించారు. భారత్ పాకిస్థాన్ ల మధ్య కుదిరిన కాల్పుల ఒప్పందానికి తానే మధ్యవర్తినని ప్రకటించుకుని, ఆ మాత్రం దానికే నోబెల్ అవార్డుకు పాకిస్థాన్ నుంచి ప్రతిపాదన చేయించుకో గలిగారు. అదే ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య శాంతి జపమేదీ లేకుండానే భీకర దాడులకు పురికొల్పారు. అణుయుద్ధం రాకూడదంటూనే మరో భిన్నమైన విచిత్రమైన ఆలోచనకు ట్రంప్ శ్రీకారం చుట్టారు. మరోసారి తూచ్.. భారత్ పాక్‌లకు మధ్య కాల్పుల విరమణ తనదేమీ మధ్యవర్తిత్వ పాత్ర ఏమీ లేదంటూనే దానిని పురస్క రించుకునే తనకు నోబెల్ బహుమతి రావాలని కలలు కంటున్నారు. ఇదేమి మాట తడబాటు కాదు. లేనిపోని పెద్దరికాన్ని తెచ్చిపెట్టుకోవడం. ఇదే సందర్భంగా నెటిజెన్‌లు ట్రంప్‌కు తలంటే పనిలో పడ్డారు. భారత్ -పాక్ మధ్యవర్తిత్వం అంటూ ఇక చెప్పుకునే పరిస్థితి లేక భారత్ ప్రధాని హెచ్చరికతో 'యూ టర్న్'కు దిగిన ట్రంప్‌కు ఈ క్రెడిట్ పోయినట్లే. ఇక ఇరాన్ ఇజ్రాయెల్ లలో ఓ వర్గాన్ని బెదిరించి లొంగదీసుకోవాలన్న ట్రంప్ పాచిక పారలేదు. పైగా తొందరపాటు నిర్ణయంతో ఇరాన్‌పై దాడులకు దిగినందున ఈ యుద్ధాన్ని కూడా తన శాంతి సందేశాల ఖాతాలో వేసుకోవడం కుదిరే పనికాదు. ఇలాంటి నిర్ణయం తీసుకోవడమూ, లేని విషయాలను, విజయాలకు తనకు అపాదించుకుని గర్వించడమంటే – అవేమీ నోబెల్ బహుమతికి ప్రాతిపదికలు కాదు. అందుకేనేమో! ఈ ప్రతిష్ఠాత్మక బహుమతి తనకు రాసిపెట్టి లేదేమోనని నిర్వేదం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. పైగా దశాబ్దాలుగా యుద్ధరంగంలో తలపడుతున్న కాంగో, రువాండాల మధ్య శాంతిని నెలకొల్పేందుకు యత్నిస్తు న్నట్లు చెప్పుకున్నారు. సెర్బియా, కొసావో మధ్య ఘర్షణలకు చరమ గీతం పాడేసానని, ఈజిప్టు, ఇథియో పియాల మధ్య శాంతి కొనసాగుతోందని ఐనా,నోబెల్ తన శాంతి ప్రయత్నాన్ని గుర్తిస్తుందో లేదోనన్న ఆవేదన వ్యక్తం చేశారు. ట్రంప్ తన రాజనీతిజ్ఞతలో, వ్యూహాత్మక ముందుచూపులో వ్యవహరించి భారత్‌లో దౌత్యపర చర్చలు జరిపారని రెండు అణ్వస్త్ర దేశాల మధ్య ఘర్షణ తీవ్రరూపం దాల్చకుండా చూపిన శాంతిప్రియుడు ఐనందున నోబెల్ పురస్కారం ఇవ్వాలని పాకిస్థాన్ ప్రతి పాదించింది. ట్రంప్‌లోని ఆకాంక్షలను నెరవేర్చేందుకు మునీర్ నడుం కట్టినందునే మునీర్‌ను ట్రంప్ ప్రశం సలతో ముంచెత్తారు. పాకిస్థాన్ ప్రతిపాదన దురదృష్టక రమని, ఐరాసలో పాక్ రాయబారిగా పనిచేసిన మలీ హాలోది విమర్శించారు. ఇదెంతో దయనీయమైన ప్రతి పాదన అని పాకిస్థాన్ జర్నలిస్టు జాహిద్ హుస్సేన్ గొంతెత్తారు. ప్రపంచ శాంతికి కృషి చేసే వారికిచ్చే నోబెల్ శాంతి బహుమతిని ట్రంప్ కివ్వాలని ప్రతిపాదిం చడంలో పాక్ వివేకమేమిటో తేటతెల్లమౌతోంది!.

సజ్జనుడు కిందపడ్డప్పటికీ బంతిలా మళ్లీ పైకి లేస్తాడు. మూర్ఖుడు కిందపడితే మట్టి ముద్దలా లేవలేక అణగిపోతాడు.



వివేకానందుడు

ఆత్మవిశ్వాసంతో కృషి చేసే మనిషి అందుకోలేని శిఖరాలు లేవు.



ఆస్కార్‌వైల్డ్

# ప్రజావాక్కు



### ఉచిత పథకాల కంటే ఉపాధి మేలు

ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని రాజకీయ పార్టీలవారు లబ్ధి కోసం ప్రజలను మభ్యపెట్టి ఉచిత పథకాలను ప్రవేశపెట్టే పద్ధతి ని అవలంబిస్తున్నారు. దీనివలన ప్రజలు ఈ ఉచిత పథ కాలకు ఆకర్షితులై తమజీవనస్థితులకు దూరమైపోతున్నా రు. అలాగే ఈ పథకాల వలన ప్రభుత్వం మేలు జరగడ మే తప్ప ప్రజలకు ఎటువంటి ప్రయోజనం చేకూరడం లేదు. కావున ఈ ఉచిత పథకాలకు స్వస్తి చెప్పి ప్రజలకు ఉపయోగపడే పరిశ్రమ ఏర్పాటుచేసి, ఉపాధి అవకాశాలు వచ్చేటట్లుగా చేయడం, అలాగే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం వంటివి కల్పిస్తే ప్రజలు పురోగ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయి. ఈ విషయాలపై ప్రభుత్వాలు పునరాలోచన చేస్తే బాగుంటుంది.

- కె. అన్నారావు, రాజాం, విజయనగరం

### యోగాసనాలు ఆరోగ్యానికి మంచివి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోవిశాఖపట్నంలో కొన్నిలక్షల మంది తో శ్వేతవస్త్రాలు ధరించి పరిశుభ్రంగా కనిపిస్తూ దగదగా మెరిసిపోతూ కొన్నియోగాసనాలు భారతదేశ ప్రధాన మంత్రితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ప్రజలను భారతదేశ సనాతన సంప్రదాయాల పట్ల అంతరించిపోతున్న ఆచా రాలుపట్ల సద్భావం కలిగేలా ఒక ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజుల్లో ప్రజలందరూ ఎన్ని ఉచితపథకాలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ, జబ్బులకోసం, వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసండబ్బులు సంపాదించడానికి ఆరా టపడుతున్నారు. ఇలాంటి ఈనేపథ్యంలో ఒకరితో ఒకరు పోటీ పడుతూ విపరీతమైన ఒత్తిడికి గురి అవుతున్నారు.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### యుద్ధాలు ఆగిపోవా?

ఆధిపత్యమే ఆయువుగా సాగుతున్న పోరాటం ప్రపంచ వ్యాప్తంగా కనిపిస్తుంది. అదే ఈ శత సంవత్సరాలలోని విషాదం చూడండి ఆసియా కేంద్రంగానే ఈ పోరాటం సాగుతుంది. ఎందుకు సహజ వనరుల మీద ఆధిపత్యం కోసం చమురు నిక్షేపాలుకోసం చిన్న దేశాలు తమ అస్తిత్వాన్ని కాపాడుకోకూడదు మరొక వైపు ఉక్రెయిన్ లాంటి దేశాలు గత సంవత్సర కాలంగా లేదా అంతకు మించి యుద్ధంలో సర్వస్వం కోల్పోయాయి.

- భారత అవినాష్, జనగామ

### స్థానికులకే ఉద్యోగావకాశాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి బలం చేకూర్చే మార్గాల్లో ప్రధానమైనది పారిశ్రామికరంగం.పెట్టుబడులు ఆకర్షించేందుకు అనువైన వాతావరణం కల్పించడంలో పారిశ్రామిక సదస్సులు కీలక పాత్ర పోషిస్తాయి. ఇటీవలి కాలంలో కొన్ని రాష్ట్రాలు నిర్వహించిన "ఇన్వెస్టర్స్ సమ్మిట్"లు గణనీయమైన ఫలితాలు ఇచ్చిన ఉదాహరణలు మనకు కనిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి తగిన సదుపాయాలు అందుబాటులో లేవని పలుమార్లు పరిశ్రమలు సూచిస్తున్నాయి. ఈ పరిస్థితిని మార్చాలంటే అత్యవసరంగా మౌలికసదుపాయాలను అభివృద్ధి చేయాలి. రోడ్లు, విద్యుత్, నీరు, పారిశ్రామిక పార్కులు వంటి అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి. అంతర్జాతీయ స్థాయి మల్టీనేషనల్ కంపెనీలు పరిశ్రమలు స్థాపించేందుకు ఉత్సాహం చూపేలా పన్నురాయితీలు,భూముల కేటాయింపు, శిక్షణా కార్యక్రమాల్లాంటి ప్రోత్సాహక పథకాలు ప్రవేశపెట్టాలి. కనీసం 70 శాతం ద్యోగాలు స్థానికులకే కల్పించాల్సిందే. దీనిపై ఒక స్పష్టమైన పారిశ్రామిక విధానం రూపొందించాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### సంతోషం సగంబలం

మనం ఎల్లప్పుడూ సంతోషంగా ఉండడానికి ప్రయత్నించాలి. సంతోషం సగంబలం అంటారు.ఉమ్మడి కుటుంబాలకు మద్దతు పలకాలి. కష్టాలు కలకాలం ఉండవని గ్రహించాలి. ఆర్థిక, ఇతర సమస్యలతో మనిషి కుదేలవుతాడు. దాంతో ఆనందం ఆవిరవతుందంటే అతిశయోక్తికాదు. ఏదిఏమైనా చిరునవ్వుకు, ఉద్యానవనానికి మనం దూరం కాకూడదు. వ్యసనాలకు స్వస్తి పలుకుతూ సమయానికి తింటూ జీవితంలో కొన్ని నియమాలు తు.చ తప్పకుండాపాటించాలి. ఎనిమిది గంటల నిద్ర అరగంట నడక,పావుగంట వ్యాయామం,పదినిమిషాలుయోగా, ధాన్యం, ఐదు నిమిషాలు నవ్వడం ఇవి అనారోగ్యాన్ని తరిమేస్తాయి.

- ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### అభివృద్ధికి దూరం చేయడం తగదు

రాష్ట్రంలో ఏప్రభుత్వం అధికారంలోఉన్నా ప్రజలందరిని సమా నంగా చూడమని రాష్ట్రమంత్రులు,ఎమ్మెల్యేలు, గ్రామపంచా యతీ అధికారులను హెచ్చరించాలి. పక్షపాత ధోరణితో గ్రామా ల్లో రాజకీయ కక్ష్యలు, కార్పణ్యాలు ఎక్కువవుతున్నాయి. మనుషులంటే సరేసరి. ఆ రాజకీయ కక్ష్యలు, కార్పణ్యాలు గత ప్రభుత్వం నాటిన చెట్లు, మొక్కలపై కూడా చూపిస్తున్నారు.

-పద్మపుత్ర మల్లికార్జున్, గద్వాల్ జిల్లా

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జి-7 సమ్మిట్‌లో భారత్ పాల్గొనటం అవసరమా?

**అసలు భారత్‌ను కెనడా ప్రభుత్వం ఆహ్వానిస్తుందా లేదా అన్న మీమాసం సమ్మిట్ ప్రారంభం కాకమునుపు జరిగినా ఎట్టకేలకు చివరి నిముషంలో ప్రధా నిని సమావేశానికి స్వాగతించటం జరిగింది. కెనడా కొత్త ప్రధానిని కలవటం ఒక్కటే మంచి పరిణామం అనుకోవాలి. అంతేకానీ ఖలిస్థాన్ ఉగ్రవాదం భారత్‌కు వ్యతిరేకంగాకెనడా దేశంలో ప్రభుత్వ తోడ్పాటుతో జరుగుతున్నప్పుడు కనీసం ప్రధాని మోడీ ఇలాంటి ఉద్యమాలను సమర్థించకూడదని కెనడా ప్రభుత్వం దృష్టికి తెచ్చినా ఎలాంటి చర్యలు తలపెట్టకపోవడంతో భారత్ దేశానికి ఈ సమ్మిట్‌లో పాల్గొనటం వల్ల ఒరిగిందేమీటన్న ప్రశ్న ఉత్పన్నం కాకమానదు. ఇలాంటి పరిస్థితులలో భారతదేశం జి-7 సమ్మిట్స్‌లో ముందు ముందు పాల్గొనే విషయాన్ని కూడా సమీక్షించుకొని సరైన నిర్ణయం తీసుకోక తప్పదేమో.**



రావులపాటి సీతారాంరావు

ప్రధానమంత్రి మోడీ దాదాపు 11000 కిలో మీటర్లు ప్రయాణం చేసి జి-7 సమ్మిట్ కెనాడా దేశంలోని కానన్‌స్కిలో పాల్గొన్నారు. ఈ సమ్మి ట్ ఫలితాలు మాత్రం నిరాశాజనకం గా ఉన్నాయి. అంతర్జాతీయ సమావే శాలు కొన్ని దేశాలు గ్రూప్‌లుగా ఏర్ప డి గత కాలంలో జరుపుకున్నప్పుడు ఫలితాలు, ఆ సమావేశాల్లో పాల్గొన్న దేశాలకు సంతృప్తిని కలిగించేవి. గ్లోబల్ పరిధిలో కూడా లాభాలు సమకూర్చేవి. చాలా సంవత్సరాల క్రిందట ఇండియా సారథ్యంలో అలీన దేశాల సమావేశాలు దేశాల మధ్య సంఘర్షణలను, చిన్నచిన్న విభేదాలనూ సరిదిద్దే ప్రయ త్నంలో చాలా వరకు మంచి ఫలితాలనే దేశాలకు లాభా లను చేకూర్చే విధంగా పొందటం చరిత్ర గమనంలో రికార్డు అయ్యే ఉంది. కోల్డ్‌వార్ రోజుల్లో కూడా అమెరికా, రష్యా ల్లాంటి అగ్రదేశాల మధ్య రాజుకున్న నిప్పురవ్వలపై నీళ్లు జల్లి ఎంతో కొంత ఉపశమనానికి ఈ సమావేశాలు తోడ్పడేవి. ప్రస్తుతం యు.యన్.ఓ కానీ, యు.యన్. సెక్యూరిటీ కౌన్సిల్ గాని మొక్కుబడిగా దేశాల మధ్య ఏర్ప డుతున్న విభేదాలను తొలగించటంలో ప్రయత్నాలు జరుపు తున్నప్పటికిని ఫలితాలు మాత్రం శూన్యంగా మిగిలిపోవటం గమనార్హం. ఇదంతా ప్రస్తుతం ఎందుకు చర్చించుకోవాల్సి వస్తున్నదంటే ఆర్భాటంగా జరిగిన కెనడాలోని మొన్నటి జి-7 సమ్మిట్ చేసిందేమీ లేదు అని చెప్పటానికే.ఈ మధ్య కాలంలో రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, ఇండియా,పాకిస్థాన్‌ల మధ్య పహల్గాం నేపథ్యంలో జరిగిన సంఘర్షణలూ, ఇజ్రా యెల్, ఇరాన్‌ల మధ్య జరుగుతున్న ప్రపంచ యుద్ధాన్ని తలపించేటట్లు ఉన్న నిత్య సంఘర్షణల వైనం, పర్యావ లోకనం చేసుకుంటున్నప్పుడు మరో ప్రపంచయుద్ధానికీ, ఈ సంఘర్షణలు దారితీస్తున్నాయా అన్న అనుమానానికి తావి స్తున్నాయి. జి-7 గ్రూప్‌లో కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యు.కెతోపాటు అమెరికా దేశాలు ఉన్నాయి. ఇది ఒక విధంగా రాజకీయ, ఆర్థిక విధానాల సమీక్షకూ, సర్దు బాట్లకు ఏర్పాటయిన సమ్మిట్. యూరోపియన్ యూనియన్ కూడా ఈ సమావేశాలకు, ఇండియాతోపాటు ప్రత్యేక




ఆహ్వానం మేరకు హాజరు అవుతుండటం విశేషం. కెనడా, ఇండియాల మధ్య నిజ్జార్ కేసు విషయంలో తలెత్తిన విభే దాలు, ప్రధాని మోడీ ప్రత్యేకంగా కెనడా కొత్త ప్రధాని మార్క్‌కార్నీని కలిసి చర్చించటానికి తోడ్పడ్డాయి. ఇండియా, కెనడా హైకమిషనర్లను మళ్లీ నెలకొల్పటానికి ఈ సమావేశం ఉపయోగపడింది. కానీ కెనడా ప్రభుత్వం ఖలిస్థాన్ ఉద్య మకారులు, భారతదేశానికి వ్యతిరేకంగా చేస్తున్న విద్రోహ చర్యలు అణచివేసే విషయంలో ఎలాంటి చొరవ చూపక పోవడం ఒక రకంగా అసంతృప్తిని మనదేశానికి కలిగించిన వాస్తవాన్ని కప్పిపుచ్చలేం. గ్లోబల్ ట్రేడ్‌ను అతలాకుతలం చేస్తున్న ట్రంప్ ప్రభుత్వం టారిఫ్ విధానాలను ఈ సమ్మిట్ సరిచేయలేకపోయింది. డోనాల్డ్ ట్రంప్, రష్యా, చైనాల విష యంలో దౌత్యపరంగా అవలంబిస్తున్న ద్వంద్వ వైఖరితో పాటు ఉక్రెయిన్ గనులను ఆక్రమించుకొనే ఎత్తుగడలను ఎత్తిచూపలేకపోయింది. చైనా అవకాశవాదాన్ని, పాకిస్థాన్‌ను ఏకపక్షంగా సమర్థించే వైఖరి విషయంలో కూడా ఎలాంటి చర్య కానీ, రిజల్యూషన్ ద్వారా తప్పు పట్టటం కానీ జి-7 సమ్మిట్ చేయలేకపోయింది. అంతెందుకు అమెరికా అధ్య క్షుడు ట్రంప్ మధ్యలోనే సమావేశాన్ని వదిలి వెళ్లటం కానీ, ఏకగ్రీవ తీర్మానాన్ని త్రోసి పుచ్చి సంతకం చేయకుండా నిష్క్రమించటాన్ని ఈ సమ్మిట్‌లో పాల్గొన్న అగ్రదేశాలు ఆపలేకపోయాయి. పేరుకు అగ్రరాజ్యాల సమ్మిట్ కానీ నిష్క్రియాపర్వానికి మాత్రమే మరొకసారి ఈ సమావేశం తెరతీసినట్లయింది. తూతూ మంత్రంగా ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, క్రిటికల్ మినరల్ సప్లయి చైన్స్, వైల్డ్‌ఫైర్ ప్రివెన్షన్, ట్రాన్స్‌నేషనల్ రిప్రెషన్ లాంటి విషయాల్లోనే, జాయింట్ స్టేట్‌మెంట్ లేకుండా చైర్స్ సమ్మ రీ పేరుతో ఒక ప్రకటన మాత్రమే ఈ సమ్మిట్ వెలువరిం చింది. అంతెందుకు టెర్రరిజం విషయంలో కూడా భారత్ ఆశించినట్లు బహిరంగ సమర్థన చేయలేకపోయింది.ఇలాంటి నేపథ్యంలో భారత్ ఈ సమ్మిట్‌లో మెంబర్ కాకపోయినా, ఆహ్వానించారని పాల్గొనటం, సమంజసమా అన్న చర్చ కూడా మొదలైంది. అసలు భారత్‌ను కెనడా ప్రభుత్వం ఆహ్వానిస్తుందా లేదా అన్న మీమాసం సమ్మిట్ ప్రారంభం కాకమునుపు జరిగినా ఎట్టకేలకు చివరి నిముషంలో ప్రధా నిని సమావేశానికి స్వాగతించటం జరిగింది. కెనడా కొత్త ప్రధానిని కలవటం ఒక్కటే మంచి పరిణామం అనుకోవాలి. అంతేకానీ ఖలిస్థాన్ ఉగ్రవాదం భారత్‌కు వ్యతిరేకంగాకెనడా దేశంలో ప్రభుత్వ తోడ్పాటుతో జరుగుతున్నప్పుడు కనీసం ప్రధాని మోడీ ఇలాంటి ఉద్యమాలను సమర్థించకూడదని కెనడా ప్రభుత్వం దృష్టికి తెచ్చినా ఎలాంటి చర్యలు తల పెట్టకపోవడంతో భారత్ దేశానికి ఈ సమ్మిట్‌లో పాల్గొ నటం వల్ల ఒరిగిందేమీటన్న ప్రశ్న ఉత్పన్నం కాకమానదు. ఇలాంటి పరిస్థితులలో భారతదేశం జి-7 సమ్మిట్స్‌లో ముందు ముందు పాల్గొనే విషయాన్ని కూడా సమీక్షించు కొని సరైన నిర్ణయం తీసుకోక తప్పదేమో.! ●

# కృత్రిమ మేధతో ప్రయోజనమా!సమస్యలా?

మేకిరి దామోదర్

మనిషి బుద్ధిజీవి,సృజన కారుడు కూడా. మనిషిలోని సుగుణాల్ని యంత్రానికి ఆపాదిస్తే.. యంత్రానికి వేగం ఎక్కువ, ఖచ్చితత్వమూ ఎక్కువే. అలా పరిమితంగా అయినా సరే, తెలివితేటలు జోడిస్తే? ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ ఆలోచన ఇలా వచ్చింది. తనకు ఎదురైన అనుభ వాలు, తనకున్న జ్ఞాపకాల ఆధారంగా మనిషి నిర్ణయాలు తీసుకుం టాడు. కానీ యంత్రానికి అనుభవాలు జ్ఞాపకాలు ఉండవు. 'డాటాయే సర్వస్వం'. ఎంత డాటా ఇవ్వగలిగితే, అంత ఖచ్చితత్వం సాధ్యం. అందులోనూ 'డీప్ లెర్నింగ్' టెక్నాల జీతో యంత్రాల విశ్లేషణ సామర్థ్యం బాగా పెరిగి పోయింది. నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్.. ఏ భాషనైనా చదివి అర్థం చేసుకునే శక్తినీ, ఏ గొంతు నైనా విని విష యాన్ని ఆకళింపు చేసుకోగలిగే నైపుణ్యాన్ని ప్రసాదించింది. కంప్యూటర్ విజన్ కు తోడు ఇంకో అడుగు ముందుకేసి ఏఐకి సహాయంగా కొత్తకొత్త టూల్స్ తయారు చేసుకుంది. ఇంకేముంది సాంకే తికత చేయలేని అద్భుతమంటూ ఉంటుందా!.ఇలా నేడు కృత్రిమ మేధ (ఏఐ) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భాగస్వా మ్యం ఎంతగానో పెరిగిపోతోంది!. ప్రస్తుతం ప్రపంచానికి ప్రయోజనమనీ కొందరు,ఇంకొందరు ప్రమాదమనీ భయపె డుతున్నారు. కృత్రిమ మేధ(ఏఐ) కొత్త అవకాశాలకుదారులు చూపుతున్న సాంకేతిక పరిజ్ఞా నం. ఇది ఇప్పటికే పలు సంస్థ లకు సులువుగా పనిచేసి పెడుతూ, చాలామంది ఉద్యోగాల కు ఎసరు పెడుతుందని పలువురు గ్రాడ్యుయేట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏఐ తమ ఉద్యోగ అవకాశాలను దెబ్బ తీస్తుందని, 70 శాతం మంది తమ అభిప్రాయాన్ని తెలి పారు. సీఎఫ్ఏ ఇన్స్టి ట్యూట్ నిర్వహించిన శాంపిల్ సర్వేలో ఈ విషయం తేలిం ది. అలాగే మరికొందరు ఈ ఏఐ విష యంలో సానుకూల అభిప్రాయాన్ని వెల్లడించారు. ఏఐలేదా ఆటోమేషన్ టూల్స్ లో నైపుణ్యం పొందడం ద్వారా తమ కెరీర్ అవకాశాలు మెరుగుపడటానికి దోహదం చేస్తుందని మరికొందరు అంటున్నారు. సీఎఫ్ఏ అనేది ప్రపంచ పెట్టుబడి నిప్పుల సంఘం. ఇది ఇటీవలే గ్లోబల్ గ్రాడ్యుయేట్ అవుట్ సర్వే 2025 విడుదల చేసింది. తొమ్మిదివేల మందికి పైగా తాజా గ్రాడ్యుయేట్ల నుంచి అభిప్రాయాలు సేకరించింది. ఈ నివేదిక ప్రకారం.. ప్రపంచ సగటుతో పోలిస్తే భారత గ్రాడ్యుయేట్లలో ఏఐ ఆటోమేషన్ టూల్స్ భయం ఎక్కువగా కనబడుతుంది. ఇవి తాము కోరుకున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను చాలా దెబ్బతీసే అవకాశం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 50శాతం మందికి పైగా తాము ఏఐను



ప్రభావితంగా ఉపయోగించగలమని విశ్వాసాన్ని వెల్లడించా రు. సంబంధిత సాఫ్ట్‌స్కిల్స్‌ను కలిగి ఉండటమే కాకుండా ఏఐ నైపుణ్యాలు కలిగి ఉంటే ఉద్యోగ మార్కెట్లో మంచి అవకాశాలు లభిస్తాయని 56శాతం మంది విశ్వసిస్తున్నారు. ఏఐ కెరీర్‌లో స్థిరమైన వృద్ధి,ఆసక్తికరంగా స్థిరమైన ఎదు గుదల కనిపిస్తున్నది. గత ఏడాది ఇది 59 శాతం నుంచి ఈఏడాది 63శాతానికి పెరగటం గమనార్హం. "ఈ తరానికి ఏఐ ఇకపై కేవలం ఒక ఆప్షన్ కాదు. వృత్తిపరంగా ఎదుగు దలకు, సంబంధిత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి దాని ప్రాముఖ్యతపై వారు అవగాహన కలిగి ఉన్నారు' అని భారత్ సీఎఫ్ఏ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సీనియర్ కంట్రీ హెడ్ అరాటి పోర్వాల్ అభిప్రాయపడ్డారు. గ్రాడ్యుయేట్లలో కెరీర్ ప్రాధాన్యతలకు సంబంధించి వరు సగా మూడేళ్లు ఆర్థిక రంగమే అగ్రస్థానంలో ఉన్నది. ఈ రంగంపై 38శాతం మంది చాలా విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ జాబితా లో తర్వాతి స్థానాల్లో ఐటి 32 శాతం, విద్య 21శాతం వంటి రంగాలు ఉన్నాయి. 'కాలంతో పాటు ఆర్థిక రంగం అభివృద్ధి చెందుతోంది. ఈ కొత్త వెర్షన్‌లో, జనరేటివ్ ఏఐ బ్లాక్ చైన్ మొదలైన సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయో గించి టెక్‌ఎనేబుల్డ్ ఫైనాన్స్‌పై దృష్టి కేంద్రీ కరించబడింది. ఈ అభివృద్ధి చెందుతున్న రంగానికి విద్యార్థులు సంబంధిత శిక్షణను పొందటం తప్పనిసరి అని డివై పాటిల్ యూనివ ర్సిటీ ప్రొఫెసర్ చెప్పారు. 'గ్రాడ్యుయేషన్ పూర్తయినవెంటనే ఉద్యోగం కావాలి' కానీ తమ గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన వెంటనే తాము ఉద్యోగాన్ని కోల్పోతున్నట్లు 40 శాతం మంది గ్రాడ్యుయేట్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ వంటి సర్టిఫికేషన్లు కెరియర్ వృద్ధికి దోహదం చేస్తాయని 68శాతంమంది విశ్వ సించారు. సర్టిఫికేషన్ నేరుగా తమ ఉపాధి పొందే సామ ర్థ్యాన్ని ఆదాయాలను మెరుగుపరచాయని నివేదిక వివరిం చింది. ఏఐ అనేది కొంతమందికి ఆందోళనను, మరి కొంత మందికి కొత్త ఆశను కలిగిస్తున్నది. అయితే, ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని మనం వినియోగించుకునే విధానాన్ని బట్టిదాని ఫలితాలు ఆధారపడి ఉంటాయని నిపుణులు మేధావులు చెప్తున్నారు. ఏఐ రాకతో పలు టెక్ కంపెనీలు తమ సంస్థ ల్లో ఉద్యోగులను తొలగిస్తున్నాయనీ, రాబోయే కాలంలో దాని ప్రభావం మరింత ఎక్కువగా ఉండే అవకాశంఉన్నదని ఇప్పటికే పలు నివేదికలు హెచ్చరిస్తున్నాయి. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలనీ, ఏఐ విప రీత వినియోగాన్ని నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.అందుకే కొన్ని పరిమితులూ అవసరం. అలా అని ప్రయోజనం,ఇబ్బందులూ రెండింటిని ఎదుర్కోవాల్సి వస్తోంది. కొన్నిసార్లు మేధోపరమైన సమస్యలు ఎదురు కావచ్చు, చట్టపరమైన తలనొప్పులు వచ్చినప్పుడు ఎవరిని బాధితుల్ని చేయాలనేది జవాబు లేని ప్రశ్న. ఈ కృత్రిమ మేధ అనే కాదు, ఏ పెనుమార్పు ఒంటరిగా రాదు. వస్తూ వస్తూ తన వెంట వివాదాలనూ, ప్రయోజనాలను మోసుకొ స్తుంది. కొంత కాలానికి గొడవలు సద్దుమణుగుతాయి. మార్పు స్థిరపడిపోతుంది. ఏఐకి, కృత్రిమ మేధకు ఈ సూత్రమే వర్తిస్తోంది. ఏది ఏమైనా ఒక్కటి మాత్రం నిజం. మనిషిని మింగే శక్తి ఏ సాంకేతికతకూ లేదు. మనిషే కోరి కోరి ఆ టెక్నాలజీ నోట్లో తలపెడితే తప్పించి! ●

# ఒబిసిల పోరుగర్జనతో జంకుతున్న పార్టీలు!

డాక్టర్ సంగని మల్లేశ్వర్

స్వపరిపాలన అంటే ఒక ఆధిపత్య వర్గంపోయి ఇంకో ఆధిపత్య వర్గం రావడం కాదు, రాష్ట్రం వస్తే సామా జిక న్యాయం జరుగుతుందని నమ్మి బలంగా కొట్లాడిన బడుగులకు రిజర్వేషన్లు లేని కారణంగా ఫలాలు అందలే దని, బిసిల రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించా లని ఢిల్లీ కేంద్రంగా బిసి సంఘాల జాతీయ నేతల ఆధ్వ ర్యంలో ఒబిసిల పోరుగర్జన దేశంలోని అన్ని పార్టీలను అప్రమత్తం చేసిందనే భావించాలి. దాని ఫలితంగా దశాబ్ద కాలంగా జాప్యం చేస్తూ కులగణనపై ఊసెత్తని కేంద్ర ప్రభు త్వం దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేయా లనీ బిజెపి ప్రభుత్వం నిర్ణయించడం కనువిప్పు కల్పించిం దనే అభిప్రాయం అందరిలో నెలకొంది. ఎన్నికల ముందు జాతీయ కాంగ్రెస్‌నేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చినట్టుగానే తెలంగాణలో రేవంత్ సీఎంగా కులగణన చేసి, విద్య, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు అమలు కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపి తన ఔదార్యాన్ని చాటారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో రేవంత్ నిర్విరామంగా కృషి చేస్తూ రాష్ట్రంలో అన్ని కులాలు, భిన్న వర్గాల వారికీ సైతం సమన్యాయం జరిగేలా సామాజిక తెలంగాణగా తీర్చి దిద్దే ప్రయత్నం నిర్విరామంగా కొనసాగుతున్నది. రెండవ దఫా మంత్రివర్గ విస్తరణలో ఓసీల ఊసెత్తకుండా ఎస్సి, బీసీలకు ఇవ్వడం శుభసూచకం. ఇప్పటికే కాంగ్రెస్ అధినేత రాహుల్ ఒబిసిలను పీసీసీ అధ్యక్షులుగా నియమించి తన నిబద్ధతను చాటుకున్నారు. కులగణన జరిగితే ఏమివస్తది అన్న వ్యతిరేకులకు ప్రభుత్వ పరంగానే కాకుండా పార్టీ పరంగా కూడా కులగణనతో ఆయా వర్గాలకు రాజకీయంగా ప్రాధాన్యత పెరుగుతుందన్న నానుడి మంత్రివర్గ విస్తరణతో రూఢి అయింది. రోజూ ప్రెస్‌క్లబ్ లో మేధోవేదికల్లో బిసి బహుజన కులాల గురించి మాట్లాడే వాళ్లంతా ఆయా పార్టీల్లో సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన దాఖలాలు ఎక్కడ కన్పించలేదంటే అతిశయోక్తి కాదు. సమాజంలో 50 శాతం పైగా ఉన్న బిసిలకు ఎప్పుడు అన్యాయం జరిగింది. పార్టీని అధికారంలోకి తేవడానికి దోహదపడ్డ బిసిలకు తెలం గాణాలో కులగణన చేసి కాంగ్రెస్ రోల్‌మోడల్‌గా నిలిచింది. గరీబీ అటావో అన్న ఇందిరా నినాదంతో బిసి,ఎస్సి,ఎస్టీ, మైనార్టీ వర్గాలకోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది. నాడు దళితుల జీవితాల్లో మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఏలా జ్యోతులు వెలిగిం చారో, బిసిలకోసం మహాత్మా జ్యోతిరావు పూలే ఎలా వెలు గులు తెచ్చారో నేడు రాహుల్ తీసుకున్న కులగణన ద్వారా బడుగుల జీవితాల్లో కాంతిరేఖ అవుతుందనడంలో ఎలాంటి అనుమానం లేదు. ఇప్పటివరకు దైవాంశ సంభూతులమన్న ట్లు కొంత మంది మాత్రమే పాలించేవారు. అటువంటిది ఇంట గెలిచి రచ్చ గెలవాలని నిన్న జరిగిన మంత్రి వర్గ విస్తరణ ఫలితం చెరగని ముద్రవేసింది. దేశంలో కులగణన రోల్ మోడల్‌గా నిలిచినందున కులగణనకు జై కొట్టిన




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇక్కడ పార్టీ అధ్యక్షున్ని బిసిని నియమించే ప్రయత్నం ముమ్మరం చేసింది. జంతర్ మంతర్ వేదికగా బీసీ సంఘాల మహా ధర్నాకు వచ్చినఆద రణ చూసి, స్థానిక సంస్థల రిజర్వేషన్లు తగ్గించినప్పుడు నోరుమెదపని కెసిఆర్ తనయ భవిష్యత్ అంతా ఒబిసిలదే అంటూ సామాజిక న్యాయం నినాదం అందుకున్నది.జాగృతి అధినేత్రి 42శాతం రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తామని, మరోమారు నయవంచన చేసే ప్రయత్నం జరుగుతుంది. ఎందుకంటే తమ్మినేని వీరభద్రం గతంలో బిసి సబ్‌ప్లాన్ ఉద్యమాన్ని తీవ్రతరం చేసి అటకెక్కించిన సంగతి మరచి పోలేము కదా? ఉత్తరప్రదేశ్‌లో యాదవేతర, జాతవేతర బహుజన కులాలతో సామాజిక సమీకరణ చేసిన బిజెపి నాయకత్వం, మోడీ,అమిత్ షా ద్వయం ఇక్కడ మాత్రం వెనుకడుగువేస్తే భవిష్యత్ క్షమించదు. కానీ, దేశంలో బలీయమైన శక్తిగా ఎదిగేందుకు కులగణన తొలిమెట్టు అయ్యింది. మేము సగం మాకు సగం అన్న నినాదంతో సామాజిక తెలంగాణ దిశగా అడుగులు వేస్తుంది. కుల గణనకు కట్టుబడి ఉన్నామని రాష్ట్రవ్యాప్తంగా గణాంకాలు తీసి,శాసనసభలో విద్య, ఉద్యోగ రిజర్వేషన్లపై తీర్మానం చేసి చేతులు దులుపుకోలేదు. మొన్న జరిగిన ఐదు ఎమ్మె ల్సీలలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ పార్టీ అదే పట్టుదల,అదే సంకల్పంతో మంత్రి వర్గ విస్తరణ లో సామాజిక న్యాయం పాటించి సునామీ సృష్టించింది. పార్లమెంట్లో చట్టబద్ధత సాకుతో స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు తేలకముందు ఎన్నికలకు వెళ్ళితే కాంగ్రెస్ అభా సుపాలు అయ్యే ప్రమాదం ఉంది. అయితే స్థానిక సంస్థల్లో ఆయా రాష్ట్రాలకు పెంచడం, తగ్గించడం భారత రాజ్యాంగం వెసులుబాటు కల్పించింది. ఇక్కడ ఏమి తేడా వచ్చినా డేగ కళ్లతో ఎదురుచూస్తున్న ప్రత్యర్థులు బలపడే ప్రమాదం లేక పోలేదు. రిజర్వేషన్లు లేకపోవడం వల్ల రాష్ట్రంలో 119 సీట్లలో అధికార, ప్రతిపక్ష పార్టీలలో ఉన్న బీసీ అభ్యర్థులు 19 మంది మాత్రమే. 10శాతం కూడా లేని సామాజిక వర్గం ధనబలంతో బిసిలను విడదీసి 69 సీట్లలో ఆధిపత్యా న్ని కొనసాగించారు. కులగణన ఫలితం రాహుల్ కమిట్మెం ట్ అనే భావం అందరిలో నెలకొంది. మేము ఏమైనా తక్కువ తిన్నామా అంటూ బిజెపి కులగణన గెజిట్ విడు దల చేసి కార్యాచరణ ప్రారంభించింది. అన్ని పార్టీలకు మనుగడ ఉండాలంటే ప్రజా ప్రాతినిధ్య ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా ఆయా సామాజిక వర్గాలకు దామాషా ప్రకారం చట్ట సభల్లో ప్రాతినిధ్యం కల్పించి, పార్టీ సంస్థాగత పదవుల్లో, నామినేటేడ్ పదవుల్లో 42శాతం అమలు చేయాలి. రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులను దక్కించుకోవడానికి ఒబిసి సంఘాల ఢిల్లీ మహాధర్నాలో సీఎం రేవంత్ సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొని వారి చిత్తశుద్ధిని చాటారు. నాడు బిసి సంఘాలు మహాధర్నాకు రావాలని కోరినా స్పందించని బిజెపి, బీఆర్ఎస్ నష్ట నివారణ చర్యలు చేపట్టింది. కల్వకుంట్ల కవిత రైల్ రోకో పిలుపు కూడా అందులో భాగమే. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి 2000 మంది ఒబిసి ప్రతినిధులు రిజర్వే షన్ల అమలు చేయాలనీ తీర్మానం చేయడంతో భయపడి కులగణనకు సానుకూల ప్రకటన చేసిందనేది నిర్వివాదాం శం. అయితే కులగణనతో పాటు అన్ని రంగాల్లో మన వాటా మనకు దక్కినప్పుడే సామాజిక న్యాయం దక్కిందని భావించాలి. విద్య ఉద్యోగ రిజర్వేషన్స్ అమలు కావాలంటే ఒబిసిలు ఏకతాటిపై రావాల్సిన అవసరం ఉంది. ●

## మహిళల ఆర్థిక ప్రగతికి చేయూత అభినందనీయం: ఎమ్మెల్యే నసీర్

గుంటూరు తూర్పు, జూన్ 22 (ప్రభాతవార్త) : మహిళల ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించడం అభినందనీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు.



గుంటూరులోని కాపు కళ్యాణ మండపంలో ఆదివారం టీడీపీ సీనియర్ నాయకులు, రిటైర్డ్ ఎస్సై బట్టా ప్రసాద్ యావ్, కోటేశ్వరమ్మ, దంపతుల ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వయంవృద్ధి సాధించేందుకు కూటమి ప్రభుత్వం అనేక ఉపాధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడును ఆదర్శంగా తీసుకుని బట్టా ప్రసాద్, కోటేశ్వరమ్మ దంపతులు 35మందికి కుట్టుమిషన్లు అందించడం గొప్ప విషయమన్నారు. కుట్టుమిషన్లు అందుకున్న మహిళలు వీటిని సద్వినియోగం చేసుకుని కుటుంబానికి వెన్నుదన్నుగా నిలవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ ఇప్పటికే 80శాతం అమలు చేశామని చెప్పారు. మహిళల అభ్యున్నతికి, ఆర్థిక ప్రగతికి బాటలు పరిచింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబునాయుడు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి వారి జీవనోపాధుల మెరుగుదలకు బీజం వేశారని తెలిపారు. కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, తాళ్ళ వెంకటేష్‌యాదవ్, జాగర్లమూడి శ్రీనివాస్, ఇర్రి సాయి, బట్టా కోటేశ్వరమ్మ, అల్లం బాజీ, జ్యోతుల జస్వంత్, బట్టా రాజా, జడ సురేష్, మాదాసు శేఖర్, ఐలా శ్రీనివాస్, కొలగాని సుబ్బారావు, గాలి సతీష్, కందుకూరి వెంకట్, కురాకుల ప్రభాకర్, కోటా పిచ్చిరెడ్డి, వంగర ఏడుకొండలు, షేక్ రియాజ్, సయ్యద్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతి వార్త



www.vaartha.com

## నాద బిందువులు... రెండవ భాగం గ్రంథావిష్కరణ మహోత్సవం

గుంటూరు కల్చరల్, జూన్ 22, ప్రభాతవార్త : స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్ ఆధ్వర్యంలో శ్రీత్యాగరాజ కళావేదికగా నాద బిందువులు రెండో భాగం గ్రంధావిష్కరణ సభ జరిగింది. సభాధ్యక్షులుగా నాట్య కళారత్న బ్రహ్మశ్రీ డాక్టర్ కాజా సుబ్రహ్మణ్యం, గ్రంధావిష్కరణ కర్తగా కేంద్ర సంగీత నాటక అకాడమీ, సభ్యులు అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి, గ్రంధకర్త, వేమూరి రామలక్ష్మి, శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం సలహాదారులు నేతి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. తొలుత కాజా సుబ్రహ్మణ్యం శిష్యురాలు షన్విక గణపతి కౌతం, రామకోదండరామ కూచిపూడి నృత్యం ప్రదర్శించింది. అతిథులు నాద బిందువులు రెండో భాగంలోని అనేక విశేషాలను వివరించారు. కార్యక్రమంలో భూసురపల్లి వెంకటేశ్వర్లు, నాట్యాచార్య బాలు, పెద్ది సాంబశివరావు, మోదుగుల రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సింగయ్య మరణంపై ఎల్లో మీడియా క్షుద్ర రాజకీయాలు: అంబటి రాంబాబు

గుంటూరు తూర్పు, జూన్ 22 (ప్రభాతవార్త) : రెంటపాళ్ళలో జగన్ పర్యటనకు లభించిన ప్రజాదరణను ఓర్వలేక కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడాడరు.



గుంటూరు క్యాంపు కార్యాలయంలో ఆదివారం మీడియా తో మాట్లాడుతూ వైఎస్ జగన్ సత్తెనపల్లి పర్యటనలో దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో సింగయ్య అనే అభిమాని చనిపోతే ఆ మరణంపై ఏ మాత్రం మానవత్వం లేకుండా ఎల్లో మీడియా క్షుద్రరాతలతో వైఎస్ఆర్‌సీపీపై విషయం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కిమ్స్ శిఖర హాస్పటల్లో ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా అవ్విగో్ర ఇవిస్ కన్సోల్ (బోస్టన్ సైంటిఫిక్) ఏర్పాటు

గుంటూరు క్రైమ్, జూన్ 22, ప్రభాతవార్త : కిమ్స్ శిఖర హాస్పటల్లో బోస్టన్ సైంటిఫిక్ సంస్థ రూపొందించిన అధునాతన అవ్విగో+ ఇవిస్ కన్సోల్‌ను ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి



సారిగా ఏర్పాటుచేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ సాంకేతిక పరికరం అంతర్గత రక్తనాళాల చిత్రీకరణ (ఇంట్రావాస్క్యులర్ ఇమేజింగ్) మరియు ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ రంగాల్లో ఒక కీలక అంశాలను ఈ సాంకేతికను ఉపయోగించి తెలుసుకోవచ్చు. ఈ వ్యవస్థను కిమ్స్ శిఖర హాస్పటల్లో సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ మరియు కార్డియాక్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ పర్వతనేని నాగశ్రీ హరిత, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ ఆకుల శివప్రసాద్ ల ఆధ్వర్యంలో కిమ్స్ శిఖర హాస్పటల్లో అత్యాధునిక హృద్రోగ చికిత్స సేవలందించడంలో ముందడుగు పడింది. ఆంధ్రప్రదేశ్‌లో హృద్రోగ చికిత్స విధానాన్ని సమూలంగా మార్చుతున్నాం అని డాక్టర్ నాగశ్రీ హరిత తెలిపారు.

## అవోపా ఉచిత వైద్య శిబిరం

గుంటూరు విద్య, జూన్ 22, ప్రభాతవార్త : స్థానిక అరండల్‌పేటలోని అవోప కార్యాలయంలో అవోప అధ్యక్షులు కెవి బ్రహ్మం అధ్యక్షతన ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కె.వి.బ్రహ్మ మాట్లాడుతూ అవోప సామాజిక సేవలో భాగంగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో 260మంది



పేషంట్లకు వివిధ రకాల వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. షుగర్ వైద్యులు రామ్‌కుమార్ ,ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ భవనాసి కాశీ విశ్వనాథం సూచనలు, సలహాలు ఇచ్చారు. డాక్టర్ కనిగలు ్ల రామలిం గేశ్వరరావు, డాక్టర్ దేవరశెట్టి అమర్, డాక్టర్ కొత్తమాసు ప్రణీత్‌కుమార్, డాక్టర్ దేవరశెట్టి పద్మజ పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రాధా కృష్ణయ్య, ట్రెజరర్ మహంకాళీ శ్రీనివాస రావు, అమరా రమేష్, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియకు ఎదురుచూపులు

గుంటూరు విద్య, జూన్ 22, ప్రభాతవార్త : ఆర్థిక సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నప్పటికీ ఎస్సీ కార్పొరేషన్ రుణాల



ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియను ప్రభుత్వం ఇంకా ప్రారంభించలేదని వేలాదిమంది షెడ్యూల్ కులాల అభ్యర్థులు ఎదురుచూస్తున్నారని త్వరితగతిన ప్రక్రియను ప్రారంభించాలని స్వరాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. దరఖాస్తును ఆన్‌లైన్‌లో ఉంచారని, దరఖాస్తులు దాఖలు చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారని పేర్కొన్నారు.




















వ్యవసాయ మార్కెట్ కమిటీ, గుంటూరు

eNAM
NATIONAL AGRICULTURE MARKET

జాతీయ వ్యవసాయ మార్కెట్ (ఈ-నామ్)

- ఈ-నామ్ ప్రాజెక్టు వివిధ వ్యవసాయ మార్కెట్‌లను ఆన్-లైన్ ద్వారా అనుసంధానం చేయు ప్రణాళిక, ఇందులో ప్రస్తుత మార్కెట్‌లు మరియు ఇతర రాష్ట్ర మార్కెట్‌లను అనుసంధానం చేయు ఒక ఏకీకృత ఎలక్ట్రానిక్ వేదిక.
- ఈ-నామ్ వివిధ మార్కెట్‌లను ఆన్-లైన్ లో అనుసంధానిస్తుంది. తద్వారా ఇతర రాష్ట్రాల వర్తకులు కూడా స్థానిక వాణిజ్యంలో పాల్గొనేందుకు వీలు కల్పిస్తుంది.

ఈ-నామ్ యొక్క ముఖ్య ఉద్దేశాలు

- క్రమబద్ధీకరించబడిన మార్కెట్లలో పారదర్శక అమ్మకపు లావాదేవీలు మరియు ధర కనుగొనడం కొరకు ఏర్పడిన వేదిక.
- వర్తకులు కొనుగోలుదారులు మరియు రాష్ట్ర అధికారుల ద్వారా ఉదార లైసెన్సింగ్
- వాస్తవ సమయంలో ధర కనుగొనడం.
- మధ్య వర్తులను తగ్గించుట
- ఒక వర్తకునికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మార్కెట్లలో చెల్లుబాటయ్యే ఒకే లైసెన్సు. దేశ వ్యాప్తంగా వర్తకులు వేలంలో పాల్గొనేందుకు వీలు కల్పించుట.
- ప్రతి మార్కెట్లోనూ వ్యవసాయ ఉత్పాదన యొక్క నాణ్యతా పరిమితులు ప్రామాణీకరణానికి మౌలిక సదుపాయం కల్పించుట

రైతులకు కలిగే ప్రయోజనాలు

- వర్తకంలో మరింత పారదర్శకత.
- నాణ్యతా ప్రమాణాల ఆధారంగా ఉత్పత్తులకు మంచి ధరను నిర్ణయించడం.
- రైతు ఉత్పత్తులను అమ్ముకోవడానికి మరిన్ని మార్కెట్లు అందుబాటులోకి రావడం.
- ఇతర మార్కెట్ యార్డులలో జరుగుతున్న వర్తకపు లావాదేవీలు మరియు ధరల ప్రత్యక్షంగా తెలుసుకోగలగటం
- తద్వారా తన ఉత్పత్తులకు మార్కెట్లలో పలికే సరైన ధరను తెలుసుకోవడం సరైన ధర పరిపూర్ణత.
- వర్తకుని ద్వారా రావలసిన చెల్లింపులు నేరుగా బ్యాంకు ద్వారా పొందడం మరియు చెల్లింపులు హామీ.
- రైతు ఆర్థిక పరిస్థితి మెరుగుపడడం

## వాహనాల తనిఖీ



నరసరావుపేట క్రైం, జూన్ 22 ప్రభాతవార్త : నకరికల్లులో వాహనాల తనిఖీలను ఎస్.ఐ. సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. పోలీస్‌శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కారంపూడి రోడ్డులో వాహనాల తనిఖీని నిర్వహించారు. వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు లేని 12 వాహనాలపై అపరాధ రుసుం విధించారు. రోడ్డు ప్రమాదాలు నిత్యం జరుగుతున్నా వాహనదారులు హెల్మెట్ వాడటం లేదన్నారు. అధిక సంఖ్యలో మృత్యువాత పడుతున్నవారిలో హెల్మెట్ వాడకపోవడమే కారణంగా కనిపిస్తుందన్నారు. రోడ్డు నిబంధనలను పాటించాలని ఎస్.ఐ. సురేష్ కోరారు.


















## శ్రీరామకృష్ణ ఓరియంటల్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమావేశం



నరసరావుపేట, జూన్ 22 ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీరామకృష్ణ ఓరియంటల్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. జులై 13వతేదీన వజ్రోత్సవాలను నిర్వహిస్తామని పూర్వ విద్యార్థులు తెలియజేశారు. పాఠశాల స్థాపించి 64 సంవత్సరాలు దాటిందన్నారు. పూర్వ విద్యార్థి బి.సత్యనారాయణసింగ్ సమావేశానికి అధ్యక్షత వహించారు. పట్టాభిరామస్వామి దేవాలయంలోని వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో డైమండ్ జూబ్లీ ఉత్సవాలు జరుగుతాయన్నారు. పాఠశాల వ్యవస్థాపకులు రామకృష్ణచార్యులు శతజయంతి వేడుకలు కూడా ఇదే కార్యక్రమంలో జరుగుతాయన్నారు. పల్నాడు జిల్లాలో ఉన్నటువంటి ఏకైక సంస్కృత పాఠశాల ప్రతిష్ఠ పెంచే విధంగా ఈ కార్యక్రమాలు ఉంటాయని వారు తెలియజేశారు. హెచ్ఎం వై.త్యాగరాజు, డాక్టర్ రొంపిచర్ల ఆంజనేయులు, డాక్టర్ వేదాంతం సత్యశ్రీనివాస అయ్యంగార్, వి.వి.అంజనీకుమార్, యేలూరి ప్రసాద్, గట్టా శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, శివమోహన్, మురళీ, సురేఖ, యాసీన్ పాల్గొన్నారు.

## వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం ఆధ్వర్యంలో యోగాసనాలు




నరసరావుపేట, జూన్ 22 ప్రభాతవార్త : వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం తరపున ఆదివారం యోగాసనాల ప్రదర్శన చేశారు. కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావులు యోగాసనాలు ప్రదర్శించిన వారికి జ్ఞాపికలను, ప్రశంసాపత్రాలను అందజేశారు. అదే విధంగా ప్యారడైజ్ ఫంక్షన్‌హాల్లో ఉదయం 5 గంటల నుండి 6.15 నిమిషాల వరకు యోగా శిక్షణ వెంకటేశ్వర యోగి గురూజీ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రవచనం జరిగాయన్నారు. లిటిల్ జెమ్స్ స్కూల్‌లో యోగా క్లాసులు నిర్వహించామన్నారు. చెన్నుపాటి ఇండో అమెరికన్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు యోగా భంగిమలు, మానసిక ప్రశాంతత అంశాలను వివరించామని యోగాచార్యులు జెల్లి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండి కోటిరెడ్డి, రావూరి సాంబశివరావు, నాగమల్లేశ్వరి, చౌడేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన, స్వర్ణాంధ్ర విజయోత్సవ సభ - ప్రజల ఆశీర్వాద సభ : ప్రత్తిపాటి



చిలకలూరిపేట, జూన్22, ప్రభాతవార్త: అమరావతిలో నేడు జరగనున్న సుపరిపాలన, స్వర్ణాంధ్ర విజయోత్సవ సభను ప్రజలు విజయవంతం చేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమం రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చిందని అన్నారు. గిన్నీస్ రికార్డులతో పాటు పలు ప్రపంచ రికార్డులు సాధించిన యోగాంధ్ర భారీ విజయానికి ప్రజలే కారణమని ప్రత్తిపాటి తెలిపారు అటువంటి ప్రజలఆకాంక్షలకు అనుగుణంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ ఏడాదిపాలన సందర్భం, ప్రతి ఒక్కరూ సంతోషించాల్సిన విషయమేనని అన్నారు. రాజధానిలో జరిగే సుపరిపాలన సభ ప్రజల ఆశీర్వాద సభ అని, ఓటు అనే ఆయుధంతో రాక్షసపాలననుంచి రాష్ట్రాన్ని కాపాడిన ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు తెలపాలని ప్రత్తిపాటి కోరారు. యోగాంధ్ర సభకు వచ్చిన ప్రజానీకాన్ని చూసి, స్వార్థం, కుట్ర, కుతంత్రాలతో ప్రజా ప్రభుత్వాన్ని అస్థిర పరచాలి అనుకునేవారు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని అన్నారు. ప్రజల ప్రాణాలను పూచిక పుల్లలాగ చూస్తున్నవారు నిజస్వరూపాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. కళ్లల్లో కపట ప్రేమ చూపుతూ కడుపులో కత్తులు పెట్టుకొని తమ మధ్య తిరిగే కల్తీ నాయకుల వేషాలు ఇప్పటికైన ప్రజలు గమనించాలని అన్నారు. పరామర్శలపేరుతో స్వంత కార్యకర్తలను బలిపెట్టటానికి సిద్ధమైనవారు ఎంతకైనా తెగిస్తారని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. ఆనాడు బాబాయి హత్య, నేడు అమాయకుల జీవితాలు, ఎవరైనా సరే వారి వికృత రాజకీయ క్రీడలో పావులేనని అన్నారు. అలాంటి వారి దుష్టరాజకీయాలు ప్రజల శాంతిభద్రతలు, రాష్ట్ర క్షేమానికి ప్రాధాన్యమిచ్చే చంద్రబాబు పాలనలో సారం అని ప్రత్తిపాటి వివరించారు.

## కళానిలయం వ్యవస్థాపకులు ప్రగడ రాజమోహన్ సంస్మరణ సభ



చిలకలూరిపేట, జూన22, ప్రభాతవార్త: కళారంగానికి కళానిలయం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రగడ రాజమోహన్ అందించిన సేవలు ఎనలేనివని, 40 సంవత్సరాలు ఎకదాటిగా జాతీయస్థాయిలో కళానిలయం పేరుతో జానపద, సంగీత, భరతనాట్య, కూచిపూడి కళారూపాల ప్రదర్శలను నిర్వహించిన ఘనత ఆయనకే దక్కుతుందని నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం అన్నారు. యునెస్కో పురస్కారం పొందిన ఆయనకు చిలకలూరిపేటలోని కళాసంస్థల ప్రతినిధులు, కళాకారులు, కళాపోషకులు, కళాభిమానులు ఆదివారం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో జరిగిన సంస్మరణ సభలో నివాళులు అర్పించారు. ఈసభకు టెలికం మాజీ జెఈఓ, కళాశారుడు ఎవి శివయ్య అధ్యక్షత వహించారు. ఈ సభలో నాయుడు శివకుమార్, రత్నబాబు, అనంతశేఖర్, మామిడి నెహ్రు, డాక్టర్ గట్టు రంగారావు, షేక్ సలీం, పేలూరి రామారావు, చిట్టిబాబు, పేరుబోయిన వెంకటేశ్వర్లు, మేకపోతుల వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, మూసాబోయిన వెంకటేశ్వర్లు పాల్గొని నివాళులు అర్పించారు.

## తల్లికి వందనం పథకంలో భూసమస్యలు పరిష్కరించుకోవాలి

చిలకలూరిపేట, జూన్22, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న తల్లికి వందనం పథకంలో ప్రస్తుతం కొన్ని భూ సంబంధిత సమస్యలు తలెత్తినట్లు తహసిల్దార్ షేక్ మహ్మద్ హుస్సేన్ తెలిపారు.



మండలంలోని రీ సర్వేపూర్తయిన రెవెన్యూ గ్రామాలలో జాయింట్ ల్యాండ్ పొజిషన్ మ్యాప్ (యల్‌పియం) కలిగిన లబ్దిదారుల భూములకు సంబంధించి విస్తీర్ణం అధికంగా నమోదు కావడం వలన పథకం ప్రయోజనాల పంపిణీలో అనర్హులుగా చూపిస్తున్నట్లు గుర్తించామన్నారు. జాయింట్ యల్‌పియం కలిగిన రైతులు తమ పేరున ఉన్న భూమిని తప్పనిసరిగా సింగిల్ యల్‌పియం గా మార్చుకోవలసి ఉంటుందని వివరించారు. దీనివలన భూమి వివరాలు ఖచ్చితంగా నమోదు అవుతాయని తెలిపారు. తద్వారా తల్లికి వందనం పథకంలో న్యాయమైన విధంగా లబ్ది అందించగలమని తెలిపారు. ఈ సబ్‌డివిజన్ ప్రక్రియను పూర్తిచేసుకోవడానికి ఈ నెల 30 వ తేదివరకు అవకాశం ఉందని అయన చెప్పారు. ఈ గడువులోపు సబ్‌డివిజన్ చేయించుకోని రైతులు, తల్లికి వందనం నిధులు పొందటంలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్తితి ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇప్పటికే గ్రామాల వారిగా గ్రామ రెవెన్యూ అధికారులు బాధిత రైతులను సమాచారం అందచేస్తున్నారని తెలిపారు. సంబంధిత పట్టాదారులు తహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని తహసిల్దార్ కోరారు.

## వాసవి ఫ్యామిలిస్ క్లబ్ అధ్యక్షురాలు దామిశెట్టి హేమలత ఆకస్మిక మరణం



చిలకలూరిపేట, జూన్22, ప్రభాతవార్త: పట్టణంలో వాసవిఫ్యామిలిస్ క్లబ్ పేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న క్లబ్ అధ్యక్షురాల దామిశెట్టి హేమలత (54) శనివారం రాత్రి ఆకస్మికంగా మృతిచెందారు. హేమలత వాసవిక్లబ్, ఆర్యవైశ్యసంఘం చేపట్టినటువంటి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంఘీక, సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు విశేష సేవలు అందించారు. ఆమె మృతిపట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవి ఫ్యామిలిస్ క్లబ్ నాయకులు, వాసవిక్లబ్ నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు.

## స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఉచిత యోగా ప్రారంభం

మాచర్ల, జూన్ 22 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలోని స్వామి వివేకానంద ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సేవాశ్రమంలో ఉచిత యోగా కార్యక్రమాన్ని మరలా ప్రారంభించినట్లు ట్రస్టు ఫౌండర్, ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతి థులుగా పట్టణ ప్రథమ పౌరుడు మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ షేక్ మదార్‌సాహెబ్ హాజరై యోగా తరగతులను ప్రారంభించారు. ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాలతో సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయన్నారు. రికార్డులు సాధించారన్నారు. మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఉచిత యోగా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో యోగ శిక్షణ ఇచ్చామని గోవిందరెడ్డి తెలిపారు. రిటైర్డు ప్రధానోపాధ్యా యులు ముత్యాల పాపిరెడ్డి, అందుగుల చంద్రయ్య, పోలిశెట్టి పిచ్చయ్య, షేక్ చినలాలూసాహెబ్, ఆర్టీసీ ఉద్యోగి శ్రీనివాసరావు, సైదమ్మ, రుక్మిణి, ఇరువంటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## నేడు చిలుమూరు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం

కొల్లూరు, జూన్ 22 (ప్రభాతవార్త) : మండల పరిధిలోని చిలుమూరు సబ్ స్టేషన్‌లో గల ఫవర్ ట్రాన్స్ఫార్మర్ మారుస్తున్నందున విద్యుత్ అంతరాయం కలుగుతుందని మండల విద్యుత్‌శాఖ అధికారి కె.సుధాకర్‌బాబు ఆదివారం తెలియజేశారు. చిలుమూరు, ఈపూరు, కొత్త చిలుమూరు, అనంతవరం, ఈపూరు లంక, చిలుమూరు లంక, చింతలంక, పెదలంక, సుగ్గునలంక, కాపుల వారిపాలెం, గ్రామాలకు ఉదయం 8గంటల నుండి 5 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు

## నాదెండ్ల మండలంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేసే గ్రామాలు

నాదెండ్ల, జూన్22, ప్రభాతవార్త: నాదెండ్ల మండలంలో జొన్నలగడ్డ 132-3 33 కెవి సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా సోమవారం ఆ సబ్‌స్టేషన్ పరిధిలోని సాతులూరు, చందవరం, దొండపాడు, పొనుగుబాడు, డైరీ ఇండస్ట్రీస్ మరియు సాతులూరు పరిధిలోని ఇండస్ట్రీస్ పరిసర ప్రాంతాలలో ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం 1 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ ఆదివారం తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## మాదాసు వెంకటేశ్వర్లు ట్రస్టు సేవలు అభినందనీయం: యాగంటి మల్లికార్జునరావు
### కంచరగుంటలో దిగ్విజయంగా ఉచిత మెగా వైద్యశిబిరం

మాచర్ల, జూన్ 22 ప్రభాతవార్త: శ్రీమాదాసు వెంకటేశ్వర్లు ట్రస్టు, ఐసీఎంఎస్ సంయుక్త ఆధ్వర్యంలో దుర్గి మండలం కంచరగుంట గ్రామంలో మెగా ఉచిత వైద్యశిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డు ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు ప్రారంభించారు. పేద ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్న ట్రస్టు నిర్వాహకులను అభినందించారు గ్రామంలో రైతుల కోసం పొలాలకు వెళ్లే డొంకరోడ్లు, ఊర్లో తాగునీటి సమస్య తీర్చాలని గ్రామ ప్రజలకు ఉపయోగపడే పనులు మరెన్నో చేయాలని యాగంటి కోరారు. బీపీ, థైరాయిడ్, కామెర్లు, విషజ్వరాలు, గుండె, నరాలకు సంబంధించి సుమారు 500 మందికిపైగా రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గాలి శ్రీను, మునుగోటి రామలక్ష్మయ్య, నర్రా సుబ్బారావు, ప్రసాద్, గాజుల అంజి, తిక్కా కొండలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల బదిలీలపై హర్షం

నరసరావుపేట టౌన్, జూన్ 22 ప్రభాతవార్త : ఉద్యోగుల బదిలీలకు సంబంధించి పారదర్శకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమం పట్ల ఏపిజిఇఏ పల్నాడు జిల్లా అధ్యక్షులు స్వర్ణ చిన్నరామిరెడ్డి ఆదివారం తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు నిర్వహించిన బదిలీల్లో పూర్తి స్థాయిలో రీ టెన్షన్ వర్తింపజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పల్నాడు జిల్లాలో దాదాపు సుమారు 29 మందికి బదిలీల నుండి మినహా యింపు వచ్చింద న్నారు.



































## ఐటిఐ కళాశాలలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

తెనాలి, జూన్ 21 (ప్రభాతవార్త) : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కళాశాలల్లో రెండో విడత ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైనది పట్టణంలోని జగ్గడిగుంటపాలెం ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ చిన వెంకటేశ్వర్లు ఆదివారం తలిపారు. జులై 15లోపు వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకుని అదే రోజు సాయంత్రం 5గంటల లోపు తెనాలి, గుంటూరు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ధృవపత్రాల పరిశీలన చేయించుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే జులై 20న 250ప్రభుత్వ సీట్లకు 23, 25 తేదీల్లో 1070ప్రైవేట్ సీట్లకు కౌన్సిలింగ్ జరుగుతుందని ఆయనత పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నేడు నీటిసరఫరాకు తాత్కాలిక అంతరాయం

తెనాలి, జూన్ 22 (ప్రభాతవార్త) : పట్టణానికి త్రాగునీరు అందించే ప్రధానమైన ఈస్ట్ కెనాల్‌పై దుగ్గిరాల వద్ద మద్రాసు గేటు షట్టర్లు మరమ్మత్తులకు గురైనందున సోమవారం పట్టణ పరిధిలోని పినపాడు ట్యాంక్, గాంధీ పార్క్, కొత్త ట్యాంక్, చినరావూరు ట్యాంక్, వుడా కాలనీ ట్యాంక్ పరిధిలో నేడు నీటి సరఫరాకు తాత్కాలిక అంతరాయం కలగనున్నదని తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం నుండి నీటి సరఫరా యధావిధిగా ప్రారంభమవుతుందని వారు తెలిపారు.

## నగరపాలక సంస్థకు చెందిన సమస్యల గురించి ఫిర్యాదులు స్వీకరిస్తాం

విజయవాడ కార్పొరేషన్,జూన్ 23,ప్రభాతవార్త: విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన సమస్యల పరిష్కారానికి గాను ప్రజలు తమ దగ్గర లోని కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదు ల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాలలో కూడ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఫిర్యాదలను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయాలతో పాటు ప్రధాన కార్యాలయంలో కూడ అందుబాటులో ఉంటారని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## నేరాలకు పాల్పడకుండా సత్రవర్తనతో మెలగాలి

విజయవాడ క్రైం,జూన్ 22,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో,సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొనరాదని పోలీసు అధికారులు రౌడీషీటర్లకు హితవు పలికారు. ఎన్ టి ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు ఆదేశాల మేరకు కమీషనరేట్ పరిధి లోని అన్ని పోలీస్ స్టేషన్‌లు,టాస్క్‌ఫోర్స్ కార్యాలయాల్లో ఆయా పోలీసు అధికారులు వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీస్ స్టేషన్ల పరిధి లోని రౌడీషీటర్లు,లా అండ్ ఆర్డర్,క్రైం సస్పెక్ట్‌లకు,చెడు నడత కల్గిన వ్యక్తులకు వివిధ సమయాల్లో కౌన్సిలింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గంజాయి,ఇతర మత్తు పదార్థాల వినియోగం,అక్రమ రవాణా చేయకుండా సత్ప్రవర్తనతో మంచి మార్గంలో నడవాలని ప్రతి ఒక్కరూ చెడు వ్యసనాలను దూరం చేసుకొని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీసు నిఘాను ఏర్పాటు చేయడం జరుగుందని ఎక్కడైనా ఎవరైనా గొడవలు,ఇతర నేరాల్లో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## తెలుగు ఫిలిం ఛాంబర్ మాజీ కార్యదర్శి మృతి

విజయవాడ, జూన్ 22, ప్రభాతవార్త : తెలుగు ఫిలిం ఛాంబర్ మాజీ కార్యదర్శి, ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ శక్తి పిక్చర్స్ అధినేత ముత్యాల రమేష్ మృతి చెందారు. ఛాంబర్ మాజీ కార్యదర్శి పార్థివ దేహాన్ని ఆదివారం విజయవాడ గాంధీనగర్‌లోని ఫిలిం చాంబర్‌కు తీసుకువచ్చారు. ఆయన పార్థివ దేహాన్ని పలువురు సినీ ప్రముఖులు సందర్శించి, నివాళు లర్పించారు. నిర్మాతలు ఆదిత్య రామ్, సి కళ్యాణ్'లు విచ్చేసి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి, ఆ క్రమంలో వారు మాట్లాడుతూ ఆయన తెలుగు ఫిలిం చాంబర్‌కు ఎనలేని సేవలు అందించారని, సీనియర్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్‌గా డిస్ట్రిబ్యూటర్లకు తన సహాయ సహకారాలు అందిస్తూ తలలో నాలికలా ఉండేవారన్నారు. ఆయన డిస్ట్రిబ్యూటర్ రంగం నుండి 2006, 2017 సంవత్సరాలలో తెలుగు ఫిలిం ఛాంబర్‌కు కార్యదర్శిగా వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రస్తుత ఫిలిం చాంబర్ కార్యదర్శి కాకుమాను ప్రసాద్, సహ కార్యదర్శి మోడల్ ఫిలింస్ శివ, కుమార్, రామా టాకీస్ సాయి, ఎస్

## సాయికృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్లో గుండె సంబంధిత వైద్యసేవలు ప్రారంభం

సత్తెనపల్లి, జూన్ 22 ప్రభాతవార్త : సత్తెనపల్లి పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో ఉన్న సాయికృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్లో గుండె సంబంధిత వైద్యసేవలు ప్రారంభం అయినట్లు హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ సింగరాజు సాయికృష్ణ ఆదివారం తెలియజేశారు. ప్రముఖ గుండె వైద్యనిపుణులు డాక్టర్ ఆకుల శివప్రసాద్ ఆధ్వర్యంలో గుండె వ్యాధులకు సంబంధించి ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సత్తెనపల్లి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆకుల శివప్రసాద్‌కు హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ సింగరాజు సాయికృష్ణ పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానం పలికారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

పొన్నూరు, జూన్ 22,ప్రభాతవార్త: మండల పరిధి చింతలపూడి ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ స్వగృహంలో ఆదివారం చేబ్రోలు మండలం లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ కార్పోరేట్ వైద్యం చేయించుకోలేని పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో



దోహదపడుతుందన్నారు. వైద్యం చేయించుకునేందుకు ఎలాంటి కార్డులు లేనటువంటి వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. చేబ్రోలు మండల పరిధి వడ్లమూడి గ్రామానికి చెందిన షేక్ కరీమున్నీసాకు రూ.50,524, సుద్దపల్లి గ్రామానికి చెందిన తాడిబోయిన అయ్యన్నకు రూ.14వేలు, వేజండ్ల గ్రామానికి చెందిన బద్దల మంగమ్మకు రూ.41,084, చేబ్రోలు గ్రామానికి చెందిన పలువురికి వేల్పూరి వెంకటమహాలక్ష్మికి రూ.35వేలు, యన్నం చౌదరికి రూ.50,700లు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు టిడిపి అధ్యక్షుడు మైలా వెంకటరామరాజు, మండల ప్రధానకార్యదర్శి అనంత లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త నా కుటుంబసభ్యుడే ఏ కష్టమొచ్చినా కొండంత అండగా నిలబడతా

**గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు**

గురజాల, జూన్ 22 ప్రభాతవార్తః టీడీపీని నమ్మి, పార్టీ జెండా మోసి, భలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్త నా కుటుంబసభ్యుడేనని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గురజాల పట్టణ, మండల పరిధిలో ఆదివారం ఆయన పర్యటించారు. కుటుంబసభ్యులను కోల్పోయిన, అనారోగ్య సమస్యలతో బాధపడు తున్న వారిని పరామర్శించి పార్టీ





కేడర్‌లో కొండంత ధైర్యం నింపారు. అడుగడుగునా పార్టీ నేతల భుజం తడుతూ ప్రతి కష్టంలోనూ తాను తోడుంటా, అధైర్య పడొద్దంటూ భరోసా నింపారు. ఏ కష్టమొచ్చినా కొండంత అండగా నిలబడతానంటూ హామీనిచ్చారు. ప్రతి కార్యకర్త తాను టీడీపీ కార్యకర్త అంటూ సగర్వంగా చెప్పుకునేలా చేస్తానన్నారు. పట్టణంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ గడిపూడి చెన్నయ్య నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇటీవల యూరప్ దేశంలో మరణించిన పట్టణంలోని వీరభద్రస్వామి ఆలయం వద్ద గల నల్లా నవీన్ కుటుంబాన్ని పరామర్శించారు. నవీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటీవల మరణించిన జుజూరి మౌలాలి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే మండలంలోని పులిపాడు గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన టీడీపీ కార్యకర్త ఓర్సు సాంబశివరావు కుటుంబాన్ని పరామర్శించారు. సాంబశివరావు టీడీపీ సభ్యత్వం తీసుకోవడంతో అతనికి పార్టీ నుంచి ఇన్సూరెన్స్ రూపేణా వచ్చిన రూ. 5 లక్షల నగదును కుటుంబసభ్యులకు అందించారు. ఇదే గ్రామానికి చెందిన వేద పండితుడు పిన్నెల్లి దుర్గా ప్రసాద్ శర్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా అతని నివాసానికి వెళ్లి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఇలా కార్యకర్తలను కలుసుకుంటూ వారిలో ధైర్యం నింపారు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ కుడికాలువ ఛైర్మన్ పులుకూరి కాంతారావు, టీడీపీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, పదో వార్డు కౌన్సిలర్ నేలవల్లి బొల్లయ్య, శరమాల హనుమంతురావు, నవులూరి శ్రీరామ్మూర్తి, పోటు నాగేశ్వర రావు, జనసేన నేత కటకం అంకారావు తదితరులు పాల్గొన్నారు.

## ఫిక్కి ఆధ్వర్యంలో బి2బి సమావేశాలు

విజయవాడ, జూన్ 22, ప్రభాతవార్త : యుఎఈలోని షార్జా ప్రభుత్వ షార్జా ఎయిర్‌పోర్ట్ ఇంటర్నేషనల్ ఫ్రీ జోన్ సహకారంతో ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ విజయవాడలో యుఎఇ ద్వారా అంతర్జాతీయ మార్కెట్లలో మీ వ్యాపారాన్ని విస్తరించండి పేరిట బి2బి సమావేశాలు విజయవాడలో నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. యుఎఇకి కార్యకలాపాలను విస్తరించడం వల్ల కలిగే వ్యూహాత్మక ప్రయోజనాల గురించి ముఖ్యంగా ఈ ప్రాంతంలోని అత్యంత శక్తివంతమైన పెట్టుబడిదారులకు అనుకూలమైన ఫ్రీజోన్లలో ఒకటైన సైఫ్‌జోన్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని వ్యాపారసంస్థలకు అవగాహన కల్పించడం లక్ష్యంగా నిర్వహిస్తున్నామన్నారు.

## సోని నుండి కొత్త బ్రావియా 8 2 క్యూడి ఓఎల్ఈడి

విజయవాడ, జూన్ 221, ప్రభాతవార్త : బ్రావియా 8 2 సిరీస్‌ను భారతమార్కెట్లో విడుదల చేస్తున్నట్లు సోని ఇండియా ప్రతినిధులు వెల్లడించారు. అపూర్వ విజయం సాధించిన టివిల శ్రేణికి విప్లవాత్మక జోడింపుగా వుండే ఈ టివిఆధునిక వీక్షకుడి అభిరుచులకు అనుగుణంగా ఖచ్చితమైన షాడో వివరాలు, డైనమిక్ కాంట్రాస్ట్‌తో అకౌస్టిక్ సర్ఫేస్ ఆడియో ప్లస్ డాల్బీ విజన్ అట్మాస్, ప్రముఖ స్ట్రీమింగ్ సేవల సహకారంతో కాలిబ్రేటెడ్ మోడ్లలో ధ్వనిని అందిస్తుందన్నారు.

## నల్లపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల్లో యోగా దినోత్సవం

గుంటూరు విద్య,జూన్ 22,ప్రభాతవార్త : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం గుంటూరు నల్లపాడులోని మద్ది బాల త్రిపుర సుందరమ్మ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగింది. విజయవాడ యోగాశక్తి సాధన సమితి ఛైర్మన్,వ్యవస్థాపకులు ఎం.సత్యనారాయణ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాల ప్రధానాచార్యులు తాళ్ళూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు. యోగ యొక్క విశిష్టతను వివరించారు.




























## అలరించిన ప్రీతి సేతురామన్ శాస్త్రీయ సంగీత కచేరి

గుంటూరు కల్చరల్,జూన్ 22,ప్రభాతవార్త : స్థానిక లక్ష్మీపురం శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్ ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ కళావేదికపై నెలవారీ కార్యక్రమంలో ఆదివారం ప్రముఖ సంగీత విద్వాంసులు ప్రీతి సేతురామన్,చెన్నయ్ వారి శాస్త్రీయ గాత్ర సంగీత కచేరి అత్యంత శ్రావ్యంగా జరిగింది. వీరికి వయోలిన్ పై గాయత్రీ విభావరి ,చెన్నై, మృదంగంపై అజిత్ శ్రీధర్, చెన్నై చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.



## పేదలపాలిట వరంగా సీఎం సహాయ నిధి: చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ, జూన్22, ప్రభాతవార్త: సీఎం సహాయ నిధి పేదలపాలిటి పెన్నిధిగా నిలుస్తుందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని అర్హులైన 43 మంది లబ్ధిదారులకు రూ.55.62లక్షలు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం పట్టణంలోని తన కార్యాలయం నందు డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలిసి జీ.వీ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా పని చేస్తుందన్నారు. గత వైకాపా హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ పూర్తిగా దుర్వినియోగం అయిందన్నారు. ప్రస్తుతం కూటమిపాలనలో సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో రిలీఫ్‌ఫండ్‌ను మరింత బలోపేతం చేశామన్నారు. ప్రతి నెల అర్హులైన వారికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తూ లక్షల రూపాయాలు బాధిత పేద కుటుంబాలకు అందజేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం చంద్రబాబుకు, చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీకి కృతజ్ఞతలు తెలియజేశారు.



## పర్యావరణ సైక్లిస్ట్‌కు జీవీ రూ.10వేల ఆర్థికసాయం



వినుకొండ, జూన్22, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా సైకిల్‌పై ప్రపంచ పర్యటన చేస్తున్న తమళనాడుకు చెందిన ముత్తు సెల్వన్‌కు ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కోయంబత్తూరు నుంచి మొదలు పెట్టిన ముత్తు సెల్వన్ సైకిల్‌యాత్ర ఆదివారం వినుకొండకు చేరుకుంది. ఈ క్రమంలో వినుకొండ ఆయనకు జీ..వీ, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం జీ.వీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రతి చిన్న ప్రయత్నం కూడా పెద్ద మార్పును తీసుకువస్తుందని ముత్తు సెల్వన్‌ను అభినందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.












## మెడికేర్ ల్యాబ్‌ను సందర్శించిన ఎం.పి.లావు



సత్తెనపల్లి, జూన్ 22 ప్రభాతవార్త : పట్టణంలోని యన్.టి.ఆర్.భవన్ ప్రక్కన ఇటీవల నూతనంగా ప్రారంభించిన మెడికేర్ ల్యాబ్‌ను ఆదివారం నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ల్యాబ్‌ను పరిశీలించి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అనంతరం ల్యాబ్ నిర్వాహకులు సయ్యద్ పెద్ద కరిముల్లా, మొహమ్మద్ అబిద్ రోషన్‌లు ఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలును ఘనంగా సత్కరించి మెమోంటోను అందజేశారు. ఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలు వెంట వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు ఉన్నారు.

## మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి రూ.3,01,116 విరాళం

నరసరావుపేట, జూన్ 22 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి జెల్లి శ్రీనివాసరావు - చౌడేశ్వరి దంపతులు రూ.3,01,116లను ఆదివారం విరాళంగా అందజేశారు. వివరాలను ఆలయ ఈవో నలబోతు మాధవిదేవి తెలియజేశారు. వారి కుమారులు నరేంద్రకుమార్ - శ్రీదేవి, రెండవ కుమారుడు నాగవేణు హరిగోపాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అదే విధంగా వారిని ఘనంగా సత్కరించారు. రూ.3,01,116లను విరాళంగా అందించడం సంతోషమన్నారు. భక్తుల సహకారంతోనే ఆలయ నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. భక్తులు అందించే విరాళానికి ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుందని ఈ సందర్భంగా ఈవో మాధవిదేవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు బత్తుల మురళి, ఆలయ అర్చకులు కాళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించండి : ఏడిప



నరసరావుపేట, జూన్ 22 ప్రభాతవార్త : రైతులకు ఖరీఫ్ సీజన్‌లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని వ్యవసాయశాఖ ఏడిప మస్తానమ్మ తెలియజేశారు. ఆదివారం తన కార్యాలయంలో ఆమె మాట్లాడారు. నరసరావుపేట వ్యవసాయశాఖ పరిధిలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్స్ తప్పనిసరిగా నిబంధనలను పాటించాలన్నారు. మరో వారం రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుందన్నారు. రైతులకు మంచి నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఇవ్వాలన్నారు. అదే విధంగా బిల్లులు తప్పనిసరిగా ఎరువులు, పురుగుమందులతో అందించాలన్నారు. డీలర్స్ స్టాక్ బోర్డులను ప్రదర్శించాలన్నారు. ఎక్కడైనా లూజు విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు నష్టపోవద్దని, నిబంధనలకు విరుద్ధంగా జరిగే విక్రయాలపై సమాచారం ఇవ్వాలని ఏడిప మస్తానమ్మ కోరారు.

## చట్టానికి ఎవరూ అతీతులు కారు ..తప్పు చేస్తే శిక్షించండి: మాజీ ఎమ్మెల్యే 'బొల్లా'

వినుకొండ, జూన్22, ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని వినుకొండ వైకాపా మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విమర్శించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొల్లా మాట్లాడారు. సీఎం చంద్రబాబు మాటలు చూస్తే కోటలు దాటుతున్నాయని పని మాత్రం గడప కూడా దాటడం లేదని ఎద్దేవా చేశారు. మాజీ సీఎం జగన్ రెంటపాళ్ళ పర్యటనను అడ్డుకునేందుకు కూటమి కుట్రలు చేసిందని ఆరోపించారు. మృతుడు నాగమల్లేశ్వరరావు బెట్టింగ్ వల్ల చనిపోయాడని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. పట్టణంలో కొందరు వ్యక్తులు పనిగట్టుకొని తనపై భూమల వ్యవహారంలో అబాండాలు వేస్తున్నారని, ధర్నాలు చేస్తున్నారని వీటికి భయపడేది లేదని హెచ్చరించారు. చట్టానికి ఎవరు అతీతులు కారని తాను చట్టాన్ని గౌరవించే వ్యక్తని ఆరోపణలు నిరూపిస్తే శిక్ష అనుభవించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. సమావేశంలో పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## భోజన ప్యాకెట్ల పంపిణీ

సత్తెనపల్లి, జూన్ 22 ప్రభాతవార్త : అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్ల పంపిణీని ఆదివారం నిర్వహించారు. పట్టణంలోని రైల్వేస్టేషన్, తాలూకా సెంటర్‌లోని అన్నార్తులకు అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో చింకా వీరయ్య 13వ వర్ధంతి సందర్భంగా వారి ధర్మపత్ని శివమ్మ సహకారంతో భోజనం ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏఎస్ఐ పిల్లుట్ల ఆంజనేయులు మాట్లాడుతూ అమ్మ చేయూత



చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ద్వారా చేసే సేవా కార్యక్రమాలు ఎంతో మంది పేద ప్రజల ఆకలిని తీరుస్తున్నాయన్నారు. ఇప్పటికే ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారా పేద మహిళలకి నిత్యావసర సరుకులు, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, రక్తదానం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ కుమ్మరి దస్తగిరి, సభ్యులు చింకా అంకమ్మరావు, పిక్కిలి రత్తయ్య, దోభిఘాట్ చిన్న, నిమ్మలపల్లి నాగ మల్లేశ్వరరావు, చింకా నారాయణ, పి.శివ, పిల్లుట్ల పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ ఇన్‌చార్జిల నియామకం

గుంటూరు తూర్పు, జూన్ 22 (ప్రభాతవార్త) : అంబేద్కర్ భవన్‌లో ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు మహమ్మద్ కలీం అధ్యక్షతన తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల నాయకుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కలీం మాట్లాడుతూ 1997లో స్థాపించబడిన ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ 28సంవత్సరాలు చేసిన కార్యక్రమాలను వివరిస్తూ పార్లమెంటరీ వ్యవస్థను విశ్వసిస్తూ, ప్రజాస్వామ్య, లౌకికవాద, విధానాలను అవలంభిస్తూ ముస్లింల న్యాయమైన హక్కుల సాధన కోసం స్థాపించబడిన సంస్థ ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ అని అన్నారు. ముస్లిం హక్కుల పోరాట



సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖాజావలి మాట్లాడుతూ ముస్లిం యునైటెడ్ ఫ్రంట్‌కు తమ సంస్థ ఎల్లప్పుడు సహకారాన్ని అందిస్తుందని, ఎంయుఎఫ్ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తమ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. తొలుత ఎంయుఎఫ్ బలోపేతానికి కమిటీలు ఏర్పాటు చేశారు, తూర్పు షేక్ గౌస్ బాషా, పశ్చిమ సయ్యద్ ఆదం సాహెబ్ నియోజకవర్గ ఇన్‌చార్జిలుగా, ఎంప్లాయిస్ విభాగం షేక్ మీరావలి నియమించి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు ఇన్‌చార్జి ఇబ్రహీం, షేక్ ఇమాంసా, పొన్నూరు ఇన్‌చార్జి మెమన్ భాష, మౌలాన అల్తాఫ్ హుస్సేన్, సయ్యద్ జాకీర్ హుస్సేన్, షేక్ అస్లాం, షేక్ సిరాజ్, షేక్‌బాజీ, హబీబ్, షేక్ అంజు, షేక్ రఫీ, షేక్ మస్తాన్‌వలిలతో పాటు పలువురు ముస్లింలు పాల్గొన్నారు.

## యంగ్ స్టార్స్ హెల్పింగ్ ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ



బొల్లాపల్లి, జూన్22, ప్రభాతవార్త: యంగ్ స్టార్స్ హెల్పింగ్ ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పలుకూరి రామాపురం గ్రామంలో నిరుపేద మైనార్టీ కుటుంబాలకు నెలకు సరిపడా రైస్‌బ్యాగ్, నిత యవసర సరుకులు అందజేత కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు పమిడిపల్లి అనిల్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పెనుమాల వెంకటేశ్వర్లు, సెక్రటరీ రాహుల్‌నాయక్, జాయింట్ సెక్రటరీ మనోహర్‌బాబు, ట్రెజరర్ విజయబాబు, సభ్యులు పెనుమాల వెంకటరావు, అంబటి అంకారావు, రత్నరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబుపై కేసు నమోదు



సత్తెనపల్లి, జూన్ 22 ప్రభాతవార్త : వైకాపా నేత, మాజీమంత్రి అంబటి రాంబాబుపై మరోసారి కేసు నమోదైంది. ఇటీవల వైకాపా అధ్యక్షులు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రెంటపాళ్ళ పర్యటనలో ఆయన నిషేదాజ్ఞలు ఉల్లంఘించారంటూ కేసు నమోదైన సంగతి తెలిసిందే. తాజాగా అంబటి రాంబాబుపై నల్లపాడు, పాత గుంటూరు పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. ఆయనతో పాటు పలువురు వైకాపా నేతలపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు.













# ఖొమేనీ వారసులుగా ముగ్గురు సీనియర్ మతపెద్దలు!

**టెహ్రాన్,జూన్ 22:** ఇరాన్‌లో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. దేశ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ తన వారసుల విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ముగ్గురు సీనియర్ మత పెద్దల పేర్లను ఆయన తన తర్వాత ఆ పదవిని చేపట్టేందుకు ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే, ఈ వారసుల జాబితాలో ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీకి చోటు దక్కకపోవడం గమనార్హం. ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరిన ప్రస్తుత తరుణంలో, అమెరికా, ఇజ్రాయెల్ నుంచి వస్తున్న బెదిరింపుల నేపథ్యంలో ఖమేనీ ఈ అనూహ్యమైన చర్య తీసుకున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది మూడు దశాబ్దాలకు పైగా సాగుతున్న తన పాలన ముగింపునకు ఆయన సిద్ధమవుతున్నారనడానికి సంకేతమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇరాన్ అత్యున్నత పదవికి తన వారసులుగా ముగ్గురు సీనియర్ మత పెద్దల పేర్లను ఖమేనీ ప్రతిపాదించినట్లు అమెరిక ఆంగ్లపత్రిక కథనం ప్రచురించింది. గతంలో, దివంగత అధ్యక్షుడు ఇబ్రహీం రైసీని ఖమేనీ వారసుడిగా ప్రచారం జరిగినప్పటికీ, హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మరణంతో ఆ ఊహాగానాలకు తెరపడింది. ఇప్పుడు, ఖమేనీ సొంత కుమారుడు, తెరవెనుక కీలక వ్యక్తిగా భావిస్తున్న మొజ్తబా పేరు కూడా జాబితాలో లేకపోవడం గమనార్హం. ఇది మూడు దశాబ్దాలకు పైగా సాగుతున్న తన పాలన ముగింపునకు ఖమేనీ సిద్ధమవుతున్నారనడానికి సంకేతమని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా, ఇజ్రాయెల్ నుంచి వస్తున్న తీవ్ర బెదిరింపుల నేపథ్యంలో ఖమేనీ అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ఒక రహస్య భూగర్భ బంకర్‌లోకి వెళ్లినట్లు సమాచారం. అన్ని రకాల ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్లను నిలిపివేసి, కేవలం ఒక నమ్మకమైన సహాయకుడి ద్వారా మాత్రమే సైనిక కమాండర్లకు సందేశాలు పంపుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఇజ్రాయెల్ దాడుల్లో ఐఆర్‌జీసీ ఉన్నతాధికారులు మరణించిన నేపథ్యంలో, తన హత్యకు కుట్ర జరగవచ్చనే ఆందోళనతోనే ఖమేనీ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అర్థమవుతోంది. మొజ్తబా ఖమేనీకి వారసుడిగా అవకాశం దక్కకపోవడం వెనుక, రాజవంశ పాలనను ఖమేనీ వ్యతిరేకిస్తున్నారనే వాదనలకు బలం చేకూరుతోంది. కుటుంబ సభ్యులకు అధికారం కట్టబెట్టడంకంటే, ఇస్లామిక్ రిపబ్లిక్ మతపరమైన, సంస్థాగత పునాదులను కాపాడటమే ఆయన లక్ష్యంగా కనిపిస్తోందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. వారసుల ఎంపిక, సైన్యంలో కీలక మార్పుల ద్వారా, భవిష్యత్ అసరతను నివారించి, నాయకత్వ కొనసాగింపునకు ఖమేనీ మార్గంసుగమం చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ట్రంప్, నెతన్యాహూల నుంచి వచ్చిన పరోక్ష హెచ్చరికలు ఖమేనీలో ఆందోళనలను మరింత పెంచినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలు ఇరాన్ భవిష్యత్తుపై తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి.

## జాబితాలో కుమారునికి దక్కనిచోటు



## ప్రాణహాని భయంతో రహస్యబంకర్‌లోకి ఖొమేనీ..

**టెహ్రాన్,జూన్ 22:** ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ బంకర్‌లో దాగిన్నట్లు సమాచారం. ఇజ్రాయెల్‌ను ఆయనను హత మార్చేందుకు ప్రయత్నిస్తున్నది. ఈ క్రమంలో ఆయన ప్రాణాలకు ముప్పున్న నేపథ్యంలో బంకర్‌లోకి వెళ్లిపోయారు. అయితే, ఎవరూ అనుకోని విధంగా ఆయనకు ఏమైనా హాని జరిగితే తన వారసుడిగా ఎవరు బాధ్యతలు స్వీకరించాలో నిర్ణయం తీసుకున్నారని వార్తలు వైరల్ అయ్యాయి. ముగ్గురు సీనియర్ మతాధికారుల పేర్లను ఖరారు చేసినట్లు పేర్కొంది. అలీరేజా అరాఫీ, అలీ అస్గర్ హెజాజీ, హాషేం హుస్సేని బుషారీల్లో ఎవరో ఒకరు సుప్రీం లీడర్‌గా బాధ్యతలు స్వీకరించేందుకు అవకాశాలున్నాయి. ప్రస్తుతం ఖమేనీ ఎక్కడ ఉన్నాడో తెలియకుండా వివరాలో గోప్యంగా ఉంచాలని తనకు దగ్గరలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అత్యవసర యుద్ధ ప్రణాళిక నేపథ్యంలో ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం. సుప్రీం లీడర్‌గా ఖమేనీ వారసుడిగా మోజ్తాబా ఖమేనీ పేరు సైతం వినిపించింది. తాజాగా ఆయన ఎంపిక చేసిన పేర్లలో తనయుడి పేరు కనిపించలేదు. వాస్తవానికి వారసత్వ రాజకీయాలకు ఖమేనీ పూర్తిగా వ్యతిరేకం. గతంలో కుటుంబ పాలకు వ్యతిరేకంగా తీవ్రస్థాయిలోనే స్పందించడం ప్రస్తావనార్హం. ఇదిలా ఉండగా గతంలో ఖమేనీ వారసుడిగా మాజీ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ పేరు బాగా వినిపించింది. కానీ, ఆయన గతేడాది జరిగిన హెలీకాప్టర్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఇదిలా ఉండగా ఇటీవల ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ఘాటుగా స్పందించారు. ఖమేనీ ఇక బహిరంగంగా బయటకు రాలేడని బంకర్‌లో దాక్కొని ఇజ్రాయెల్ ఆసుపత్రులపై దాడులకు ఆదేశిస్తున్నాడని ఆరోపించారు. ఇది యుద్ధ నేరమని ఖమేనీ దీనికి మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఖమేనీని లక్ష్యంగా చేసేందుకు ఇజ్రాయెల్ రక్షణ దళాలు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



# 14కోట్లు దాటిన బిజెపి సభ్యత్వాలు

## పార్టీలో తొలి క్రియాశీల సభ్యుడిగా చేరడం గర్వంగా ఉంది: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జూన్ 22:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మరో మరోరికార్డు సాధించింది. పార్టీ ప్రాథమిక సభ్యుల సంఖ్య 14 కోట్లు దాటినట్లు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ ప్రకటించారు. ఈ ఘనత సాధించడం వెనుక బూత్ స్థాయి కార్యకర్తల కృషి ఎంతో ఉందని ఆయన కొనియాడారు. ఈ విషయంపై బీఎల్ సంతోష్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ "భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వం 14 కోట్ల మార్కును దాటింది. ఇది గొప్ప విజయం. ప్రతి బూత్ స్థాయి కార్యకర్త కృషి అమోఘం. మేము భారీ ప్రచార కార్యక్రమాలను నిలిపివేసినప్పటికీ, బూత్ స్థాయి కార్యకలాపాల ద్వారా 14 కోట్ల సభ్యత్వ మార్కును దాటగలిగామని తెలిపారు. గత ఏడాది అక్టోబర్ 16న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్టీ దేశవ్యాప్త యాక్టివ్ సభ్యత్వ ప్రచారంలో తొలి క్రియాశీల సభ్యుడిగా చేరిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమం, బీజేపీ జాతీయఅధ్యక్షుడు జేపీ నడ్డా, జాతీయ సభ్యత్వ ప్రచార కన్వీనర్ వినోద్ తావ్డే సమక్షంలో జరిగింది. ఇది పార్టీ చేపట్టిన సంఘటన్ పర్వ్ సభ్యత్వ ప్రచారం2024లో తదుపరి దశగా ప్రారంభమైంది. ఆ సమయంలో ప్రధాని మోదీ ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను ఎక్స్‌లో పంచుకుంటూ, బీజేపీలో తొలి యాక్టివ్ సభ్యుడిగా చేరడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. క్రియాశీల సభ్యుడు కావడానికి ఉండాల్సిన అర్హతలను కూడా ప్రధాని మోదీ వివరించారు. ఒక కార్యకర్త యాక్టివ్ సభ్యుడిగా అర్హత సాధించాలంటే ఒకబూత్ లేదా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కనీసం 50 మంది కొత్త సభ్యులను నమోదు చేయించాలి. దీనివల్ల వారు మండల కమిటీ,పార్టీలో ఉన్నత స్థాయి పదవులకు పోటీ చేయడానికి అర్హులవుతారు. భవిష్యత్తులో పార్టీకి వివిధ హోదాల్లో సేవలందించేందుకు ఈ కార్యకర్తలకు విస్తృత అవకాశాలు కల్పిస్తామని ప్రధాని తెలిపారు. బీజేపీ జాతీయ సభ్యత్వ ప్రచారాన్ని తొలుత గత ఏడాది సెప్టెంబర్ 2న పార్టీ కేంద్ర కార్యాలయ విస్తరణ కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రారంభించారు. సంఘటన్ పర్వ్ సభ్యత్వ ప్రచారం2024 పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో 2024 అక్టోబర్ 15 నాటికి సభ్యుల సంఖ్య తొమ్మిది కోట్లు దాటింది. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే బీజేపీ రెండు కోట్ల మంది సభ్యులను కలిగి ఉన్నట్లు ఆ పార్టీ పేర్కొంది. సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదటి, రెండవ దశలు ముగియడంతో పార్టీ క్రియాశీల సభ్యత్వ సంఖ్యను మరింత పెంచే లక్ష్యంతో మూడవ దశ ప్రారంభమైంది.

# ఇరాన్‌పైకి అమెరికా వదిలింది పాతకాలం టోమ్‌హాక్ క్షిపణులే..



**న్యూయార్కు, జూన్ 22:** ప్రపంచవ్యాప్తంగా దేశాలు సూపర్‌సోనిక్, హైపర్‌సోనిక్ క్షిపణుల అభివృద్ధిలో పోటీ పడుతున్న ప్రస్తుత తరుణంలో, అమెరికా మాత్రం కొన్ని దశాబ్దాలుగా ఒక సబ్‌సోనిక్ క్షిపణిపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. అదే టోమహాక్ క్రూయిజ్ క్షిపణి. గతంలో ఇరాక్ యుద్ధంలో అమెరికా ప్రయోగించిన తొలి ఆయుధం కూడా ఇదే కావడం గమనార్హం. ఇరాన్ అణు కేంద్రాలపై దాడికి బంకర్ బస్టర్ బాంబుల గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతుండగా, టోమహాక్ క్షిపణి పని తాను నిశ్శబ్దంగా పూర్తి చేసింది. సుమారు మూడు దశాబ్దాలకు పైగా అనేక యుద్ధాల్లో అమెరికా సైన్యం అత్యధికంగా విశ్వసించిన ఆయుధాల్లో టోమహాక్ ఒకటి. ఇరాక్, సిరియా, లిబియా, గల్ఫ్ దేశాలు, యెమెన్ వంటి అనేక సమస్యాత్మక ప్రాంతాల్లో అమెరికా ఈ క్షిపణిని విరివిగా ఉపయోగించింది. ప్రయోగించిన ప్రతీసారి ఇది తన లక్ష్యాలను విజయవంతంగా ఛేదించిందని నివేదికలు తెలియజేస్తున్నాయి. టోమహాక్ మిస్సైల్‌ను సముద్రంలోని యుద్ధనౌకలు, జలాంతర్గాముల నుంచి శత్రువుల భూస్థావరాలపైకి ప్రయోగించేలా రూపొందించారు. దీని తయారీ ఆలోచన 1970లలో ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో తెరపైకి వచ్చింది. జనరల్ డైనమిక్స్ సంస్థ దీనిని అభివృద్ధి చేయగా, 1983 నాటికి ఇది అమెరికా సైనిక దళాల అమ్ములపొదిలో చేరింది. బూస్టర్‌ను మినహాయిస్తే, ఈ క్షిపణి పొడవు 5.6 మీటర్లు ఉంటుంది. ఇది సుమారు 1600 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగలదు. గంటకు 880 కిలోమీటర్ల వేగంతో (సబ్‌సోనిక్) ప్రయాణిస్తుంది. భూ ఉపరితలానికి కేవలం 30నుంచి 35 మీటర్ల ఎత్తులో ప్రయాణించే సామర్థ్యం ఉండటం వల్ల, ఇది లక్ష్యానికి అత్యంత సమీపంగా వచ్చే వరకు శత్రు రాడార్లు దీనిని గుర్తించడం కష్టం. అందువల్లే ఇది చాలా యుద్ధాల్లో నమ్మకమైన అస్త్రంగా పేరుతెచ్చుకుంది. ఈ క్షిపణి సుమారు 450 కిలోల బరువైన సంప్రదాయ వార్‌హెడ్‌ను మోసుకెళ్లగలదు. అమెరికా వద్ద ఉన్న 140 యుద్ధనౌకలు, జలాంతర్గాములలో దీనిని ప్రయోగించే ఏర్పాట్లు ఉన్నాయంటే, దీని ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చు. ఇరాక్‌పై అమెరికా చేపట్టిన ఆపరేషన్ డిజర్ట్ స్టార్మ్ యుద్ధంలో, బాగ్దాద్ నగరంపై ప్రయోగించిన మొట్టమొదటి ఆయుధం టోమహాక్ క్షిపణే. మొత్తం 42 రోజులపాటు సాగిన ఈ యుద్ధంలో అమెరికా మొత్తం 297 టోమహాక్ క్షిపణులను ప్రయోగించగా, వాటిలో 282 క్షిపణులు తమ లక్ష్యాలను కచ్చితంగా తాకాయి. కొన్నిసార్లు చాలా ఎక్కువ ఎత్తు నుంచి, మరికొన్నిసార్లు తక్కువ ఎత్తు నుంచి ప్రయాణిస్తూ ఇవి శత్రువులను గందరగోళానికి గురిచేసి బాగ్దాద్‌పై విరుచుకు పడ్డాయి. ఒక్కో టోమహాక్ క్షిపణి ఖరీదు సుమారు 2మిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. ఈ క్షిపణిలో అత్యంత ఆధునాతనమైన స్మార్ట్ నేవిగేషన్ వ్యవస్థలు ఉన్నాయి. జీపీఎస్, ఇనర్షియల్ నేవిగేషన్ సిస్టమ్ (ఐఎన్ఎస్) వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇది ఉపయోగించుకుంటుంది. అంతేకాకుండా, దీనిలో ఉండే టెర్రైన్ కాంటూర్ మ్యాచింగ్ వ్యవస్థ, ముందుగా లోడ్ చేసిన మ్యాపులను అనుసరిస్తూ, భూమిపై వాస్తవంగా ఉన్న చిత్రాలను పోల్చుకుంటూ లక్ష్యం వైపు కచ్చితత్వంతో దూసుకెళ్తుంది. అత్యాధునిక డేటా లింక్‌లు కూడా దీనికి ఉండటం వల్ల, ప్రయాణ మార్గమధ్యంలో దీని దిశను మార్చవచ్చు లేదా అవసరమైతే మిషన్‌ను రద్దు చేసే సౌలభ్యం కూడా ఉంది.

# తరగతి గదిలోనే టీచర్ గురకనిద్ర!

## విచారణకు ఆదేశించిన ఉన్నతాధికారులు

**జల్నా,(మహారాష్ట్ర,)జూన్ 22:** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు తరగతి గదిలో విద్యార్థులందరూ ఉండగానే నిద్రపోయిన ఘటన మహారాష్ట్రలో వెలుగు చూసింది. దీనికి సంబంధించిన వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో సంబంధిత అధికారి విచారణకు ఆదేశించారు. మహారాష్ట్రలోని జాల్నా జిల్లా గడేగావన్ గ్రామంలో ఉన్న మరాఠీ మీడియం జిల్లా పరిషత్ పాఠశాలలో వీకే ముండే అనే వ్యక్తి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఇటీవల ఆయన తరగతి గదిలో విద్యార్థులు పాఠాలు చదువుకుంటుండగా, ఆయన కుర్చీలో వెనక్కివాలి, కాళ్లు బల్లపై పెట్టి గురక పెడుతూ గాఢ నిద్రలో మునిగిపోయారు. ఆ సమయంలో సుమారు 15 నుంచి 20 మంది విద్యార్థులు తరగతి గదిలోనే ఉన్నారు. ఈ దృశ్యాన్ని ఎవరో వీడియో తీసి సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేయడంతో అది వైరల్ అయింది. వీడియో తీస్తున్న వ్యక్తి ఒక విద్యార్థిని మాస్టారు ఎంతసేపటి నుంచి నిద్రపోతున్నారని అడగ్గా,



ఆ చిన్నారి తడబడుతూ అరగంట నుంచి అని సమాధానం చెప్పడం వీడియోలో వినిపిస్తోంది. కాసేపటికి నిద్రలేచిన ఉపాధ్యాయుడు ముండే ఒళ్లు విరుచుకుంటూ తాను పట్టుబడ్డానన్న భావన ఏమాత్రం లేకుండా చాలా మామూలుగా కనిపించడం గమనార్హం. ఈ ఘటనపై జోనల్ విద్యాధికారి సతీష్ షిండేకు ఫిర్యాదు అందింది. దీనిపై ఆయన స్పందిస్తూ సంఘటనపై విచారణ జరిపిస్తాం, నిజానిజాలు తేలిన తర్వాత అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా ఈ ఉదంతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్య యొక్క నాణ్యతపై మరోసారి విస్తృత చర్చకు దారితీసింది.

# ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు అమెరికా వత్తాసు



**జెరూసెలెం,జూన్ 22:** ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇరుదేశాలపై మిస్సైళ్లతో దాడులు చేసుకుంటున్నాయి. అయితే, అమెరికా జోక్యం తప్పదన్న చర్చలు గత కొద్దిరోజులుగా సాగుతున్నాయి. చివరకు అదే నిజమైంది. శనివారం అర్ధరాత్రి అనంతరం అమెరికా వైమానిక దళాలు ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలపై భీకర దాడులకు పాల్పడ్డాయి. దీంతో పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ దాడుల విషయాన్ని ప్రకటించారు. ఫోర్డో, నాటాంజ్, ఇస్పహాన్ అణు కేంద్రాలపై దాడులకు బీ2 స్టెల్త్ బాంబర్‌ను వినియోగించినట్టు తెలిపారు. ఫోర్డోలోని భూగర్భ అణు స్థావరాన్ని ధ్వంసం చేసేందుకు ఆరు బంకర్ బస్టర్ బాంబులను వాడినట్టు వెల్లడించారు. నాటాంజ్, ఇస్పహాన్‌లపై దాడికి 30 టొమాహాక్ క్షిపణులను ప్రయోగించినట్టు చెప్పారు. అమెరికా వాయుసేనకు చెందిన బీ2 స్టెల్త్ బాంబర్ ఓ ప్రత్యేకతలు గల యుద్ధ విమానం.1989లో తొలిసారిగా అమెరికా ఈ బాంబర్‌ను వాడింది. గత మూడు దశాబ్దాలుగా అమెరికా స్టెల్త్ సాంకేతికతకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ విమానం శత్రుదేశాల రాడార్లను కనిపించకుండా దాడులు చేయడం దీని ప్రత్యేకత. ఇప్పటికీ ప్రపంచంలోని అత్యంత సురక్షితమైన విమానాల్లో ఇది ఒకటిగా ఉండటం విశేషం. నార్త్రప్ గ్రమ్మన్ అనే అమెరికా సంస్థ దీన్ని అభివృద్ధి చేసింది. ఇది భూగర్భంలో ఉన్న స్థావరాలను సైతం విజయవంతంగా ధ్వంసం చేసే సామర్థ్యం ఉంటుంది. దీనికి చాలా తక్కువ రాడార్ సిగ్నల్ ఉంటుంది. చిన్న పక్షి మాదిరిగా కనిపిస్తుంది. 6వేల నాటికల్ మైల్స్ దూరం ప్రయాణించగలదు. శక్తివంతమైన ఆయుధాలను మూసుకెళ్లగల సత్తా దీనికి ఉన్నది. ఆయుధాలను మోసుకెళ్లగలదు. ఇరాన్‌పై ఎందుకు బీ2 బాంబర్‌ను ఉపయోగించారు. ఇజ్రాయెల్ ఇప్పటికే ఇరాన్ అణు స్థావరాలపై దాడులకు పాల్పడింది. అవి భూగర్భంలో ఉండడంతో పెద్దగా నష్టం జరుగలేదు. కానీ, భూగర్భ నిర్మాణాలను ధ్వంసం చేయగల సామర్థ్యం ఇజ్రాయెల్ వద్ద లేదు. ఇలాంటి తరుణంలో అమెరికా రంగప్రవేశం చేసింది. ప్రత్యేకంగా భూగర్భ స్థావరాల కోసం రూపొందించిన 30వేల పౌండ్ల మాసివ్ ఓర్డినెన్స్ పెనెట్రేటర్ (బంకర్ బస్టర్ బాంబులు) బీ2బాంబర్ ద్వారా ప్రయోగించింది. బంకర్‌బస్టర్లు భూగర్భంలో ఉన్న గుహలను, రహస్య స్థావరాలను లక్ష్యంగా చేసుకునే శక్తివంతమైన బాంబులు. ఇవి జీపీఎస్ ఆధారంగా పని చేస్తాయి. అధిక భద్రత కలిగిన ప్రాంతాల్లోనూ వీటిని ఉపయోగించి ఖచ్చితంగా దాడి చేయొచ్చు. అమెరికా దాడులతో పశ్చిమా సియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. అమెరికా ప్రత్యక్షంగారంగంలోకి దిగడం, అణు కేంద్రాలపై గగనతల దాడులు జరగడం ప్రపంచానికే ప్రమాదకరమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# ఉగ్రవాదులకు సాయంచేశారని ఇద్దరు వ్యక్తుల అరెస్టు



**శ్రీనగర్,జూన్ 22:** జమ్మూకశ్మీర్‌లోని ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో ఈ ఏడాది ఏప్రిల్ 22న ఉగ్రదాడిలో 26 మంది అమాయక పర్యాటకులు ప్రాణాలు పోగొట్టుకున్న సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిన ఈ దారుణ మారణకాండలో పాల్గొన్న ఉగ్రవాదుల జాడ కనిపెట్టేందుకు నిఘా వర్గాలు ప్రయత్నిస్తూనే ఉన్నాయి. తాజాగా, ఈ దాడికి కారకులైన ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించి అమానుష చర్యలకు సహకరించిన ఇద్దరు వ్యక్తులను ఆదివారం ఉదయం జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ అరెస్టు చేసింది. నిందితులు పహల్గామ్‌లోని బాట్‌కోట్‌కు చెందిన పర్వైజ్ అహ్మద్ జోథర్, హిల్ పార్క్‌కు చెందిన బషీర్ అహ్మద్ జోథర్‌గా ఎన్ఐఏ గుర్తించింది. వీరిద్దరూ పాకిస్థాన్ కు చెందిన నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్ఈటీ)కు చెందిన ముగ్గురు ఉగ్రవాదులకు ఆశ్రయం, ఆహారం, రవాణా వంటి అవసరాలు తీర్చి బైసరన్ లోయలో మారణకాండకు సహకరించినట్లు ఎన్ఐఏ తెలిపింది. నిందితులు పహల్గామ్ దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదుల పేర్లు వెల్లడించడంతో కేసులో కీలక పురోగతి సాధించినట్లయింది. ఈ కేసులో ఎన్ఐఏ అధికారులు ఇప్పటివరకూ 2000ల మందికిపైగా సాక్షులను విచారించారు. అరెస్టయిన పర్వేజ్, బషీర్ పహల్గామ్ దాడిలో పాల్గొన్న ముగ్గురు సాయుధ ఉగ్రవాదుల పేర్లను వెల్లడించారు. వారంతా నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్యీటీ) కోసం పనిచేస్తున్న పాక్ దేశీయులు. దాడికి ముందు నిందితులు ముగ్గురు ఉగ్రవాదులకు హిల్ పార్క్‌లోని సీజనల్ గుడిసెలో ఆశ్రయం కల్పించారు. ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన ఈ ఘోర విషాదంపై ఇంకా దర్యాప్తులు కొనసాగుతున్నాయి.

# ఉగ్రచర్యలు ప్రోత్సహిస్తున్న ఇద్దరు వ్యక్తుల ఆస్తులు జప్తు

**శ్రీనగర్, జూన్ 22:** పాకిస్థాన్ పారిపోయి అక్కడి నుంచి జమ్మూ కాశ్మీర్‌తోపాటు పాక్ సరిహద్దు ప్రాంతంలో ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తున్న ఇద్దరు వ్యక్తుల స్థిరాస్తులను కోర్టు ఆదేశాల మేరకు ఆ రాష్ట్ర పోలీసులు సీజ్ చేశారు. 2003లో హంద్వారాలో మహమ్మద్ షఫీ బారా, జీ హెచ్ ముస్తాఫాలు ఉగ్రవాద చర్యలకు పాల్పడ్డారు. హంద్వారా, మూన్‌బాల్ వాసులైన వీరిద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం వీరిద్దరు పాకిస్థాన్‌కు పారిపోయారు. వీరిపై కొనేళ్లుగా కోర్టులో విచారణ కొనసాగుతోంది. ఆ క్రమంలో జూన్ 20వ తేదీన కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. వీరిద్దరి ఆస్తులను సీజ్ చేయాలంటూ జమ్మూ కశ్మీర్ పోలీసులను కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో షఫీ బారా, ముస్తాఫాల ఆస్తులను పోలీసులు సీజ్ చేశారు. సరిహద్దు ప్రాంతంలో ఉద్రిక్తతలు రేకెత్తించేందుకు వీరిద్దరు ఉగ్రవాద చర్యలను చాలా కాలంగా ప్రోత్సహిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా ఆ ప్రాంతంలో ఉగ్రవాద చర్యల్లో వీరిద్దరి ప్రమేయం బలంగా ఉందనే ఆరోపణలు సైతం ఉన్నాయి. మరోవైపు ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ ప్రముఖ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రిసిస్టెన్స్ ఫ్రెంట్ ప్రకటించింది. దీంతో ఈ ఉగ్రదాడి ఘటనకు కర్త, కర్మ, క్రియ అంతా పాకిస్థానేనని భారత్ భావించింది. ఆ క్రమంలో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. గతంలో పాక్‌తో చేసుకున్న సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకుంది. అలాగే పాక్ సైతం సిమ్లా ఒప్పందాన్ని రద్దు చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అలాంటి వేళ భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు నిర్వహించింది. ఈ ఘటనలో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారు. అనంతరం సరిహద్దు వెంబడి రాష్ట్రాలే లక్ష్యంగా పాకిస్థాన్ క్షిపణులు, డ్రోనులతో దాడులు నిర్వహించింది. వీటిని భారత్



తిప్పికొట్టింది. ఇక పాకిస్థాన్ ఎయిర్‌బేస్‌లే లక్ష్యంగా భారత సైనిక బలగాలు దాడులు చేయడంతో పొరుగుదేశం పాక్ కాళ్ల బేరానికి దిగింది. తర్వాత సరిహద్దుల వద్ద కొన్ని చెదురు మదురు సంఘటనలు చోటు చేసుకున్నాయి. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్‌లోనే కాకుండా సరిహద్దు ప్రాంతంలో సైతం ఉగ్రవాద దాడులు జరగడం లేదు. ఇది కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్లే సాధ్యమైందనే చర్చ జరుగుతోంది. కోర్టు తాజా తీర్పుతో ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్న వారి ఆస్తులు సీజ్ చేయడం వల్ల కూడా భవిష్యత్తులో ఈ తరహా చర్యలకు ఆస్కారమే ఉండదనే భావన జమ్ముకాశ్మీర్ ప్రజల్లో వ్యక్తం అవుతోంది.

# బీహార్ గబ్బర్‌సింగ్ లాలూప్రసాద్ యాదవ్

## ఆ రాష్ట్ర డిప్యూటీ సిఎం సామ్రాట్‌చౌదరి

**పాట్నా,జూన్ 22:** ఆర్జేడి అధినేత మాజీ సీఎం లాలూప్రసాద్‌యాదవ్‌పై బీహార్ డిప్యూటి సిఎం బిజెపి నాయకుడు సామ్రాట్‌చౌదరి తీవ్రస్తాయిలో విరుచుకుపడ్డారు. లాలూను బీహార్ గబ్బర్‌సింగ్ అవినీతికి ప్రతీక అన్నారు. గబ్బర్‌సింగ్ అంటే షోలే చిత్రంలో విలన్‌పేరు అదే. ఆపేరును ఉచ్ఛరిస్తూ సామ్రాట్‌చౌదరి ఈ సారి బీహార్ ఎన్నికల్లో ఆయన ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. లాలూప్రసాద్ యాదవ్ బీహార్ గబ్బర్ సింగ్. రాజకీయాల్లో ఆయన చురుగ్గా ఉన్నంతవరకూ ప్రజలు ఆయనకు భయపడుతూనే ఉంటారు. ఆయన అవినీతికి ప్రతీక అని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని సామ్రాట్ అన్నారు. ఆర్జేడి మొత్తంనేరస్థులతో నిండిపోయిందన్నారు. లాలూ కుటుంబం అవినీతిపరులతోనే నిండిందన్నారు. బీహార్‌ను లాలూకుటుంబం లూటీ చేసిందని, రాబోయే ఎన్నికల్లో ఆర్జేడి అవమానకరమైన రీతిలో ఓటమి పాలవుతుందన్నారు. ప్రధాని మోడీ సీఎం నితీష్‌కుమార్‌ల ఆధ్వ



ర్యంలో బీహార్‌ప్రగతిపథంలో పయనిస్తోందన్నారు. 2025-2030 మధ్యకాలంలో బీహార్ పారిశ్రామిక హబ్‌గా మారుతున్నదన్నారు. రాష్ట్రంలోని అభివృద్ధిని విమర్శిస్తున్నవిపక్షాలు పట్నా ఎయిర్‌పోర్టు, గంగాపథ్, పాట్నా బక్సర్‌రోడ్డు, పాట్నా ముజఫర్‌ఫూర్ రోడ్లు చూడాలని అన్నారు. ఇతరమౌలిక వనరుల న్నింటినీ కూడా ఎన్డీయే కూటమి సర్కారు నెరవేర్చిందన్నారు.

## బోర్నో మార్కెట్‌లో ఆత్మాహుతి దాడి:12 మంది మృతి, 30 మందికిపైగా గాయాలు



బోర్నో,(నైజీరియా),జూన్ 22: నైజీరియాలోని బోర్నోలో జరిగిన ఓ ఆత్మాహుతి దాడి స్థానిక ప్రజలను తీవ్ర దుఃఖంలో ముంచేసింది. ఈ దాడిలో దాదాపు 12 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 30 మంది గాయపడినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. బోర్నోలోని ఫిష్ మార్కెట్ ప్రాంతంలో జరిగిన ఈ దాడి స్థానికులలో తీవ్ర భయాందోళనను రేపింది. బోర్నో పోలీస్ అధికారిగా వ్యవహరించే నహుం కెనత్ దాసో ఈ ఘటనపై వివరాలను అందించారు. ఒక మహిళ ఆత్మాహుతి పేలుడు పరికరాన్ని తన శరీరానికి కట్టుకొని చేపల మార్కెట్ ప్రాంతంలోకి చొరబడి ఈ ఘటనకు పాల్పడినట్లు తెలిపారు. బోర్నో నైజీరియాలోని ఉత్తర భాగంలో ఉన్న ఒక కీలక ప్రాంతం. ఇది బోకో హరామ్ అనే ఉగ్రవాద గ్రూప్ దాడులకు కేంద్రంగా మారింది. గత 16 సంవత్సరాలుగా ఈ ప్రాంతం బోకో హరామ్ ఉగ్రవాద కార్యకలాపాల నుంచి తీవ్రంగా బాధపడుతోంది. ఈ దాడులు అనేక అనర్థాలకు కారణమయ్యాయి. ప్రాణనష్టంతోపాటు కోట్లాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బోకో హరామ్ గ్రూప్ దాదాపు 2009 నుంచి బోర్నోలో తీవ్రవాద కార్యకలాపాలను కొనసాగిస్తోంది. వీరి దాడుల వల్ల వేలాది మంది చనిపోయారు. రెండు మిలియన్లకు పైగా ప్రజలు ఇళ్లను విడిచిపెట్టి వెళ్లిపోయారు. గాయపడిన వారికి వైద్య సహాయం అందించేందుకు స్థానిక ప్రభుత్వం సకాలంలో స్పందిస్తున్నప్పటికీ, బోర్నో వంటి ప్రాంతాలలో అత్యవసర సేవలు నెమ్మదిగా కొనసాగుతున్నాయి. రంగంలోకి దిగిన రెస్క్యూ టీమ్స్ బాధితులను ఆస్పత్రికి తరలించి వారిని ఆదుకునేందుకు కృషి చేస్తున్నాయి. ఈ దాడులు నైజీరియా వ్యాప్తంగా అనేక ప్రశ్నలను రేకెత్తిస్తాయి. ముఖ్యంగా భద్రతా చర్యలు, ప్రభుత్వ పోరాటం పట్ల బోర్నో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలతో కలిసి పని చేసి ఇలాంటి దాడులను కట్టడి చేయాలని కోరుతున్నారు.

## 61266 పాఠశాలల్లో 'యోగాంధ్ర'విజయవంతం

విజయవాడ జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా 61266 పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు సమగ్రశిక్షా ప్రాజెక్టుడైరెక్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు. సుమారు 60లక్షల మంది విద్యార్థులు , ఉపాధ్యాయులు , సిబ్బంది పాఠశాలల యాజ మాన్య కమిటీ సభ్యులు పాల్గొన్నట్లు ఆయన వెల్లడించారుయోగాను పాఠశాలలో తప్పని సరిచేయాలనే దిశలో ఆలోచన జరుగుతుందన్నారు.వ్యాయమ విద్యా బోధనలో ఇదొకంశంగా ఉండే అవకాశం ఉందన్నారు.

## సింగయ్య మరణంపై క్షుద్ర రాజకీయాలు

### మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం

### ప్రైవేటు వాహనం ఢీకొట్టిందని ఎస్పీ చెప్పారు

### ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఎల్లో మీడియా

విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో ప్రభుత్వ అనుకూల ప్రసార,ప్రచురణ మాధ్యమాలు ప్రజలకు వాస్తవాలను చెప్పడానికి బదులు సీఎం చంద్రబాబుకు దాసోహమై నిత్యం తన అబద్ధపు రాతలతో వైయస్ జగన్ వ్యక్తిత్వహననమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ వైయస్ జగన్ సత్తెనపల్లి పర్యటనలో దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో సింగయ్య అనే అభిమాని చనిపోతే, ఆ మరణాన్ని పై మాత్రం మానవత్వం లేకుండా ఎల్లో మీడియా క్షుద్రరాతలతో వైయస్ఆర్‌సీపీపై విషం చిమ్ముతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ జగన్ పర్యటనలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టాలనే లక్ష్యంతో వున్న కూటమి ప్రభుత్వ కుట్రలకు ఎల్లో మీడియా కూడా భాగస్వామిగా మారిందని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే. వైయస్ జగన్ సత్తెనపల్లి పర్యటన సందర్భంగా దురదృష్టవశాత్తు వెంగళాయపాలెంకి చెందిన సింగయ్య అనే వ్యక్తి యాక్సిడెంట్ లో చనిపోగా, సత్తెనపల్లిలో జయవర్ధన్‌రెడ్డి అనే యువకుడు వడదెబ్బ కారణంగా గుండెపోటుకు గురై మృతిచెందారు. జగన్ వాహనంగాని,కాన్వాయ్ వాహనాలుగాని సింగయ్యను ఢీకొట్టలేదని ఎస్పీ స్వయంగా వెల్లడించారు. కాన్వాయ్‌కి ముందు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో ఆయన ప్రమాదానికి గురైనట్టు ఎస్పీ ప్రకటించారు. దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదాన్ని కూడా రాజకీయం చేయాలని కూటమి ప్రభుత్వం చూస్తోంది. వైయస్ జగన్ పర్యటన కోసం సింగయ్యతోపాటు మరో 40 మందిని మా పార్టీ ప్రతిపాదిం చినట్టుగా ఇన్కార్పొ బాలసాని కిరణ్ కుమార్ తీసుకొచ్చినట్టుగా రాసిన స్టేట్మెంట్ మీద సంతకం పెట్టమని సింగయ్య మృతదేహానికి పోస్టుమార్టం సమయంలో ఆయన భార్యను పోలీసులు ఒత్తిడి చేశారు. పోలీసులు రాసి తీసుకొచ్చిన తప్పుడు స్టేట్మెంట్ పై ఆ సమయంలో అక్కడే ఉన్న పార్టీ నాయకుల మంతా అడ్డం తిరగడంతో పోలీసులు సింగయ్య భార్య, మా బంధువులు ఇచ్చిన స్టేట్మెంట్ రికార్డు చేసుకుని వెళ్లిపోయారు. లేదంటే దీన్ని హత్యకేసుగా చిత్రీకరించి ఎవరో ఒకర్ని ఇరికించాలన్న కుట్ర అప్పుడే జరిగింది. ఎవరికో ప్రమాదం జరిగితేనే తట్టుకోలేని జగన్, మా కార్యకర్త సింగయ్య చనిపోతే ఎలా వదిలేస్తారను కున్నారు? ఆయన కుటుంబానికి వైయస్సార్సీపీ అండగా నిలిచింది.

ఇప్పటికే వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 లక్షల చెక్కును పార్టీ తరపున వారి కుటుంబానికి అందజేయడం కూడా జరిగింది. సత్తెనపల్లి పర్యటన విజయవంతం కావడంతో దాని మీద ఇప్పటికే మా నాయకుల గళ్లల సుధీర్ భార్గవ్‌రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మీద కేసులు పెట్టారు. నాకు కూడా నిన్న రాత్రి నోటీసులు ఇచ్చి వెళ్లారు. చంద్రబాబుని జైల్లో పెట్టామనే కక్షతో ఇప్పుడు వైయస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులందర్నీ లోకేష్ జైళ్లకు పంపుతున్నారు. ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కోవ డానికి మేం సిద్ధంగా ఉన్నాం. వెనకడుగు వేసే ప్రసక్తే ఉండదని రాంబాబు పేర్కొన్నారు.

## జగన్ ప్రచారం కోసం ప్రజల ప్రాణాలు గాల్లో కలుపుతున్నారు

### మంత్రి గొట్టిపాటి రవికుమార్



విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి తన ప్రచారం కోసం ప్రజల ప్రాణాలు గాల్లో కలుపుతున్నారని, ప్రజల్లో తనకు ఆదరణ ఉందని చూపించుకోవడం కోసం అమాయక ప్రజల ప్రాణాలు తీసేందుకు కూడా వెనుకాడటంలేదని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్ర స్థాయిలో విమర్శించారు ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంత్రులు, ఎమ్మెల్యే లుగా తాము రోజు ఎంతో మందిని పరామర్శిస్తుంటామని జగన్‌లా ఎవ్వరూ ప్రచారం కోరుకోవట్లేదని అన్నారు. జరిగిన ఘటన పట్ల జగన్‌లో కనీసం పశ్చాత్తాపం కూడా లేదు.. పార్టీకి ఇంకా బలం ఉందని చూపించుకునే ప్రయత్నంలో ప్రజల ప్రాణాలు కూడా లెక్క చేయరా జగన్ అంటూ మంత్రి గొట్టిపాటి ప్రశ్నించారు. బెట్టింగ్ అడి డబ్బులు పోగొట్టుకుని చనిపోయిన వ్యక్తి విగ్రహావిష్కరణకు వెళ్లి మరో రెండు నిండుప్రాణాలు బలితీసుకున్నారని మండి పడ్డారు. జగన్ కాన్వాయ్ ఢీ కొన్న వెంటనే సింగయ్యను ఆసుపత్రికి తరలించి ఉంటే అతని ప్రాణం నిలబడేదన్నారు. రోడ్డు పక్కన వేసేసి ప్రమాదవశాత్తు ఎవరైనా పడిపోతేనే అంబు లెన్స్‌కు ఫోన్ చేసి ఆసుపత్రికి తరలిస్తుంటా మని అలాంటిది సొంత పార్టీ కార్యకర్త సింగయ్యను కారుతో ఢీ కొట్టటమే కాకుండా రోడ్డు పక్కకు ఈడ్చేసి వెళ్లిపోవడం మానవత్వం లేకపోవడం మేనని మంత్రి విమర్శించారు. చేసిన పనికి కనీసం పశ్చాత్తాపం కూడా లేదని మండిపడ్డారు. పోలీసులు శాంతి భద్రతల సమస్య అని ముందే చెప్పినా, మాజీ మంత్రులు పోలీసులతో గొడవ లకు దిగటం ఎంత వరకు సమంజసమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రశ్నించారు.

## అంబేద్కర్‌కు భారత రత్న ఇచ్చి గౌరవించింది బిజెపినే: ఎంపి పురందేశ్వరి



విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 2047 నాటికి వికసిత్ భారత్ సాధించేలా గమ్యంగా పెట్టుకున్నారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఆదివారం విజయవాడలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో దగ్గుబాటి పురందేశ్వరి, పాతూరి నాగభూషణం, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు ఉండాలని, వాటి ద్వారా వచ్చే ఫలితాలను సమాజంలో అన్ని వర్గాల వారికి అందించడమే ప్రధాన ఉద్దేశమని, అందరికీ సంక్షేమం, దేశం అభివృద్ధి సాధించడమే వికసిత్ భారత్ లక్ష్యమని ఆమె అన్నారు. రైతులు, యువత, మహిళలను అభివృద్ధి పథంలో నడపాలని, యువతకు వివిధ రూపాల్లో ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని, బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి వారి కాళ్లపై వారు నిలబడేలా చేయాలను ఉన్నారన్నారని పురందేశ్వరి పేర్కొన్నారు. వాజ్‌పేయి హయాంలో అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చారని, ఆయన నడయాడిన నేల, నివాసం ఉన్న ప్రదేశాలను బీజేపీ ప్రభుత్వం పంచ తీర్థాలుగా అభివృద్ధి చేసిందని పురందేశ్వరి అన్నారు. కాంగ్రెస్ అంబేద్కర్ పేరు చెప్పి రాజకీయం చేసిందని.. అంబేద్కర్ కోసం అసలు కాంగ్రెస్ నేతలు ఏం చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. జవహర్ లాల్ నెహ్రూ జమానా నుంచి కాంగ్రెస్ వాళ్లు అంబేద్కర్‌ను అవమానిస్తూనే వచ్చారని.. అంబేద్కర్ రాజ్యాంగం వల్లే తాను ప్రధాని అయ్యానని మోదీ గర్వంగా చెప్పుకున్నారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని 22 సార్లు సవరించినా.. అది ప్రజల కోసమేనని చెప్పారు. ప్రభుత్వాలను కూలదోయడానికి, వాక్ స్వాతంత్య్రం హరించడానికి రాజ్యాంగాన్ని మార్చలేదని, ఎస్సీ మోర్చా సమావేశం ద్వారా ఈ పరిణామాలను తాము ప్రజల్లోకి తీసుకెళుతున్నామన్నారు. యోగా డే సందర్భంగా రెండు గిన్నిస్ రికార్డులు ఏపీకి దక్కడం ఆనందంగా ఉందన్నారు. 23వ తేదీన శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ సందర్భంగా నివాళులు అర్పిస్తామన్నారు. ఎమర్జెన్సీ దివస్‌తో పాటు, తల్లి పేరుతో ఒక మొక్కను నాటే కార్యక్రమం చేపడుతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా దళిత సమ్మేళనాలు చేపట్టి ప్రజలకు అన్ని విషయాలు వివరిస్తామని దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. ప్రధాని మహిళల అభ్యున్నతి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వ్యాపారాలు పెట్టుకునే అవకాశం కల్పించారని, డ్రోన్ కొనుగోలుకు పది లక్షలు ఉంటే.. అందులో ఎనిమిది లక్షలు ప్రభుత్వం ఇస్తుందని, రెండు లక్షలతో వ్యవసాయానికి ఉపయోగించి ఆదాయాన్ని పొందవచ్చని ఆమె అన్నారు. రైతుల కోసం ప్రతియేడాది రూ. 6 వేలు కేంద్రం ఇస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం వారికి అదనంగా డబ్బులు ఇస్తోందని పురందేశ్వరి అన్నారు. ఫసల్ బీమా యోజన ద్వారా రైతులకు సహకారం అందిస్తోందని, రైతు సుభిక్షంగా ఉండే.. దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. బీసీ కమిషన్‌కు చట్ట బద్ధత ఇచ్చి, బీసీ కులాలకు అండగా నిలిచారన్నారు. ఎస్సీ కులాల సంక్షేమం కోసం అనేక పథకాల ద్వారా సబ్సిడీ రుణాలు ఇస్తోందని, బీజేపీ అంటే ఎస్సీలకు వ్యతిరేకం అని విషప్రచారం ప్రచారం చేశారని.. అయినా ప్రజలు మోదీ సమర్ధవంతమైన పాలనను నమ్మారని అన్నారు. అంబేద్కర్‌ను గౌరవించిన ఏకైక పార్టీ, ఆయన ఆశయాలను అమలు చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని పురందేశ్వరి పేర్కొన్నారు.

## వివాదాల్లో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

### టిడిపి అధిష్ఠానం సీరియస్

అనంతపురం, జూన్ 22, ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం జిల్లా గుంతకల్ శాసనసభ్యుడు, మాజీమంత్రి గుమ్మనూరు జయరాం వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. సందలనం కోసం నోటి దూలతో తనదైన శైలితో విమర్శలు చేస్తూ సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. నేను చెప్పిందే వేదం నేను చేసేది శాసనం అనే రీతిలో ఎమ్మెల్యే ప్రవర్తిస్తున్నారని సొంత పార్టీలో కూడా అభిప్రాయం వ్యక్తమవుతోంది. గతంలో స్థానిక జర్నలిస్టులపై విరుచుకుపడ్డారు. ఇప్పుడే ఏమైనా ఉంటే అడగండి. నేను వెళ్లిపోయిన తర్వాత నీ ఇష్టం వచ్చినట్లు వార్తలు రాస్తే రైలు పట్టాలపై పడుకోబెట్టాల్సి వస్తుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జర్నలిస్టులపై హెచ్చరికలు చేశారు. ఈ సంఘటనపై అప్పుడు జర్నలిస్ట్ సంఘాలు మండిపడ్డాయి.. తాజాగా గుంతకల్లు నియోజకవర్గ గుత్తిలో స్థానిక సంస్థల ఎన్నికల కమిటీ లపై చర్చించేందుకు జరిగిన సమావేశంలో కూడా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనదైన శైలిలో నియంతృత్వ ధోరణితో వైసీపీ వారిపై వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యవాదులు



తప్పుపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ వారు ఎవరు నామినేషన్లు వేయరాదు. ఎన్నికల్లో నామినేషన్లు వేయకుండా టిడిపి జెండా కప్పుకుని పార్టీలో చేరాలని, అట్లు చేయకపోతే పోలీస్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుంది. మంత్రి నారా లోకేష్ ఏమైనా రెడ్ బుక్కు పక్కన పెడి తారేమోగానీ గుంతకల్లు నియోజకవర్గంలో సరి కొత్త రెడ్ బుక్కును ఓపెన్ చేస్తానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం టిడిపి కార్యకర్తల సమా వేశంలో హెచ్చరికలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యల వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రాజకీయ ప్రస్థానాన్ని పరిశీలిస్తే కర్నూలు జిల్లా చిప్పగిరి నుంచి 2005లో జడ్పిటిసిగా ఎన్నిక య్యారు. 2009లో ఆలూరు నుంచి ప్రజారాజ్యం తరఫున పోటీ చేసి ఓడిపోయారు. 2014లో ఆలూరు స్థానం నుంచి వైసీపీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019లో తిరిగి అదే స్థానం నుంచి వైసీపీ తరఫున గెలుపొంది వైసీపీ ప్రభుత్వంలో కార్మిక మంత్రిగా పనిచేశారు. 2022 ఏప్రిల్‌లో రాష్ట్ర మంత్రివర్గం లో మార్పు లు చేసే వాలాయంది ఎమ్మెల్యేను పక్కన పెట్టినా ఈయనకు మళ్ళీ రాష్ట్ర పరిశ్రమశాఖ మంత్రిగా వైసీపీ ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. 2024 ఎన్నికలకు ముందు వివిధ పార్టీ సర్వేల ఆధారంగా ఆలూరు టికెట్ బదులు కర్నూల్లో లోక్‌సభ టికెట్ ఇవ్వాలని వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. వైసిపి లో తనకు ఆలూరు టికెట్ దక్కదని తెలుసుకున్న గుమ్మనూరు జయరాం ఎన్నికల సమయంలో టిడిపిలో చేరి గుంతకల్ టికెట్ తెచ్చుకొని అందర్నీ ఆశ్చర్యపరిచారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎన్నికల సునామీలో గుమ్మనూరు జయరాం గుంతకల్ నుంచి గెలుపొందారు. అయితే ప్రస్తుతం గుంతకల్లు ఎమ్మెల్యే, ఆయన సోదరుల వ్యవహార శైలి స్థానికంగా పలువురు టిడిపి కార్యకర్తలు,నాయకులకు కూడా మింగుడు పడటం లేదు.. తాజా గా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మలూరు జయరాం వ్యవహార శైలి, వివాదాస్పద వ్యాఖ్యలపై టిడిపి అధిష్ఠానం కూడా సీరియస్ గా ఉన్నట్లు తెలిసి వచ్చింది. ప్రజల్లో పార్టీకి చెడ్డ పేరు వచ్చే విధంగా వ్యవహరించే పద్దని పార్టీ అధిష్ఠానం వర్గం తరఫున ఎమ్మెల్యే జయరాంకు క్లాస్ తీసుకున్నట్లు తెలిసింది.. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఇటీవల వైసీపీ వారిపై చేసిన వ్యాఖ్యలు పై అనంతపురం జిల్లా లో పలువురు వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో ఖండిస్తూ ఎమ్మెల్యే వ్యవహారి శైలిని తప్పు పట్టారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీమంత్రి సాకే శైలజానాథ్, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి తదితరులు వేరువేరుగా ఎమ్మెల్యే గుమ్మనూరు వ్యాఖ్యలను ఖండించారు.

## మద్యం అమ్మకాలపై ఆశలు.. కల్తీలపై కన్నెర్ర

### బోనాల జాతరలో కల్తీ మద్యం విక్రయాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ దృష్టి

హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త: ఈ నెల 29 నుంచి జూలై 21 వరకు బోనాల జాతర సంబరాలు ప్రారంభం కానున్నాయి.పేద, మధ్యా తరగతితో పాటు మిగితా వారు కూడ భోనాల పండుగ జరుపుకుంటారు.బోనాల జాతర అంటే అమ్మవారికి బోనాలు, మేక, గొర్రె పోతులతో మొక్కులు, మద్యంతో శాక పోయడం పరిపాటి. జాతర సందర్భంగా ఇంటిల్లిపాదితో పాటు బంధు వులను పిలుచుకొని సంబ రాలు జరుపు కుంటారు.మినీ దసరా రీతిలో జరిగే బోనాల జాతరలో మద్యం వినియోగం జోరుగా ఉంటుంది.జూన్, జూలై నెల్లో 10 రోజుల పాటు బోనాల జాతరలు జరుగుతా యి.ఈ సందర్భంగా మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతాయని, వ్యాపారులు అవసరమైన స్టాకును సమకూర్చు కోవడానికి అవసరమైన సన్నాహాలు చేస్తున్నారు.బోనాల జాతర సందర్భంగా జూలై నెలలో భారీగా అమ్మకాలు జరుగుతాయని ఎక్సైజ్ శాఖ అంచనాల్లో ఉంది.జాతర సందర్భంగా జరిగే మద్యంఅమ్మకాల్లో కల్తీ మద్యం,ప్యూరియల్ లిక్కర్ వినియోగం,నాన్ డ్యూటిపెయిడ్ లిక్కర్ వినియోగం జరిగే అవకాశాలు ఉంటాయని భావించిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం ఎస్‌టిఎఫ్ ,ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీఎఫ్ శాఖలను ఎన్‌డీపీఎల్ మద్యంపై అప్రమత్తం చేశారు. తెలంగాణలో ఆషాడమాసంలో జరిగే బోనాల జాతరలు ఎక్కడెక్కడ ఎప్పుడెప్పుడు జరుగుతాయనే తేదీలను ముందుగానే ఖరారు చేసిన సంగతి తెలిసిందే.జూన్ 29న గోల్కొండ, జూలై 2న బల్కంపేట్, 4న జూబ్లీహిల్స్ ,10నఉజ్జయిని మహంకాళి, 13, 14 బోనాల జాతర,15న చార్మినార్, 17న లాల్ దర్వాజ, 20న పాతబస్తీ, 21న బోనాల ఘటాలతో ఊరేగింపుతో బోనాల జాతర హైదరాబాద్ మహానగరంలో పూర్తవుతాయి. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ ప్రాంతాల్లో బోనాలజాతర సందర్భంగా మద్యం అమ్మకాలు భారీగా పెరుగుతాయని మద్యం వ్యాపారులు భావిస్తున్నారు. గత సంవత్సరం కంటే ఈ సారి మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతాయని వ్యాపారులు భావిస్తున్నారు.ఎక్సైజ్ శాఖలో 2024-25 సంవత్సరంలో బోనాలు జరిగే జూన్,జూలై,ఆగస్టుల్లో మద్యం అమ్మకాలు పరిశీలిస్తే బోనాల జాతరసందర్భంగా మద్యంఅమ్మకాలు ఎక్కువగా జరిగినట్లు రికార్డులు చెబుతున్నాయి.2024-25 జూన్ నెలలో 30.24 లక్షల పెట్టెల లిక్కర్,39.94 లక్షల బీరు పెట్టెల అమ్మకాలు జరిగాయి. జూలైలో 31.80 లక్షల పెట్టెల లిక్కర్,47.94 లక్షల పెట్టెల బీరు అమ్మకాలు జరిగాయి. ఆగస్టులో 30.86 లక్షల పెట్టెల లిక్కర్, 39.77లక్షల పెట్టెల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఈ మూడు నెల రికార్డులను పరిశీలించినప్పుడు బోనాల జరిగిన జూలైలో లక్ష నుంచి లక్షన్నర పెట్టెల లిక్కర్, బీరు అమ్మకాలు అధికంగా జరిగాయి.ఈసారి అమ్మకాలు మరింతగా పెరిగే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ అంచనా వేస్తోంది.ఈ నేలాఖరు వరకు పెద్దమొత్తంలో మద్యం నిల్వలను నిల్వ చేసుకోవడానికి వ్యాపారులు కసరత్తు ప్రారంభించినట్లు సమాచారం. ఎన్‌డీపీఎల్ నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ కేసులు పరిశీస్తే 2023లో సంవత్సరంలో176 కేసులు నమోదు కాగానోనాల జాతర జరిగిన జూలై నెలలో ఎన్‌డీపీఎల్ కింద78 కేసులు నమోదు అయ్యాయి.2023లో 2940 లీటర్ల మద్యం సీజ్ చేసిన ఒక్క జూలైలో 1845 లీటర్ల మద్యాన్ని ఎక్సైజ్ శాఖ సీజ్ చేసింది.అనుమతులు లేకుండా మద్యం అమ్మకాలపై 2023లో 133 కేసులు నమోదైతే 2024లో 482 కేసులు నమోదు చేశారు. 2023లో 932 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశారు.2024లో 2937 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశారు.ఈ సారి జరిగే బోనాల జాతర సందర్భంగా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ టీమ్‌లు మరింత నిఘా పెట్టి ఎన్‌డీపీఎల్, అనుమతులు లేని మద్యంఅమ్మకాలు జరుగకుండ చర్యలు తీసుకోవడానికి ఎన్‌ఫోర్స్ మెంట్,ఎక్సైజ్ శాఖ కసరత్తు ప్రారంభించింది.హైదరాబాద్‌లో ఇప్పటికే ఎన్‌డీపీఎల్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను పెద్ద మొత్తంలో పట్టుకుంటూ. మరో వక్క డిఫెన్స్ లిక్కర్‌పై ప్రత్యేక ఫోకస్‌తో దాడులు నిర్వహిస్తున్నారు. బోనాలజాతర సందర్భంగా ఇతర రాష్ట్రాల నుంచి లిక్కర్‌ను రాకుండా గట్టి నిఘా పెడుతూ. స్పిరిట్ తో ప్యూరియల్ లిక్కర్‌ను అరికట్టటడానికి చర్యలు చేపడుతామని ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రధాని మోదీ హయాంలో దేశంలో పెరిగిన అక్షరాస్యత

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్,(బేగంపేట), జూన్ 22, ప్రభాతవార్త: ప్రధాని నరేంద్రమోదీ హయాంలో దేశంలో అక్షరాస్యత శాతం పెరిగిందని,కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలో ఆది వారం రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇటీవల పదవ తరగతి, ఇంటర్మీ డియట్, డిగ్రీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 200మంది విద్యార్థులకు ప్రశంస పత్రంతో పాటు నగదు బహుమతి అందజేశారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ విద్యను అభ్య సించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించే విధంగా కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ తీసు కున్న నిర్ణయం అభినంద నీయమని అన్నారు. ఇటీవల కాలంలో అన్ని పరీక్షల్లో బాలికలే గొప్ప గా రాణిస్తున్నారని అన్నా రు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పాఠ శాలల్లో నెలకొన్న మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. తరగతి గదులు, మూత్ర శాలలు, తాగునీటి సరఫ రా, పాఠశాల నిర్వహణ తదితర అంశాలపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్య మంత్రికి సూచించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షులు గుండగోని భరత్‌గౌడ్, శ్రీరంగౌడ్, ఎన్.ఆర్ మల్లేష్, యోగేష్, నెమలి అనిల్ (నందూ), శ్రీనివాస్‌యాదవ్, నరేంద్రపాల్, ప్రవీణ్, కనకట్ల హరి,ఆకుల ప్రతాప్, గోపికిషన్, అనంత వ్యాస్, మదన్, శివ, చీరె శ్రీనివాస్, శ్రీను, సునీల్ ఉపాధ్యా య, కావేరి వినయ్, రవి, దుర్గా ప్రసాద్, మహే ష్, సురేష్, సంతోష్, వేణు, ధన్‌రాజ్, నరే ష్, యశ్వంత్, రఘు, ఆదేశ్, అమర్ నాథ్, నితీష్ భోలే, మహిళా మోర్చా నాయకురాళ్లు కళ్యాణి, కోమల్, నిర్మల, అంజూ, జయ, అశ్వని, స్వప్న, ఓమ్ని తది తరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రశంసాపత్రం, నగదు బహుమతి అందిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ చీరె సుచిత్ర

## అటవీ ప్రాంతంలో అనాథ పసికందు!

### నర్సాపూర్ అడవిలో వినిపించిన శిశువు ఏడుపు

### పోలీసులు చేరదీసి బాలుర సంరక్షణ కేంద్రానికి తరలింపు

నర్సాపూర్, జూన్ 22, ప్రభాతవార్త: మానవత్వాన్ని మరిచి అభం శుభం ఎరుగని పసికందు మగ శిశువును కన్న పేగు బంధాన్ని మరిచి మానవత్వాన్ని వదిలి వేసి గుర్తు తెలియని వ్యక్తులు ఒక నాలుగు నెలల మగ శిశువు అడవి ప్రాంతంలో చెట్ల పొదల్లో వదిలి వేసిన హృదయ విదారక సంఘటన నర్సాపూర్ పట్టణంలో ఆదివారం చోటుచేసుకుంది. ఈ సంఘటన వివరా ల్లోకి వెళితే.. నర్సాపూర్ హైదరాబాద్ జాతీయ రహదారిలో గల కొండాపూర్ అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు నాలుగు నెలల పసికందు మగ శిశువును మానవత్వం మరిచి వదిలి వెళ్లిపోయారు. ఈ క్రమంలో మెదక్ నుండి హైదరాబాద్ నగరానికి జాతీయ రహదారిపై వెళుతున్న వాహనదారులు నర్సాపూర్ అటవీ ప్రాంతంలోకి రాగానే మూత్ర విసర్జన కోసం వాహనాన్ని ఆపి రోడ్డు పక్కకు వెళ్లగా అడవిలోని చెట్ల పొదల నుంచి పసిపాప ఏడుపులు వినిపించాయి. ఈ ఏడుపు చప్పుడు విన్న వాహనదారులు వెళ్లి చూడగా చెట్ల పొదల్లో నాలుగు నెలల పసికందు మగ శిశువు కనిపిం చాడు. వెంటనే వారు 100 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించారు. సమాచారం తెలు సుకున్న ఎస్సై బి లింగం హుటాహుటిన వెంటనే సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని సంఘ టన స్థలాన్ని పరిశీలించి మగ శిశువును నర్సా పూర్ ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. ఈ మేరకు ఆసుపత్రిలో పసికందును వైద్యులు పరీక్షి ంచి ఆరోగ్యంగా ఉన్నట్లు ధ్రువీకరించారు వెంటనే ఎస్సై బి లింగం ఐసిడిఎస్ అధికారులకు సమాచారం అందించి అటవీ ప్రాంతంలో లభించిన మగ శిశువుని మెదక్ లోని బాలుర సంరక్షణ కేంద్రానికి తరలిం చారు ఈ సం ఘటనపై ఎస్సై బి లింగం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు




నర్సాపూర్ అటవీ ప్రాంతంలో లభించిన పసికందును మెదక్ బాలుర సంరక్షణ కేంద్రానికి తరలిస్తున్న ఎస్సై లింగం ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు

## తెలంగాణ ప్రాజెక్టులకు భారీ వరద

### శ్రీశైలానికి 60,587 క్యూసెక్కుల వరద, ఎస్సార్‌ఎస్పీకి 2,049

హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త : మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో తెలంగాణ ప్రాజెక్టుల్లోకి వరద పోటెత్తుతోంది. పైనుంచి వస్తున్న వరద నీటితో జూరాల డ్యామ్‌కు వరదనీరు చేరుతోంది. ఈ సీజన్‌లో రెండోసారి అధికారులు డ్యామ్ గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులు తున్నారు. దీంతో శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు చేరుకుంటోంది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయానికి 60,587 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందని అధికారులు చెప్పారు. అయితే, డ్యామ్ నుంచి ప్రస్తుతానికి నీటిని వదలడం లేదు. డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం నీటిమట్టం 854.20 అడుగులకు చేరింది. శ్రీశైలం జలాశయం గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 215.7080 టీఎంసీలు, ప్రస్తుతం 89.7132 టీఎంసీలకు చేరిందని అధికారులు వివరించారు. ప్రస్తుతం కుడి, ఎడమ విద్యుత్ కేంద్రా లలో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశామని చెప్పారు. అదేవిధంగా ఎస్సారెస్పీకి 2049 క్యూసెక్కుల వరద జలాలు వస్తున్నాయి.



జూరాల డ్యామ్ నుంచి మూడు గేట్ల ద్వారా నీటి విడుదల అవుతున్న దృశ్యం

## రాజకీయాల్లో చేరే ప్రసక్తిలేదు.. సీఎం పదవిపైనా ఆసక్తిలేదు

### బిసిసిఐ మాజీ చీఫ్ సౌరవ్‌గంగూలీ

కోల్‌కతా, జూన్ 22: బీసీసీఐ మాజీ ఛైర్మన్, మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ రాజకీయ అరంగేట్రంపై స్పష్టత ఇచ్చారు. రాజకీయాల్లో తాను చేరే ప్రసక్తేలేదని తేల్చి చెప్పా రు. వచ్చే ఏడాది పశ్చిమ బెంగాల్ ఎన్నికలు జరు గుతున్నవేళ ఏమైనా రాజకీయ పార్టీలోచేరాలని భావిస్తున్నారా అన్న ప్రశ్న కు దిరునవ్వుతో నాకు ఆసక్తిలేదన్నారు. ఒక వేళ సీఎం పదవిని ఇస్తానని హామీ ఇస్తే అన్న మరో ప్రశ్నకు కూడా ఆయన తనకు ఆసక్తిలేదని స్పష్టంచేశారు. అయితే టీమిండియా జట్టుకు కోచ్‌గావనిచేసేందుకు సంసిద్ధత వ్యక్తంచేశారు. 2018-19, 2022-23 మధ్య ఢిల్లీక్యాపిటల్స్ టీమ్ డైరెక్టర్‌గాపనిచేసిన గంగూలీ టీమిండియా కోచ్‌గా ఉండటంపై స్పందించారు. తాను వేర్వేరు ప్రాంతాల్లోపనిచేసినందువల్ల దీనిపై నిజంగా ఎప్పుడూ ఆలోచించలేదన్నారు. 2013లోనే పోటీతత్వ క్రికెట్‌కు ముగింపు చెప్పాను. ఆపై బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలుచేపట్టినట్లు తెలిపారు. ఆ సమయంలో మహిళా క్రికెట్‌ను ప్రోత్సహించడంద్వారా భారత క్రికెట్‌కు అతిపెద్ద సహకారం అందించడమనేది ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు. టీమిండియా కోచ్‌అయితే మరింతసహకారం ఇవ్వచ్చుకదా అన్న మీడియా ప్రశ్నకు బదులిస్తూ చూద్దాం మున్ముందు ఏంజరుగుతుందో చూడాలి. నావయసు కేవలం 53 అందువల్ల ఏంజరుగుతుందోచూద్దాం. నేను దానికి సిద్ధంగానే ఉన్నాను. అది ఎక్కడివరకూ వెళుతుందో చూద్దామని జవాబిచ్చారు. ప్రస్తుత కోచ్‌గౌతమ్ గంభీర్‌పై ప్రశంసలుకురిపించారు. గంభీర్ తన సీనియర్లపట్ల ఎంతో గౌరవంతో ఉండేవాడని తాను ఆడినరోజులు గంగూలీ గుర్తుచేసుకున్నారు. కోచ్‌గా అతడు దాదాపు ఏడాది మాత్రమే అయిందని, అతడు తన వృత్తిపట్ల ఎంతో ఇష్టంతోపనిచేస్తున్నాడన్నారు.

23-6P g7exHMNWJQE.qxd:23-6P g7exHMNWJQE.qxd 01/01/01 8:13 AM Page 1



# అద్భుత ప్రగతితో ప్రపంచ దేశాలనే ఆశ్చర్యపరిచిన మోడీ

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి,ఎంపి ఈటల

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జూన్ 22, ప్రభాతవార్త:** అభివృద్ధిలో దేశం ఎలా ముందుకు వెళ్ళాలో ప్రపంచానికి తెలిసేలా మోడీ ప్రభుత్వం పని చేస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.. అప్పుడు పాకిస్థాన్ ఆడిందే ఆటగా ఐఎస్ఐ ఏజెంట్ల ద్వారా దేశాన్ని అంతలాకుతలం చేసిందని.. అప్పుడు లుంబినీపార్క్, గోకుల్ చాట్, దిల్‌సుఖ్‌నగర్‌లో బాంబు పేలుళ్లు జరిగాయని అన్నారు. ఏడాదిగా మల్కాజ్గిరి పార్లమెంట్లో ఈటెల రాజేందర్ చేసిన అభివృద్ధిని వివరించడానికి ఈ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ 11 ఏళ్లుగా మోడీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. 11 ఏళ్ల పరిపాలన చేయడానికి ప్రజలు ఆమోదం తెలిపిన ప్రభుత్వం మోడీ ప్రభుత్వమని కొనియాడారు. మరో 11 ఏళ్ల మోడీ పరిపాలన ప్రజలు కోరుకుంటున్నారని.. యూపీఏ ప్రభుత్వంలో ఏ వార్త చూసినా కుంభకోణాలు, అవినీతి పై వార్తలు వచ్చేవన్నారు. అందుకే 2014 లో దేశ ప్రజలు అవినీతి ప్రభుత్వం కాదని, మోడీని ప్రధానిగా చేశారని తెలిపారు. ఏ ఒక్క రోజు కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వంపై అవినీతి జరిగినట్లు వార్తలు రాలేదని చెప్పారు. అప్పట్లో మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో రిమోట్ కంట్రోల్ ప్రభుత్వం ఉండేదని, అప్పుడు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉండేదని విమర్శించారు. ఇప్పుడు అద్భుతమైన పరిపాలన ప్రజలు చూస్తున్నారన్నారు. అప్పుడు ఉగ్రవాద దాడి జరిగితే పోలీసులు కూడా ఏమి చేయలేని పరిస్థితి ఉండేదని.. కానీ, మోడీ ప్రభుత్వంలో ఉగ్రవాద దాడికి సర్జికల్ స్ట్రైక్ చేసిందని చెప్పారు. మొన్న కూడా ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రధాని మోడీ మన సత్తా ఏంటో ప్రపంచానికి చూపించారని కొనియాడారు. అమెరికాను తలతన్నే విధంగా మన దేశంలో రోడ్లు నిర్మించారని.. జాతీయ రహదారులను అనుసంధానం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికి సొంతమన్నారు. మోడీ మాన రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేశారన్నారు. మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యుత్ సరఫరా అందిస్తున్నామన్నారు. అనంతరం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ శ్యామప్రసాద్ ముఖర్జీ దగ్గర నుండి మోడీ వరకు సాధించిన విజయాలన్నీ ఎగ్జిబిషన్ లో పెట్టాం. నేను ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు మోబాతో అనేకసార్లు సమావేశం అయ్యాము. బీళీగి అమలు తీరు పరిశీలనకోసం ఆస్ట్రేలియ వెళ్ళాము. వాళ్ళు మా దేశంలో అక్షరాస్యత ఎక్కువ, టాక్స్ ఎక్కువ కడతారు, రాజకీయ చైతన్యం ఉంది మీదగ్గర ఇవేమీ లేదు మీరెలా అమలు చేస్తారు, అమలు చేస్తే మా ప్రభుత్వం కూలిపోయింది అని చెప్పారు. మోడీ గారు పవర్ ఓరియెంటెడ్ కంటే పీపుల్ ఓరియెంటెడ్ మనిషి అని మేము చెప్పాము. జీఎస్టీ ని అమలు చేసే దమ్ము కాంగ్రెస్ కి లేకపోతే మోడీ గారు అమలు చేసి చూపించారు. అప్పుడు టాక్స్ 73 వేల కోట్లు వస్తె 2.40 లక్షల కోట్లకు పెరిగింది. మోడీ చేతులు ఊపి నాయకుడు కాలేదు చెమటోడ్చి కష్టపడ్డారు. కరోనా సమయంలో పలుదేశాల అధ్యక్షులు కంటతడి పెడితే మోడీ భారత ప్రజలకు ధైర్యం నింపారు. 81 కోట్ల మందికి ఐదు కిలోల బియ్యం పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, చిత్రంలో మంత్రి దామోదర రాజనర్సింహ, ఆస్పత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ

# 25 యేళ్లు పూర్తి చేసుకున్న బసవతారకం కేన్సర్ ఆస్పత్రి

## వార్షికోత్సవంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (పంజగుట్ట), జూన్ 22, ప్రభాతవార్త :** అందరూ బాగుంటే సమాజం కూడా బాగుంటుందని, అలా కేన్సర్ రోగంతో బాధపడుతున్న వారికి సాంత్వన చేకూర్చడం ద్వారా బసవతారకం ఆస్పత్రి ముందుకు సాగుతుందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ వ్యాఖ్యానించారు. ఆదివారం బసవతారకం ఆస్పత్రి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఇలా ఓ మంచి సంస్థ 25వ వార్షికోత్స వాలకు హాజరుకావడం ఎంతో సంతోషమని, ఆరోగ్య భారత్‌ను అందించ డంలో హాస్పిటల్ చేస్తున్న కృషి భవిష్యత్‌లో కూడా కొనసాగించాలని ఆయన సూచించారు. ఆస్పత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ గ్రేట్ హీరో విత్ ఏ మిషన్ అని కొనియాడారు. మరో అతిథిగా వచ్చిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలకు అను గుణంగా రూపుదిద్దుకున్న హాస్పిటల్ ఎందరో కేన్సర్ రోగులకు కొత్త జీవనాన్ని అందించడంలో ముందంజలో ఉందన్నారు. రాష్ట్రంలో నానాటికీ కేసులు పెరుగుతున్నాయని, ప్రభుత్వం ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోనుందని ఆయన వివరించారు. బసవతారకం చైర్మన్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ హాస్పిటల్ అభివృద్ధిలో స్వర్గీయ పోలవరపు తులసీదేవి, కోడెల శివప్రసాదరావు, నారా చంద్రబాబునాయుడు, టాటా సొరాబ్జీ ట్రస్ట్ వంటి ఎందరో దాతలు ఇచ్చిన విరాళాల ద్వారా అందించిన సహాయ సహకారాలతో ఆస్పత్రి నేడు ద్విగ్విజయంగా 25 వసంతాలు పూర్తి చేసుకుంటుందన్నారు. 2000 సంవత్సరంలో ప్రారంభమైన ఈ ఆస్పత్రి నేడు దేశంలోనే అత్యున్నత శ్రేణి హాస్పిటల్‌గా రూపాంతరం చెందిందన్నారు. ఎన్నో ఛాలెంజింగ్ కేసులకు చికిత్స అందించి వారి జీవితాలలో వెలుగు నింపామని, అదే మా అమ్మ కోరిక అని దానిని పూర్తి చేయడం గర్వకారణమని ఆయన తెలిపారు. ఇందుకు సహకరించిన తెలుగు రాష్ట్రాల దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# యుజిసి నెట్-2025 అడ్మిట్‌కార్డులు విడుదల

## 25 నుంచి 29 వరకు పరీక్షలు

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) అధ్వర్యంలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)-2025కి సంబంధించిన అడ్మిట్ కార్డులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) విడుదల చేసింది. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్(జెఆర్‌ఎఫ్) అవార్డుతోపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్, పీహెచ్‌డీ ప్రవేశాల కోసం యుజిసి నెట్‌ను ప్రతి ఏడాది జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. యుజిసి నెట్-2025 అడ్మిట్ కార్డులను ఎన్‌టిఏ ఆదివారం విడుదల చేసింది. అభ్యర్థులు ఎన్‌టిఏ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి డౌన్‌లోడ్ చేసుకోవచ్చుని సంస్థ తెలిపింది. ఈ నెల 25 నుంచి 29 వరకు రెండు షిఫ్టుల్లో యుజిసి నెట్ పరీక్షలు జరగనున్నాయి. మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగనుండగా.. రెండో సెషన్ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుంది. అడ్మిట్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవడానికి అభ్యర్థులు తమ అప్లికేషన్ నెంబర్‌తోపాటు పుట్టిన తేదీలను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి యుజిసి నెట్‌కి అభ్యర్థులు హాజరుకానున్నారు.

# టీచర్లకు పర్యవేక్షణ బాధ్యతలు సరైన నిర్ణయం కాదు

## తక్షణమే విరమించుకోవాలని ఎస్‌టియు టిఎస్ డిమాండ్

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణా బాధ్యతలను ఉపాధ్యాయులకు అప్పగించటం సరైన నిర్ణయం కాదని ఎస్‌టియు టిఎస్ మండిపడింది. ఈ నిర్ణయంతో విద్యారంగా సంక్షోభానికి దారి తీస్తుందని.. వెంటనే ఈ ఉత్తర్వులను విరమించుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు పర్వత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల పనితీరును పర్యవేక్షించడానికి ఎస్‌జిటి, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించి.. వారికి పర్యవేక్షణా బాధ్యతలు అప్పగించడం సరికాదని.. ఇది విద్యారంగ తిరోగమన చర్య అని విమర్శించారు. 629 మండలాలు 1,817 క్లస్టర్ల పరిధిలో ఉన్న 24,146 పాఠశాలలను తనిఖీ చేయడానికి పది సంవత్సరాలు అనుభవం ఉన్న సుమారు రెండు వేలకుపైగా ఉపాధ్యాయులకు తనిఖీ బాధ్యతలు అప్పగించి విద్యా సంవత్సరం పొడవునా వారిని తనిఖీ బాధ్యతలలో ఉంచడంవల్ల, వారు సేవలందిస్తున్న ఆయా పాఠశాలలలో బోధన స్తంభించి పోతుందని.. ఫలితంగా విద్యా ప్రమాణాలు మరింత కుంటుపడతాయన్నారు. ప్రభుత్వం రాష్ట్రమంతా అన్ని పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుకు చర్యలు తీసుకుంటామని చెబుతూనే .. ఇలాంటి చర్యలకు పాల్పడడం అనాలోచితమన్నారు. కామన్ సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించి పూర్తిస్థాయి మండల విద్యాధికారు (ఎంఈవో)లను, ఉప విద్యాశాఖ అధికారు(డిప్యూటీ డిఈవో)లను, జిల్లా విద్యాశాఖాధికారు (డిఈవో)లను నియమించి పాఠశాలల పర్యవేక్షణ కొనసాగించాలని డిమాండ్ చేశారు. తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయిస్తూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పాఠశాలల్లో వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండడంవల్ల బోధన కుంటుపడుతుందని.. వెంటనే డీఎస్సీ ప్రకటించి ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టాలని పర్వత రెడ్డి, సదానంద్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# త్వరలో నూతన జిపి, అంగన్‌వాడీ భవనాలకు శంకుస్థాపన

## వేగంగా స్థలాల గుర్తింపు పూర్తి

## మొదటి త్రైమాసికంలోనే రికార్డు స్థాయిలో స్థలాల సేకరణ

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** ప్రతి మండలానికి రెండు గ్రామ పంచాయతీ భవనాలు, మరో రెండు అంగన్వాడీ భవనాల చొప్పున నిర్మించాలని టార్గెట్ పెట్టుకున్న తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆ దిశలో వేగంగా అడుగులు వేస్తుంది. భవనాల నిర్మాణం కోసం అవసరమైన స్థలాల గుర్తింపును వేగంగా పూర్తి చేస్తుంది. గత ఏడాది నవంబర్ లో టార్గెట్ పెట్టుకోగ..స్థలాల గుర్తింపు, అప్పగింత లో జాప్యం కారణంగా అనుకున్న స్థాయిలో భవనాల నిర్మాణాలు పూర్తి కాలేదు. ఆ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచే జీపీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యంగా మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధ తీసుకుని భవన నిర్మాణాల కోసం స్థలాలు సేకరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడమే కాకుండా, ఎప్పటి కప్పుడు పంచాయతీ రాజ్ కమిషనరేట్ అధికారులు,జిల్లా డీఆర్డీఏలతో సమీక్షలు నిర్వహిస్తూ వచ్చారు.దీంతో మొదటి త్రైమాసికంలోనే గణనీకంగా భవనాల నిర్మాణం కోసం స్థలాలను గుర్తించారు. మొత్తం ఈ ఏడాది 1148 అంగన్వాడీ భవనాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకోగా... ఇప్పటికే 813 అంగన్వాడీ భవనాల నిర్మాణం కోసం స్థలాలను గుర్తించారు. మరో 98 చోట్ల స్థలాలను గుర్తించాల్సి ఉంది.మిగిలిన భవనాలకు సంబంధించి గతంలో భవనాల నిర్మాణం మొదలుపెట్టగా నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి.ఇక జీపీ భవనాలకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరం లో ప్రతి మండలానికి రెండు చొప్పున మొత్తం 1144 జీపీ భవనాల నిర్మాణం పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకోగా మొదటి త్రైమాసికం ముగియక ముందే 549 గ్రామాల్లో స్థలాలను గుర్తించారు. మిగిలిన 84 చోట్ల ఇంకా స్థలాలను గుర్తించాల్సి ఉంది. మిగిలిన గ్రామాల్లో జీపీ భవనాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. అయితే ప్రధానంగా యాదాద్రి భువనగిరి. వికారాబాద్, సంగారెడ్డి వంటి హైదరాబాద్ చుట్టు పక్కల జిల్లాలు.. ఏజెన్సీ ప్రాంతాలున్న ఆదిలాబాద్, నిర్మల్ వంటి జిల్లాల్లో స్థలాల గుర్తింపునకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ గ్రామీనాభివృద్ధి డైరెక్టర్ జీ సృజన జిల్లా కలెక్టర్లతో ప్రత్యేకంగా మాట్లాడుతూ..స్థలాల గుర్తించి అప్పగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మరి కొద్ది రోజుల్లో స్థల సేకరణ పూర్తవుతుందన్న నమ్మకంతో అధికారులున్నారు. అయితే జీపీ భవనాలు, అంగన్వాడీ భవనాలకు యునిక్ మోడల్ ఉండాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారి చేసారు.

రాష్ట్రంలో ఎక్కడికెల్లినా ఆయా భవనాలను చూడగానే ప్రజలు అవి జీపీ భవనాలని, అంగన్వాడీ భవనాలని గుర్తించేలా ఉండేలా డిజైన్ రూపొందించాలని ఆదేశించారు. దీంతో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం జీపీ భవనాలకు, అంగన్వాడీలకు వేరు వేరుగా డిజైన్లు రూపొందిస్తున్నా రు. ఉపాధి హామీ నిధుల ద్వారా ఒక్కో పంచాయతీ భవన నిర్మాణ కోసం రూ. 20 లక్షలు ఖర్చు చేయనున్నారు. ప్రణాళిక బద్ధంగా పనిచేయడం ద్వారా వచ్చే మార్చి నాటికి మొత్తం 1148 జీపీ భవనాలు,1148 అంగన్వాడీ భవనాలను నిర్మించనుంది తెలంగాణ ప్రభుత్వం. దీంతో నూతన జీపీ భవనాలు,అంగన్వాడీ భవనాలతో పల్లెలు కొత్త రూపు సంతరించుకోనున్నాయి. పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కస్థలాల గుర్తింపు ప్రక్రియ చివరి దశలో ఉన్న నేపథ్యంలో, త్వరలో నూతన భవనాలకు శంకుస్థాపన చేస్తామని పంచాయతీ రాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. చివరి త్రైమాసికంలో భవనాల నిర్మాణాలు చేపట్టడం వల్ల పనులు పెండింగ్ లో మిగిలిపోతున్నాయన్నారు.అందుకే ఈ దఫా మొదటి త్రైమాసికంలో స్థలాల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేస్తున్నామని,యునిక్ డిజైన్ తో త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు.నూతన జీపీలు, అంగన్వాడీ భవనాల కోసం వేగంగా స్థలాలు గుర్తించడానికి కృషి చేసిన శాఖ అధికారులను,జిల్లా కలెక్టర్లను అభినందిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# టిఎంసిలు, క్యూసెక్కులంటే తెలియని వాళ్లు

# కాళేశ్వరం గురించి మాట్లాడడం సిగ్గుచేటు

## 'తెలంగాణ జలవనరులు-వ్యవసాయం-నాడు, నేడు, రేపు'పై

## రౌండ్‌టేబుల్ సమావేశంలో మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ సోషల్ ఫౌండేషన్(టిఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ప్రసంగిస్తున్న మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్న 22, ప్రభాతవార్త:** నీటి పారుదల రంగానికి సంబంధించి టిఎంసి, క్యూసెక్, ప్రాజెక్ట్ అంటే తెలియని వాళ్లు కాళేశ్వరం గురించి మాట్లాడడం సిగ్గుచేటని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ సోషల్ ఫౌండేషన్(టిఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ ఒంటెద్దు నర్సింహారెడ్డి అధ్యక్షతన 'తెలంగాణ జలవనరులు-వ్యవసాయం-నాడు, నేడు, రేపు' అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. తొంబై శాతం పూర్తి అయిన పాల మూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికీ సమీక్షించకపోగా ఆ ప్రాజెక్టును సందర్శించిన పాపాన పోలేదన్నారు. పరిపాలన వైఫల్యం వల్లనే ప్రకృతి విపత్తులు వస్తున్నాయని, ఇందుకు తాత్కాలిక ఉపశమనం కోసం ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలే ఇందుకు కారణమన్నారు. తెలంగాణ ఉదారత్వన్ని ఆసరాగా తీసుకొని కొంతమంది కుట్రలు చేస్తున్నారన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, సాగునీటి రంగనిపుణులు శ్రీధర్‌రావు దేశ్‌పాండే, ప్రముఖ పాత్రికేయులు పరాంకుశం వేణుగోపాల స్వామి, తెలంగాణ గ్రంథాలయ పరిషత్ పూర్వ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్, విశ్రాంత ఇంజనీర్ల సంఘం ప్రధాన కార్యదర్శి తన్నీరు వెంకటేశం, తెలంగాణ కల్లుగీత కార్పొరేషన్ పూర్వ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, ముక్యాల రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో చేసిన తీర్మానాలను నరసింహారెడ్డి వివరించారు. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టును కేంద్రం తక్షణమే ఆపాలన్నారు. రైతుల ఆత్మహత్యలను నివారించడంతో పాటు ఆ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, కోతలు లేని విద్యుత్తు సరఫరా చేయాలని, రైతాంగంపై పెట్టిన అక్రమ అరెస్టులు, కేసులను ఖండిస్తూ వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేసింది. కేంద్రం వెంటనే తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు వెంటనే ఇవ్వాలని కోరింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తూ కేంద్రం ప్రకటన చేసేవరకు పోరాటం చేయాలని తీర్మానించింది.

# మిగిలిపోయిన భాషా పండితులను అప్‌గ్రేడ్ చేయాలి

## ఎంపి మల్లు రవికి ఆర్‌యుపిపి టిఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గతంలో చేపట్టిన పండితుల అప్‌గ్రేడేషన్‌లో మిగిలిపోయిన వారిని స్కూల్ అసిస్టెంట్స్‌గా అప్‌గ్రేడ్ చేయాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్(ఆర్‌యుపిపి టిఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శానమోని నర్సింహులు, రాష్ట్రన ప్రధాన కార్యదర్శి శశి యాదవ్ ఆదివారం గాంధీభవన్‌లో కలిసి విజ్ఞప్తి చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆర్‌యుపిపి టిఎస్ కోర్ కమిటీ సమావేశం శానమోలు నర్సింహులు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కోర్ కమిటీ సభ్యులు ఎంఎన్ విజయ్ కుమార్, లెంకల రాంరెడ్డి, గోపాల్‌జీ, సుధాకరాచారి, వెంకటస్వామి, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం కోర్ కమిటీ సభ్యులు నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవిని కలిసి భాషా పండితుల మిగిలిపోయిన అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని కోరారు. సంఘ పటిష్టతకు పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడంతోపాటు సంఘం అభివృద్ధికి తీసుకోవల్సిన పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేసినట్టు నర్సింహులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పదోన్నతులు పొందకుండా మిగిలిపోయిన భాషా పండితులను అప్‌గ్రేడ్ చేయాలని ఎంపి మల్లు రవిని కలిసి విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో అప్‌గ్రేడ్ కాకుండా మిగిలిపోయిన 800 మంది ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న భాషాపండితులను అప్‌గ్రేడ్ చేయాలని వినతి పత్రంలో కోరినట్టు తెలిపారు. సమస్య తీవ్రతను విన్న అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. సమస్య పరిష్కారం అయ్యే విధంగా తనవంతు సహకారం అందిస్తానని మల్లు రవి హామీ ఇచ్చినట్టు ఆర్‌యుపిపి టిఎస్ నాయకులు తెలిపారు.

# భైంసాలో భారీచోరీ.. తాళం వేసిన ఇంటికి కన్నం వేసిన దుండగులు

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని రాహుల్ నగర్ హనుమాన్ మందిర్ ప్రాంతంలో శనివారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు తాళం వేసిన ఇంట్లో చొరబడి బీరువా బద్దలు కొట్టి 31 తులాల బంగారు నగలతో పాటు 70 వేల రూపాయల నగదును చోరీ చే శారు. స్థానికంగా నివసించే మచ్చ గజ్జారాం, పంచపూల దంపతులు శుక్రవారం మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి నర్సాపూర్ (జి) గ్రామంలోని తమ బంధువుల ఇంటికి వెళ్లారు. అయితే తాళం వేసి వున్న గజ్జారాం ఇంటిని దుండగులు ముందుగా పసిగట్టి శనివారం అర్ధరాత్రి వేళ వచ్చి తాళాలు పగులగొట్టారు. అనంతరం ఇంట్లోని బీరువాను బద్దలు కొట్టి అందులోని 31 తులాల బంగారు నగలు, 70 వేల రూపాయల నగదును దోచుకుని పారిపోయారు.

ముగ్గురు దుండగులు ము ఖాలకు ముసుగులు ధరించినట్లు ఇంటి వద్ద వున్న సిసి కెమెరాల్లో వుంది. కాగా ఆదివారం ఉదయం గజ్జారాం ఇంటి తాళాలు బద్దలు కొట్టి వుండడాన్ని గమనించిన స్థానికులు దీనిపై ఆయనకు సమాచారం అందించారు. ఈ విషయం తెలిసిన వెంటనే గజ్జారాం వెంటనే తన ఇంటికి వచ్చి చూడగా దోపిడి జరిగినట్లు గుర్తించి దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశార. ఘటనా స్థలికి క్లూస్ టీంను, పోలీసు జాగిలాలను రప్పించి కొన్ని ఆధారాలను సేకరించారు. పాత నేరగాళ్లే ఈ దోపిడికి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. భైంసా పోలీసులు ఈ కేసును విచారిస్తున్నారు.

# కార్పొరేషన్లలో గ్రామాల విలీనంతో తగ్గనున్న ఎంపిటిసిల సంఖ్య

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు రేవంత్ సర్కార్ సిద్ధమవుతోంది.జూలై చివరి నాటికి ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎంపీటీసీ స్థానాల సంఖ్య తగ్గనుందని సమాచారం.కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడం,కార్పొరేషన్లలో గ్రామాలు విలీనం కావడం దీనికి కారణమనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రస్తుతం 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, ఆ సంఖ్య తగ్గుతుందని అధికారులు తెలిపారు. పంచాయత్ రాజ్ శాఖ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తోంది.తెలంగాణలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తుంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.. ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడమే ఆలస్యం అని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది.జూలై చివరి నాటికి గ్రామాలకు కొత్త పాకమండలి కొలవుదీరనుందని అధికారులు చెబుతున్నారు. ఇక గ్రామాల్లో స్థానిక సంస్థల సందడి అప్పుడే మొదలయ్యింది. ఇదిలా ఉంటే తాజాగా ఒక ఆసక్తికర వార్త ప్రచారం అవుతుంది. ఇంతకు అది ఏంటంటే.. తెలంగాణలో ఎంపీటీసీ స్థానాలు తగ్గబోతున్నాయని సమాచారం.తెలంగాణ రాష్ట్రంలోని 566 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎలక్షన్ నిర్వహించేందుకు పంచాయత్ రాజ్ శాఖ రెడీ అవుతోంది. దీనికి సంబంధించి తుది జాబితా ఖరారు చేసింది. ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్ల అమలు వంటి అంశాలను ఓ కొలిక్కి తెచ్చే పనిలో బిజీగా ఉంది. దీనితో పాటుగా.. తెలంగాణలో ఎంపీటీసీల స్థానాల సంఖ్యను కూడా ఫైనల్ చేయనున్నారు అధికారులు. ఇప్పటి వరకు తెలంగాణలో 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఇప్పుడు ఆ సంఖ్య తగ్గుతుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. తెలంగాణలో ఎంపీటీసీ స్థానాలు తగ్గనున్నాయి.కారణం ఇటీవల రాష్ట్రంలో కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు చేశారు. అంతేకాక కార్పొరేషన్ సమీపంలోని గ్రామాలను వాటిలో విలీనం చేశారు. దీంతో పాటుగా మేడ్చల్జిల్లా మొత్తాన్ని అర్బన్ ప్రాంతంగా మార్చడమే కాక.. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి మండలాలన్నింటినీ మున్సిపాలిటీలుగా మార్చారు. దీంతో ఎంపీటీసీ సభ్యుల సంఖ్య తగ్గనుందని తెలుస్తుంది. 2019లో 32 జిల్లా పరిషత్ చైర్మన్లు, 539 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. ఈ సారి 31 జిల్లా పరిషత్,566 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎలక్షన్స్ జరగనున్నాయి. రాష్ట్రంలో అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 33 జెడ్పీటీసీ స్థానాలు ఉండగా నిజామాబాద్‌లో31, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో 26, కామారెడ్డిలో 25 స్థానాలు ఉన్నాయి. అతి తక్కువగా పంచాయతీరాజ్శాఖ మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తోన్న ములుగు జిల్లాలో కేవలం 10 జెడ్పీటీసీ స్థానాలే ఉన్నాయి. ఆ తర్వాత వరంగల్‌లో 11 స్థానాలున్నాయి. రాష్ట్రంలో ఎక్కువ జిల్లాల్లో 12 నుంచి 15 మధ్యనే జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. ఈ విధంగా ఉమ్మడి తెలంగాణలోని పది జిల్లాలు ఉన్నట్టు అధికారుల లెక్కలను బట్టి స్పష్టమైందనే అభిప్రాయం వ్యక్తమైంది.

# పంచాయతీ సంఘటన్ కీలకంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పనిచేయాలి

## ఎఐసిసి ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్.. ఎంపి మల్లు రవి భేటీ

## 24న క్రమశిక్షణా కమిటీ సమావేశం

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** పంచాయతీ సంఘటన్ స్థానికసంస్థల ఎన్నికల్లో పనిచేయాలని మీనాక్షి నటరాజన్ కోరారు.రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ సమావేశం చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ అధ్యక్షతన గాంధీ భవన్ లో ఆదివారం జరిగింది.ఈ సమావేశం లో ఎఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, సంఘటన్ జాతీయ అధ్యక్షులు సునీల్ పన్వర్ తది తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సంఘటన్ కీలక బాధ్యతలు తీస్కొని పని చేయాలని సూచించారు. గ్రామ పునాది నుంచి పార్టీని బలోపేతం చేయడానికి బూత్‌లెవల్ కార్యకర్తల సహకారం తీసుకోవాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ లౌకిక తత్వాన్ని ప్రజలకు వివరించి వారి అభిప్రాయాలు కాంగ్రెస్ భావాజాలంకు అనుకూలంగా కూడగట్టుకోవడానికి పంచాయతీసంఘటన్ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని దేశంలో జరుగుతున్న వివిధ రాజకీయ పరిణామాలను వారికి తెలిపి ఈ పరిస్థితిలో రాహుల్‌గాంధీ నాయకత్వం బలోపేతం చేస్తేనే అన్ని రకాల రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందనే సంకేతం ప్రజలకు బలంగా పంపించాలని ఆమె కోరారు. సునీల్ పన్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంఘటన్ పునర్ వ్యవస్తీకరణ చేస్తామని అన్నారు. మీనాక్షి నటరాజన్‌తో మల్లు రవి ఆదివారం గాంధీభవన్‌లో భేటీ అయ్యారు. ఈ నెల 24న ఉదయం 10 గంటలకు గాంధీ భవన్‌లో క్రమశిక్షణ కమిటీ సమావేశం జరగనుంది. ఈ సమావేశాన్ని నిర్వహించాలని మీనాక్షి నట రాజన్ సూచించారు. పలు నియోజక వర్గాల్లో క్రమశిక్షణ అంశాలకు సంబంధించిన ఫిర్యాదులపై మీనాక్షితో మల్లు రవి చర్చించారు.

**సినిమా డైలాగులు రాజకీయాల్లో చెల్లుబాటు కాదు: ఎంపి మల్లు రవి**

సినిమా డైలాగులు రాజకీయాల్లో చెల్లుబాటు కావని పార్లమెంట్ సభ్యులు మల్లురవి అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో మల్లు రవి మీడియాతో మాట్లాడుతూ రాజుల కాలంలో రప్పా రప్పా ఆడించేది ఉండేదని అన్నారు. ఇప్పుడు ఉన్నది ప్రజాస్వామ్యమని ఇక్కడ రప్పా రప్పా అంటే చెల్లదని మల్లు రవి వార్నింగ్ ఇచ్చారు. వ్యక్తిగత కక్షలకు ప్రజాస్వామ్యంలో తావు లేదని అన్నారు. బిఆర్‌ఎస్ నేతలను హెచ్చరిస్తూ ఈ డైలాగులు వినడానికి బాగుంటాయని కానీ రాజకీయాల్లో చెల్లవని హెచ్చరించారు.

బిఆర్‌ఎస్ పరిస్థితి లోకల్ బాడీ ఎన్నికల్లో తెలుతుందని మల్లు రవి చెప్పారు. బిఆర్‌ఎస్ వంటి పార్టీలకు కాంగ్రెస్ భయపడదని హెచ్చరించారు. వరంగల్ జిల్లాకు సంబంధించిన అంశం తన దృష్టికి వచ్చిందని అన్నారు. టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్‌లను అడిగి సమస్య తెలుసుకుంటానని చెప్పారు. ఆ సమస్యలను తెలుసుకొని పార్టీ లైన్ ప్రకారం ముందుకు వెళ్తానని తెలిపారు. వరంగల్, గజ్వేల్ రెండు ప్రాంతాల నుంచి హై కమాండ్‌కి ఫిర్యాదులు వచ్చాయనివాటిపై పరిశీలన చేస్తామని మల్లు రవి పేర్కొన్నారు ..

# ఆదిలాబాద్ జిల్లాలో బాలికను వేధించిన కేసులో ఎనిమిది మంది అరెస్టు

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లా గుడిహథ్నూర్ పోలీసు స్టేషన్ పరిధిలో మైనర్ బాలికను లైంగికంగా వేధించిన కేసులో ఎనిమిది మంది యువకులను పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక గుడిహథ్నూరు ప్రాంతానికి చెందిన మైనర్ బాలికతో అదే ప్రాంతానికి చెందిన 22 ఏళ్ల యువకుడు న్యూడ్ ఫోన్ కాల్ చేసి, ఆ బాలికను కూడా అదే విధంగా మాట్లాడించాడు. అనంతరం దీనిని అతను రికార్డ్ చేసి తన స్నేహితులకు ఫార్వర్డ్ చేశాడు. అనంతరం అందరు కలిసి ఆ బాలికను వేధించడంతో పాటు తమతో గడపాలని కోరారు. దీంతో ఆ బాలిన జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలపగా వారు దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మొత్తం ఎనిమిది మంది యువకులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. వీరి వద్ద నుంచి ఏడు సెల్‌ఫోన్లను జప్తు చేశారు.

23-6pg10.qxd:23-6pg10.qxd 01/01/01 7:09 AM Page 1



## క్వీన్స్ క్లబ్ ఛాంపియన్‌షిప్‌లో..
# ఫైనల్స్‌కు అల్కారాజ్, లెహెకా



**న్యూఢిల్లీ:** క్వీన్స్ క్లబ్ ఛాంపియన్‌షిప్-2025లో టాప్ సీడ్ కార్లోస్ అల్కారాజ్ దూసుకుపోతూ విజయపరంపర కొనసాగిస్తున్నాడు. టోర్నీమెంట్ సెమీఫైనల్లో అల్కారాజ్ తోటి స్పానియార్డ్ రాబర్టో బటిస్టా అగుట్‌ను ఓడించాడు. ఇదే సమయంలో జిరి లెహెకా హోమ్ ఫేవరెట్ జాక్ డ్రేపర్‌ను ఓడించాడు. 2023లో ఇదే ఈవెంట్‌లో తన తొలి గ్రాస్‌కోర్ట్ టైటిల్‌ను గెలుచుకున్న ప్రపంచ నంబర్ 2 అల్కారాజ్, 37 ఏళ్ల బటిస్టా అగుట్‌ను 6-4, 6-4 తేడాతో ఓడించి తన కెరీర్‌లో 250వ విజయాన్ని నమోదు చేశాడు. 22 ఏళ్ల అల్కారాజ్ తన అజేయ పరంపరను 17 మ్యాచ్‌లకు విస్తరించాడు. అల్కారాజ్, హోమ్ ఫేవరెట్ జాక్ డ్రేపర్ మధ్య తుది పోరుపై బ్రిటిష్ అభిమానులు ఆశించారు, కానీ లెహెకా అతనితో తలపడి ఆ స్క్రిప్ట్‌ను 6-4, 4-6, 7-5 తేడాతో రెండవ సీడ్‌ను ఓడించి చెడగొట్టాడు. 23 ఏళ్ల లెహెకా, 15 సంవత్సరాల తర్వాత టాప్ లెవల్ గ్రాస్‌కోర్ట్ ఫైనల్‌కు చేరుకున్న తొలి చెక్ ఆటగాడు. ఇక ఎడమచేతి వాటం బౌలర్ డ్రేపర్ రెండవ సెట్ ప్రారంభంలోనే బ్రేక్ పాయింట్‌ను సేవ్ చేసి, 10వ గేమ్‌లో తన 23 ఏళ్ల లెహెక్కా సర్వీస్‌ను తొలిసారి బ్రేక్ చేసి మ్యాచ్‌ను సమం చేశాడు. లెహెకాకు 4-4తో బ్రేక్ వచ్చే మొదటి అవకాశం లభించడంతో, డిసైడర్‌లో ఇద్దరు ఆటగాళ్లు సర్వ్‌లో దృఢంగా ఉన్నారు, కానీ డ్రేపర్ తన ప్రత్యర్థిపై ఒత్తిడిని పెంచడానికి బతికిపోయాడు. అయితే, లెహెక్కా ఏమాత్రం వెనుకాడలేదు మరియు రెండు అద్భుతమైన పాసింగ్ షాట్‌లతో 55 వద్ద సర్వ్‌ను బ్రేక్ చేశాడు. దీనితో డ్రేపర్ కోర్టు వైపు ఎలక్ట్రానిక్ ప్రకటన బోర్డుపై కోపంతో తన రాకెట్‌ను ఢీకొట్టి కోడ్ ఉల్లంఘనకు పాల్పడ్డాడు.

# కెనడా సూపర్ విక్టరీ
## వరల్డ్ కప్ రేసులో 13వ జట్టుగా నమోదు



**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది జరగబోయే మెన్స్ టీ20 వరల్డ్ కప్ పోటీలకు మరో జట్టు అర్హత సాధించింది. ఇప్పటికే భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, ఐర్లాండ్, న్యూజిలాండ్, పాకిస్తాన్, సౌతాఫ్రికా, యూఎస్ఏ, వెస్టిండీస్ వరల్డ్ కప్ రేసులో నిలిచాయి. తాజాగా ఇప్పుడు సూపర్ విక్టరీతో కెనడా జట్టు వర్ల్డ్ కప్ పోటీలకు తన బెర్త్ ను కన్ ఫర్మ్ చేసుకుంది. 2026 టీ20 ప్రపంచ కప్‌లో చోటు దక్కించుకున్న 13వ జట్టుగా నిలిచింది. అమెరికాస్ రీజనల్ క్వాలిఫయింగ్ ఫైనల్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన కెనడా టి20 టోర్నమెంట్ లో స్థానం సంపాదించుకుంది. ఆదివారం జరిగిన క్వాలిఫయింగ్ ఫైనల్స్‌లో బహమాస్ పై కెనడా సూపర్ విక్టరీ కొట్టింది. తొలుత బహమాస్‌ను 57 పరుగులకే పరిమితం చేసిన కెనడా, స్వల్ప లక్ష్యాన్ని 5.3 ఓవర్లలోనే ఛేజ్ చేసింది. ఈ లీగ్‌లో వరుసగా 5 విజయాలతో కెనడా దుమ్మురేపి పాయింట్స్ టేబుల్ లో అగ్రస్థానంలో నిలిచింది. పురుషుల టీ20 వరల్డ్ కప్ 2026 పోటీలకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. ఈ మెగా టోర్నీకి ఇప్పటికే 12 జట్లు అర్హత సాధించాయి. భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, ఐర్లాండ్, న్యూజిలాండ్, పాకిస్తాన్, సౌతాఫ్రికా, యూఎస్ఏ, వెస్టిండీస్.. వరల్డ్ కప్ రేసులో నిలిచాయి. మరోవైపు భారత్, శ్రీలంక ఆతిథ్య దేశాలుగా ఉండటం వల్ల అవి కూడా అర్హత సాధించాయి. మరో 7 జట్లకు బెర్తులు ఖరారు కావాల్సి ఉంది. వీటిలో యూరోపియన్ క్వాలిఫయర్ ద్వారా 2, ఆఫ్రికా క్వాలిఫయర్‌లో ఫైనల్ చేరిన రెండు జట్లతో పాటు ఆసియా ఈఏపీ క్వాలిఫయర్‌లోని టాప్3 జట్లు వరల్డ్ కప్ పోటీలకు అర్హత సాధిస్తాయి. 20 జట్లతో జరిగే మొట్టమొదటి గి20 ప్రపంచ కప్ ఇదే కానుంది.





# హాకీ టోర్నీలో భారత్ ఓటమి
## పురుషుల, మహిళల జట్లపై బెల్జియం డబుల్ విక్టరీ

**న్యూఢిల్లీ:** భారతనపురుషుల, మహిళల హాకీ జట్లు బెల్జియం చేతిలో ఓటమి పాలయ్యాయి. భారత్ పురుషుల జట్టుపై 3-6 తేడాతో వరుసగా 7వ మ్యాచ్‌లోనూ ఓటమిపాలయింది. అలాగే మహిళల విభాగంలో భారత్ జట్టుపై 1-5 తేడాతో బెల్జియం హ్యాట్రిక్ విజయం సాధించింది. ఆంట్వెర్ప్‌లో జరిగిన పురుషుల మ్యాచ్‌లో భారత్ హాకీ జట్టు దారుణమైన ప్రదర్శనను కొనసాగించింది. ఆట మొదలైన 20 సెకన్లలోనే బెల్జియం రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకోవడంతో భారతదేశం మొదటి నిమిషంలోనే గోల్ చేసింది. దిల్‌ప్రీత్ సింగ్ (36వ నిముషం) మరియు మన్‌దీప్ సింగ్ (38వ నిముషం) గోల్స్ చేయడం ద్వారా భారత్ ఆధిక్యంలోకి వచ్చింది. ఇదే సమయంలోఅమిత్ రోహిదాస్ (56వ నిముషం) చేసిన మూడవ గోల్ భారత్‌ను పోటీలో నిలిపింది. అయితే బెల్జియం వేగంగా ప్రారంభించడంతో భారత్ జట్టు వెనుకబడిపోయింది, భారత్ గోల్‌ను నిలుపుకోవడంలో ఇబ్బంది పడింది. ఆట గమనానికి వ్యతిరేకంగా, అలెగ్జాండర్ హెండ్రిక్స్ హాఫ్ టైమ్‌కు ముందు పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చడంతో బెల్జియం తన ఆధిక్యాన్ని రెట్టింపు చేసుకుంది. బెల్జియం ప్లేయర్లు ఆర్థర్ వాన్ డోరెన్ (1వ నిముషం, 54వ నిముషం) చేసిన రెండు గోల్స్ మరియు అలెగ్జాండర్ హెండ్రిక్స్ (28వ నిముషం), రోమన్ దువెకోట్ (49వ నిముషం), థిబ్యూ స్టాక్‌బ్రోక్స్ (53వ నిముషం) మరియు టామ్ బూన్ (59వ నిముషం) చేసిన గోల్స్ బెల్జియం విజయాన్ని సాధించాయి. ఇక ఆంట్వెర్ప్‌లోని స్పోర్ట్‌సెంట్రమ్ విల్రిజ్సే ప్లీన్‌లో జరిగిన మరో మ్యాచ్‌లో భారత మహిళల జట్టు 1-5 తేడాతో ఆతిథ్య బెల్జియం చేతిలో ఓడిపోయింది. సలీమా టెటె అమ్మాయిలు మంచి ఆరంభంతో ఆరంభించారు కానీ ఆటుపోట్లను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో విఫలమయ్యారు. భారతదేశం తరపున దీపిక (6వ నిముషం) ఏకైక గోల్‌గా నిలిచింది, హెలెన్ బ్రాస్సియర్ (37వ నిముషం, 55వ నిముషం), లూసీ బ్రెయిన్ (41వ నిముషం), అంబ్రే బాలెంఘియన్ (54వ నిముషం), షార్లెట్ ఎంగిల్‌బర్ట్ (58వ నిముషం) బెల్జియం తరపున గోల్స్ చేశారు. ఆతిథ్య జట్టు మరింత బలంగా పుంజుకుంది, 17 పెనాల్టీ కార్నర్లు మరియు ఒక పెనాల్టీ స్ట్రోక్‌ను సాధించింది. ఈ ఓటమితో, రాబోయే మ్యాచ్‌లలో పరిస్థితులు అనుకూలించకపోతే భారతదేశం నిష్క్రమణకు గురయ్యే అవకాశం ఉంది.

# మనీషాకు తొలి ఆసియా టైటిల్
## నితీష్‌కు డబుల్ టైటిల్స్

**న్యూఢిల్లీ:** భారత్ యువ పారా షట్లర్లు మనీషా రామదాస్ తొలి ఆసియా టైటిల్‌ను, పారిస్ పారాలింపిక్ ఛాంపియన్ నితేష్ కుమార్ రెండు టైటిళ్లను కైవసం చేసుకున్నారు. రెండుసార్లు పారాలింపిక్ ఛాంపియన్‌గా నిలిచిన చైనాకు చెందిన యాంగ్ క్వియుక్సియాను ఫైనల్లో మనీషా ఓడించి సంచలన విజయం సంపాదించింది. థాయ్‌లాండ్‌లో ఆదివారం జరిగిన ఫైనల్‌లో మనీషా యాంగ్ క్వియాక్సియాను ఓడించి బంగారు పతకంతో పాటు, తన తొలి ఆసియా ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకుంది. 57 నిమిషాల పాటు జరిగిన మూడు గేమ్‌ల (21-18, 17-21, 21-15) హోరాహోరీ పోరులో యాంగ్‌తో జరిగిన ఏడవ మ్యాచ్‌లో మనీషా తొలిసారి విజయం సాధించింది. మహిళల సింగిల్స్ ఎస్‌యు5 విభాగంలో బంగారు పతకాన్ని గెలుచుకుంది. మనీషాకు తొలి ఆసియా టైటిల్ కోసం సానుకూలంగా ఆట ప్రారంభించింది. ప్రారంభ గేమ్‌లో తన మంచి ఆధిక్యాన్ని కొనసాగించడానికి వ్యూయాత్మకంగా వ్యవహరించింది. అద్భుతమైన క్రాస్‌కోర్ట్ డ్రాప్ షాట్‌లను ప్రదర్శించి మ్యాచ్‌లో మొదటి ఆధిక్యాన్ని 21-18తో సాధించింది. అయితే, యాంగ్ తన ప్రశాంతతను ప్రదర్శించి, రెండవ గేమ్‌లో తిరిగి పుంజుకుని టైబ్రేకర్‌ను వత్తిడి తెచ్చింది. ఇక్కడ కూడా 20 ఏళ్ల భారత క్రీడాకారిణి టైబ్రేక్‌లో 13-2 ఆధిక్యాన్ని సాధించింది. అయితే ఆమె చాలా అనవసర తప్పిదాలు చేసింది. మరియు అకస్మాత్తుగా ఆమె ఆధిక్యం కేవలం 1 పాయింట్‌కు, 15-14కి పడిపోయింది. ఈ ఆకస్మిక మార్పుతో ఒత్తిడికి గురైనాకానీ ఆమె తన ఆశను కోల్పోకుండా పట్టుదలతో కొనసాగించింది. దీంతో తిరిగి పోరాడి ఏడు ఫైనల్ పాయింట్లలో ఆరు గెలుచుకుని మ్యాచ్ మరియు ఆసియా టైటిల్‌ను కైవసం చేసుకుంది. కాగా పారిస్ పారాలింపిక్ ఛాంపియన్ నితేష్ కుమార్, థాయిలాండ్‌లో రెండు ఆసియా టైటిళ్లను గెలుచుకున్నాడు. పురుషుల సింగిల్స్ ఎస్ఎల్3 ఫైనల్, తులసిమతి మురుగేషన్‌తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ ఎస్ఎల్3-ఎస్‌యు5 విభాగాల్లో బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. పురుషుల సింగిల్స్ ఎస్ఎల్3 విభాగంలో నితేష్ ఇండోనేషియాకు చెందిన యువ ఆటగాడు ముహ్ ఇమ్రాన్‌పై వరుస గేమ్‌లలో విజయం సాధించాడు. అదే సమయంలో, మిక్స్‌డ్ డబుల్స్‌లో, నితేష్ తులసిమతి ఫైనల్‌లో రుథిక్‌మానసిపై విజయం సాధించారు. పురుషుల డబుల్స్ ఎస్ఎల్3-ఎస్ఎల్4 ఫైనల్‌లో సుకాంత్ కదమ్‌తో కలిసి నవీన్-జగదీష్‌తో తలపడనున్నందున నితేష్ ఇంకా క్లీన్ స్వీప్ పూర్తి చేసే అవకాశం ఉంది.






# ఛాంపియన్‌గా భారత్
## ఆసియా రెజ్లింగ్‌లో 6 బంగారు, 1 రజతంతో ట్రోఫీ కైవసం

**న్యూఢిల్లీ:** అండర్23 ఆసియా రెజ్లింగ్ పోటీల్లో భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. రెజ్లింగ్ ట్రోఫీని దక్కించుకుని చరిత్ర సృష్టించింది. భారత ఫ్రీస్టైల్ జట్టు మ్యాట్‌పై ఆధిపత్యం చెలాయించడం ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది. వుంగ్ టౌ (వియత్నాం)లో ఆదివారం జరిగిన అండర్23 సీనియర్ ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారతదేశం తన ఫ్రీస్టైల్ జట్టు ఆరు బంగారు పతకాలు మరియు 1 రజతాన్ని గెలుచుకుని మొత్తం ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. అద్భుతమైన ప్రదర్శనతో ఛాంపియన్ ట్రోఫీని గెలుచుకున్న భారత మహిళల రెజ్లింగ్ జట్టు ప్రారంభం నుండి ఆధిక్యానిన కొనసాగిస్తూ వచ్చింది. ఇక భారత పురుషుల ఫ్రీస్టైల్ రెజ్లింగ్ జట్టు ఇప్పుడు స్టాండింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచి చరిత్ర సృష్టించింది. ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్, ఫ్రీస్టైల్ విభాగంలో భారత్ యొక్క అత్యుత్తమ ప్రదర్శన ఇది. 61 కిలోల విభాగంలో నిఖిల్, 65 కిలోల విభాగంలో సుజీత్, 74 కిలోల విభాగంలో జైదీప్, 97 కిలోల విభాగంలో చందర్ మోహన్ (79 కిలోలు), సచిన్ (92 కిలోలు) మరియు విక్కీ బంగారు పతకాలు గెలుచుకున్నారు. అలాగే 125 కిలోల విభాగంలో జస్పూర్ సింగ్ రజత పతకాన్ని గెలుచుకున్నాడు. మొత్తంగా భారత్ అండర్23 మహిళా రెజ్లర్లు తమ అత్యుత్తమ ప్రదర్శనతో దేశాన్ని గర్వపడేలా చేశారు, అంకు ముందు 10 వెయిట్ కేటగిరీలలో 4స్వర్ణాలు, ఐదు రజతాలు మరియు ఒక కాంస్య పతకాలను సాధించింది. 50 కిలోల విభాగంలో ప్రియాంషి ప్రజాపత్, 55 కిలోల విభాగంలో రీనా, 68 కిలోల విభాగంలో శ్రుష్టి మరియు 76 కిలోల బరువు విభాగంలో ప్రియా భారతదేశం తరపున బంగారు పతకాలను గెలుచుకున్నారు. 57 కిలోల విభాగంలో నేహా శర్మ, 62 కిలోల విభాగంలో ప్రగతి, 65 కిలోల విభాగంలో శిక్ష, 59 కిలోల విభాగంలో తన్వి, 72 కిలోల విభాగంలో జ్యోతి బెర్వాల్ రజత పతకాలు గెలుచుకున్నారు.

# ఎన్ఆర్ఐ పెట్టుబడులకు 'ఫండ్స్' బెస్ట్

**ముంబై, జూన్ 22:** ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐ) భారతదేశంలో మ్యూచువల్ ఫండ్లలో డబ్బును పెట్టుబడి పెట్టవచ్చా అనే అనుమానం చాలా మందికి ఉంటుంది. అయితే దేశంలోని మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి ఎన్ఆర్ఐలకు అనుమతి ఉందని నిపుణులు చెబుతున్నారు. కానీ వారు విదేశీ మారక నిర్వహణ చట్టం కింద నిర్దేశించిన నియమాలను పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. ఈ నియమాలు అన్ని విదేశీ పెట్టుబడులు సురక్షితంగా, చట్టబద్ధంగా ఉండేలా చూసుకోవడానికి సహాయపడతాయి. భారత దేశంలో డబ్బును పెట్టుబడి పెట్టడం ద్వారా ఎన్ఆర్ఐలు తమ వ్యక్తిగత పొదుపులను పెంచుకోవడమే కాకుండా దేశ ఆర్థిక పురోగతికి కూడా మద్దతు ఇస్తారు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించడానికి ఎన్ఆర్ఐలకు అనేక మార్గాలు ఉన్నాయి. ఒక సాధారణ పద్ధతి నాన్ రెసిడెంట్ ఎక్స్‌టర్నల్ ఖాతా ద్వారా ఇది ఎన్ఆర్ఐలు తమ విదేశీ ఆదాయాన్ని భారతదేశంలో డిపాజిట్ చేయడానికి అనుమతి స్తుంది. ఈ ఖాతాపై వచ్చే వడ్డీ పన్ను రహితం. మరొక ఎంపిక నాన్‌రెసిడెంట్ ఆర్డినరీ (ఎన్ఆర్ఓ) ఖాతా, ఇది అద్దె, డివిడెండ్‌లు లేదా ఆస్తి అమ్మకపు ఆదాయం వంటి భారతదేశంలో సంపాదించే ఆదాయాన్ని నిర్వహించ డంలో సహాయపడుతుంది. వారు తమ ఎన్ఆర్ఈ లేదా ఎన్ఆర్ఓ ఖాతాలను సాధారణ బ్యాంకింగ్ మార్గాల ద్వారా ఉపయోగించి నేరుగా పెట్టుబడి పెట్టడానికి కూడా ఎంచుకోవచ్చు. ఈ పద్ధతి పెట్టుబడి నిర్ణయాలపై పూర్తి నియంత్రణను ఇస్తుంది. ముఖ్యంగా తమ లక్ష్యాలకు సరిపోయే నిధులను ఎంచుకోవడానికి వీలు కల్పిస్తుంది. తమ పెట్టుబడులను వ్యక్తిగతంగా నిర్వహించలేని వారికి, పవర్ ఆఫ్ అటార్నీ (పీఓఏ)ని నియమిం చడం సహాయకరంగా ఉంటుంది. అప్పుడు విశ్వసనీయ వ్యక్తి అన్ని పెట్టుబడి నిర్ణయాలను నిర్వహించ గలడు.




# టర్మ్ ఇన్సూరెన్స్‌కే మహిళల ప్రాధాన్యం..సర్వేలో వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 22:** మహిళల ఆర్థిక ప్రాధాన్యతలలో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నట్లు సర్వే స్పష్టం చేసింది. పిల్లల భవిష్యత్తు, వారి విద్యా వ్యయాలు, ఆరోగ్యం ముఖ్యమైన అంశాలుగా మారాయి. పిల్లల భవిష్యత్తు రక్షణకు ఆర్థిక సాధనాలలో టర్మ్ ఇన్సూరెన్స్‌కు మహిళలు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆరోగ్య సంబంధిత రిస్కులపై వారిలో అవగాహన పెరిగినట్లు ఇది సూచిస్తుంది. వైద్యపరమైన అనూహ్య ఖర్చుల వల్ల తమ కుటుంబ పొదుపు తీవ్రంగా దెబ్బతింటుందని 53 శాతం మంది మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. క్రిటికల్ ఇల్‌నెస్ కవరేజీకి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని 87శాతం మంది పేర్కొ న్నారు. తమ టర్మ్ ప్లాన్‌లో అంత ర్గతంగా హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలు తప్పనిసరిగా ఉండాలని 50 శాతం మంది తెలిపారు. పిల్లల చదువు ప్రయోజనాలు టర్మ్ ప్లాన్‌లో భాగంగా ఉండాలని మహిళలు ఆకాంక్షిస్తున్నారు. ఆర్థికంగా స్వతంత్రంగాఉన్న మహిళలు, బీమాను కేవలం జీవిత రక్షణకు మాత్రమే పరిమితం చేయకుండా, దీర్ఘకాలిక



ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి ఉపయోగపడే సాధ నంగా పరిగణిస్తున్న విషయాన్ని ఈ సర్వే ధృవీకరి స్తుంది. ఏదైనా అనుకోనిది జరిగితే పిల్లలకు ఆర్థిక స్థిరత్వం ఎలా కల్పించాలనేది 61 శాతం మంది మహిళల ప్రాథమిక ఆందోళన. ఆదాయ స్థిర త్వం (61), ఆరోగ్య వ్యయాలు (53), రిటైర్మెంట్ ప్లానింగ్ (54), పిల్లల చదువు (57) ప్రధాన ఆర్థిక ప్రాధాన్యతలుగా ఉన్నాయి. తమ పిల్లల ఆర్థిక భవిష్య త్తును కాపాడటానికి 46శాతం మంది మహిళలు టర్మ్ ఇన్సూరెన్స్‌లో పెట్టుబడులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ లక్ష్యసాధనకు ఇది ఆర్థికంగా అత్యంత ముఖ్యమైన ఎంపికగా నిలుస్తుంది. టర్మ్ ప్లాన్‌లో అంతర్గతంగా హెచ్ఎంఎస్, హెల్త్/సీఐ కవర్ తప్పనిసరిగా ఉండాలని 57 శాతం మంది మహిళలు కోరుకుంటున్నారు. టర్మ్ ప్లాన్‌లో చైల్డ్ ఇన్‌కం సెక్యూరిటీ ఫీచర్ అత్యంత ఆకర్ష ణీయమై నదిగా 93శాతం మంది మహిళలు భావిస్తు న్నారు. జీవితంలో ముందుకెళ్లే కొద్దీ పరిస్థితులకు అనుగుణంగా కవరేజీ పెంచుకునే వెసులుబాటు, మెచ్యూ రిటీ బెనిఫిట్స్ కావాలని 51శాతం మంది ఆశిస్తు న్నారు. టర్మ్ ప్లాన్లలో పిల్లల చదువుపరంగా ఆర్థిక ప్రయోజనాలు తప్పనిసరిగా ఉండాలని 33 శాతం మంది, అత్యధిక లైఫ్ కవరేజీ ఉన్న టర్మ్ ప్లాన్‌లు కావాలని 28 శాతం మంది మహిళలు ఆకాంక్షి స్తున్నారు.

# రోజుకు 10 గంటల వర్క్ రూల్..జెన్‌ప్యాక్ట్ కొత్త పాలసీ

**ముంబై, జూన్ 22:** ప్రముఖ టెక్ మరియు సర్వీసెస్ సంస్థ జెన్‌ప్యాక్ట్ తీసుకున్న ఓ నూతన నిర్ణయం ఉద్యోగుల్లో, ముఖ్యంగా హైదరాబాద్ కార్యాలయంలో తీవ్ర ఆందోళన రేపుతోంది. సంస్థ తమ ఉద్యోగులకు రోజుకు 10 గంటల పని విధానాన్ని తప్పనిసరి చేస్తూ కొత్త పాలసీని ప్రవేశపెట్టిందని, ఇది జూన్ మధ్య నుంచి అమల్లోకి రానున్నట్లు సమాచారం. ఈ కొత్త విధానం ప్రకా రం, ఉద్యోగులు రోజుకు తప్పనిసరిగా 10 గంటలు పనిచేయాల్సి ఉంటుం ది. అయితే, ఈ పెరిగిన పనిగంటలకు అనుగుణంగా మూల వేతనంలో (బేస్ శాలరీ) ఎటువంటి పెంపుదల లేకపోవడం గమనార్హం. నిర్దేశించిన 10 గంటల పనిని పూర్తిచేసిన వారికి నెలకు 500 పాయింట్ల వరకు ప్రోత్సాహకాలు అందుతాయని, వీటివిలువ సుమారు రూ.3,000 ఉంటుందని తెలుస్తోంది. అంతేకా కుండా, 10గంటలు దాటి అదనం గా పనిచేసిన సమయానికిదాదాపు రూ.150కి సమానమైన 5బోనస్ చెల్లిస్తారని సమాచారం. ఉద్యోగుల ఉత్పాదకతను, వారు చురుకుగా పనిచేసిన గంటలను (యాక్టివ్ అవర్స్) పర్యవేక్షించేందుకు ఓ అంతర్గత సాధనాన్ని (ఇంటర్నల్ టూల్) ఉపయోగిం చనున్నట్లు కూడా ఆ కథనం పేర్కొంది. ఈ నిబంధనలను పాటించని ఉద్యోగులు పనితీరు సమీక్షలను (పెర్ఫార్మెన్స్ రివ్యూ) ఎదుర్కోవాల్సి వస్తుందని కూడా చెబుతున్నారు. జెన్‌ప్యాక్ట్ తీసు కున్న ఈ నిర్ణయం, ముఖ్యంగా హైదరాబాద్ కార్యాల యంలోని ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. కార్యాలయంలో వాతావరణం ఉద్రిక్తంగా మారిందని, ఉద్యో గుల నైతిక స్థైర్యం దెబ్బతిన్నదని తెలుస్తోంది. ఈ నూతన విధానాన్ని అధికారిక హెచ్ఆర్ విభాగం ద్వారా కాకుండా, మేనేజర్లు మరియు టీమ్ లీడర్‌ల ద్వారా అనధికారికంగా తెలియజేయడం కూడా ఉద్యోగుల ఆందోళనలను మరింత పెంచింది. ఈ విధానంపై స్పష్టత కొరవడిం దని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు. ఈ విషయంపై అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు. అంతా మౌఖికంగానే చెబుతున్నా రు. ఎవరైనా దీన్ని ప్రశ్నిస్తే, వారిని ఇబ్బంది పెట్టేవారిగా ముద్రవేసి, ఉద్యో గం నుంచి తొలగించేప్రమాదం ఉంది అని ఓ సీనియర్ రిక్రూట్ మెంట్ స్టాఫ్ సభ్యుడు అన్నట్లు సమాచారం. జెన్‌ప్యాక్ట్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గాపనిచేస్తున్న అభిషేక్ శర్మ అనే ఉద్యోగితన ఆందో ళనను లింక్డ్‌ఇన్ ద్వారా పంచుకున్నారు.




# యూరప్ మార్కెట్లోకి భారతీయ 'ఇ' బైక్‌లు

**ముంబై, జూన్ 22:** భారతీయ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ తయారీ సంస్థ అల్ట్రావైలెట్, పారిస్‌లోని ఐఫిల్ టవర్ వద్ద తన యూరోపియన్ విడుదలతో సంచలనం సృష్టించింది. జర్మనీలో విజయవంతంగా అడుగుపెట్టిన తర్వాత, కంపెనీ తమ అత్యాధునిక మోటార్‌సైకిళ్లు - ఎఫ్77 ఎంఎసిహెచ్ 2 ఎఫ్77 సూపర్ స్ట్రీట్లను ఫ్రాన్స్ రాజధానిలో విడుదల చేసింది. ఈ ప్రయో గం ఎలక్ట్రిక్ వాహన (ఇవి) విభాగంలో ప్రపంచ స్థాయి శక్తిగా తమను తాము నిల బెట్టుకోవాలనే అల్ట్రావైలెట్ ఆశయాన్ని బలోపేతం చేస్తుంది. దీనికి బలమైన పెట్టుబడిదారుల మద్దతు, భారతదేశంలో లోతైన పరిశోధన, అభివృద్ధి నైపుణ్యం తోడయ్యాయి. అల్ట్రావైలెట్ సిఇఒ నారాయణ్ సుబ్రమణ్యం మాట్లాడుతూ, జర్మనీ, ఫ్రాన్స్, యూకే, ఇతర యూరోపియన్ దేశాలలో ఎఫ్77 విడుదల అల్ట్రావైలెట్‌కు ఒక కీలక మలుపు. ఇది భారతదేశ ఆటో మొబైల్ రంగానికి కూడా ఒక మైలురాయి. ఈ ప్రవేశం ద్వారా యూరప్‌లోని అత్యంత ప్రభావవంతమైన టూవీలర్ మార్కెట్‌లలోకి అడుగుపెట్టాం. ఎలక్ట్రిక్ మొబిలిటీ విప్లవంలో ప్రపంచ శక్తిగా ఉండా లనే మా ఉద్దేశాన్ని ఇది నొక్కి చెబుతుంది" అని వివరించారు. ఒక భారతీయ కంపెనీగా, భవిష్యత్ డిజైన్, అత్యాధునిక సాంకేతికతను ప్రపంచానికి అందించటం గర్వకారణమని ఆయన అన్నారు. ఇది భారతదేశ ఇంజినీరింగ్, తయారీ సామర్థ్యాలకు ప్రపంచ గుర్తింపు లభించిన సందర్భమని సుబ్రమణ్యం చెప్పారు. ఎఫ్77 మోటార్‌సైకిళ్లు ఎలక్ట్రిక్ పనితీరును కొత్తగా నిర్వచిస్తాయి. కేవలం 2.8 సెకన్లలో 0 నుంచి 60 కెపిహెచ్ వేగాన్ని అందుకుంటాయి. ఇందులో 10.3 కెడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఉంది. 30 కెడబ్ల్యూ గరిష్ట పవర్ అవుట్‌పుట్ అందిస్తుంది. 100 ఎన్ఎం టార్క్ను ఉత్పత్తి చేస్తుంది. ఇది వేగవంతమైన త్వరణం, చురుకైన హ్యాండ్లింగ్, 155 కెఎం/హెచ్ గరిష్ట వేగంను అందిస్తుంది. అత్యాధునిక సాంకేతికత భద్రతతో అల్ట్రావైలెట్ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్లు అత్యాధునిక సాంకేతికతతో రూపొందాయి. కంపెనీ యాజమాన్య ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిస్టమ్ వయోలెట్ ఏఐ ఇందులో ఉంది. బోష్ అభివృద్ధి చేసిన పరిశ్రమప్రముఖ స్విచబుల్ డ్యూయల్‌ఛానల్ ఎబిఎస్ (యాంటీలాక్ బ్రేకింగ్ సిస్టమ్) వంటి ఫీచర్లు ఉన్నాయి. 10 స్థాయిల రీజెనరేటివ్ బ్రేకింగ్, 4 స్థాయిల ట్రాక్షన్ కంట్రోల్, డైనమిక్ స్టెబిలిటీ కంట్రోల్ వంటి అధునాతన లక్షణాలు భద్రత, పనితీరును మెరుగుపరుస్తాయి. తెలివైన, సురక్షి తమైన ఉత్సాహభరితమైన రైడింగ్ అనుభవాన్ని అందిస్తాయి. అల్ట్రావైలెట్ సిటిఒ సహవ్యవస్థాపకుడు నీరజ్ రాజ్‌మోహన్ మాట్లాడుతూ, ఇది కొత్త మార్కెట్‌లలో మోటార్ సైకిళ్లను ప్రవేశపెట్టడం మాత్రమే కాదు, భారత దేశంలో పుట్టిన సంవత్సరాల నిరంతర పరిశోధన, ఇంజినీరింగ్, ఆవిష్కరణల ప్రపంచ ఆవిష్కరణ. ప్రపంచంలో అత్యంత అధునాతన ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్‌ను నిర్మించాలనే ఆశయంతో బయలుదేరాం. ఈ రోజు, ఆ విజన్‌ను అంతర్జాతీయ కస్టమర్‌లకు అందిస్తున్నాం అని చెప్పారు. ఈ మైలురాయి ప్రపంచ 'ఇవి' మార్పులో మన సామర్థ్యాన్ని, అత్యున్నత స్థాయిలో పోటీపడే సాంకేతికతతో దీనికి నాయకత్వం వహించే మన సామర్థ్యాన్ని సూచిస్తుంది అని ఆయన అన్నారు.



# వాణిజ్యం

## క్రెడిట్ స్కోర్ పెంచుకోవడం చాలా ఈజీ!

**ముంబై, జూన్ 22:** ఒక వ్యక్తి డబ్బు నిర్వహణ, క్రెడిట్ నిర్వహణ, ఖర్చు తనిఖీ వంటి అంశా లపై ఆధారపడి క్రెడిట్ స్కోర్ ఉంటుంది. అయి తే క్రెడిట్ స్కోర్‌పై ప్రజలకు అవగాహన పెరు గుతున్నా కొన్ని తప్పుల వల్ల స్కోర్ గణనీయం గా పడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. క్రెడిట్‌స్కోరు అనేది కేవలం ఒక సంఖ్య కాదని, రుణగ్రహీత క్రెడిట్ ప్రవర్తన, తిరిగి చెల్లించే అలవాట్లతో పాటు మొత్తం ఆర్థిక విశ్వసనీయత ను సూచిస్తుంది. క్రెడిట్ స్కోర్‌లు ఆర్థిక విశ్వస నీయతకు ఒక స్నాప్‌షాట్‌ను అందిస్తున్నప్పటికీ అవి మీరు ఆర్థికంగా అప్రమత్తంగా ఉండటాని కి, మీ స్టేటస్ గురించి తెలుసుకోవడంలో సహా యపడే సాధనంగా కూడా పనిచేస్తాయి.క్రెడిట్ విలువను ప్రభావితం చేసే అంశాలను అర్థం చేసుకోవడం ప్రారంభం మాత్రమే, ఆ జ్ఞానం రోజువారీ ఆర్థిక నిర్ణయాలలో ఎలా వర్తింప జేయాలనే విషయం చాలామందికి తెలియదు.




కొత్త క్రెడిట్ కార్డ్ ఆఫర్‌ను అంచనా వేయడం, రుణం కోసం ప్రణాళిక వేయడం లేదా నెలవారీ ఖర్చులను నిర్వహించడం వంటి వాటి విషయా ల్లో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తు న్నారు. బలమైన క్రెడిట్ ప్రొఫైల్, ఆరోగ్యకర మైన క్రెడిట్ స్కోర్ స్థిరమైన క్రెడిట్ క్రమశిక్షణ ద్వారా నిర్మితమవుతాయి. సకాలంలో, పూర్తిగా బకాయిలను చెల్లించడం అనేది ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోర్‌ను నిర్మించాలని సూచిస్తున్నారు. అలాగే సకాలంలో చెల్లింపులు రుణదాతలకు విశ్వసనీయతను సూచిస్తాయి. భవిష్యత్తులో మెరుగైన క్రెడిట్ సౌకర్యాలకు మార్గం సుగమం చేస్తాయి. క్రెడిట్‌స్కోర్ ఎడ్యుకేషన్ కూడా చురు కైన క్రెడిట్ నిర్వహణనుప్రోత్సహిస్తుంది. క్రెడిట్ నివేదికలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం ద్వారా వ్యత్యాసాలను గుర్తించవచ్చు. అలాగే వారి పురోగతిని ట్రాక్ చేయవచ్చు. దేశవ్యాప్తం గా క్రెడిట్ యాక్సెస్ విస్తరిస్తున్నందున ఆర్థిక అవగాహనను బలోపేతంచేయడానికి సంబంధిం చిన ప్రాముఖ్యత కూడా పెరుగుతుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14